19-11Pg1exHMNWJQEBPRCKLT 1 VJA_19-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 19/Nov/25 12:17 AM Page 1







తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50






సత్యమేవ జయతే

# ఆంధ్రప్రదేశ్ రైతులకు మరో పండుగ




'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో 2వ విడతగా
రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.3,135 కోట్లు జమ

గౌ॥ భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## అందిస్తున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా... నేడు రెండో విడత నిధుల విడుదల

వేదిక : కమలాపురం నియోజకవర్గం, కడప జిల్లా

తేదీ : 19 నవంబరు, 2025 సమయం : మధ్యాహ్నం 2 గంటలకు

మొదటి విడతలో ఇప్పటికే రూ.7,000 జమ

నేడు 2వ విడత కింద మరో రూ.7,000 చొప్పున జమ

రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 2 విడతలుగా రూ.6,310 కోట్ల లబ్ధి








అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు అర్హత బదిలీ (డెత్ మ్యుటేషన్) చేసి పథకం వర్తించేలా చర్యలు

ఎన్‌పీసీఐలో వినియోగంలో లేని ఖాతాలను తిరిగి వినియోగంలోకి తెచ్చిన వెంటనే నిధుల జమ

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వచనం

19-11pg2exHMNWJQEPCK 2_19-11pg2exHMNWJQEPCK.qxd 19/Nov/25 12:38 AM Page 1





మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను చూపుతున్న పోలీసులు

# నిఘా పెట్టి మట్టుపెట్టాం

**రంపచోడవరం నవంబర్ 18 ప్రభాతవార్త:** పక్కనే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పోలీస్ నిఘా తో ఉక్కిరిబిక్కిరి అయిన మావోలు షెల్టర్ తీసుకునేందుకు ఆంధ్ర వైపు వచ్చినట్లు పోలీసులకు పక్కా సమాచారం ఉన్నట్లు ఇంటెలిజెంట్ ఐజి మహేష్ చంద్రలడ్డ తెలిపారు. మంగళవారం ఉదయం రంపచోడవరంలో మంగళవారం రాష్ట్ర ఇంటెలిజెంట్ డీజీ మహేష్ చంద్రలడ్డ విలేకరులతో మాట్లాడారు. గత రెండు నెలలుగా నిఘా పెంచి మావో కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు వెల్లడించారు. మావోలు పట్టణాలలో షెల్టర్ తీసుకునేందుకు ప్రయత్నించారని అన్నారు. గత రెండు రోజులుగా అందుతున్న పక్కా సమాచారంతో అల్లూరి జిల్లా పోలీసులు మారేడుమిల్లి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టడం మొదలుపెట్టారని అన్నారు. మంగళవారం ఉదయం 6 నుండి 7 గంటల మధ్యలో మావోలు ఎదురుపడ్డారని ఎన్కౌంటర్లో ఆరుగురు మృత్యువాత పడ్డారని అన్నారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ కమాండర్ హిడ్మా అతని భార్య రాజే, మరో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. పదిహేను మంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు తెలిపారు. తమకు లభించిన సమాచారంతో విజయవాడ కాకినాడ లో భారీ సంఖ్యలో మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

>>కోవచ్చని తెలిపింది. గతంలో వారం రోజుల పాటు నిందితులను ఎక్సైజ్ అధికారులు విచారించారు. మరిన్ని కీలక విషయాలు రాబట్టేందుకు నిందితులను విచారించనున్నారు. ప్రస్తుతం నిందితుడు జనార్ధన్ రావు నెల్లూరు కేంద్రకారాగారం, జగన్మోహన్ రావు విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు.

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం

>> ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మొత్తం 57 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టయిన మావోయిస్టులందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారూ, హిడ్మా అనుచరులుగా పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. నలుగురు కీలక నేతలు ఉన్నట్లు సమాచారం. స్థానిక పోలీసుల సహాయంతో ఆక్టోపస్ బలగాలు మావోయిస్టులను అరెస్ట్ చేసింది. అరెస్టయిన మావోయిస్టుల కానూరు పరిసర ప్రాంతాల్లో నాలుగు చోట్ల డంప్‌లు (ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచిన స్థావరాలు) ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం ఈ డంప్‌లను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**అపార్ట్‌మెంట్లో తనిఖీలు..**

కృష్ణా జిల్లా పెనమలూరు, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో ఆయుధాల కలకలం రేగింది. ఈ ప్రాంతంలోని ఒక భవనంలో ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఇంటలిజెన్స్-ఆక్టోపస్ బృందాల జాయింట్ ఆపరేషన్ : ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

విజయవాడ,ఆటోనగర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఇంటలిజెన్స్ ,ఆక్టోపస్ బృందాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో సోదాలు చేశామన్నారు. విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల సోదాలు నిర్వహించామని,మావోయిస్టులకు సంబంధించి 5 జిల్లాల్లో ఆపరేషన్ జరుగుతోందని చెప్పారు. ఆటోనగర్ లోని కానూరులో మావోయిస్టులు షెల్టర్ తీసుకున్నట్లు సమాచారం వచ్చింది. వారందర్నీ అదుపులోకి తీసుకున్నాం. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారున్నారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సెక్రటరీ తిప్పిరి తిరుపతి బృందాన్ని పట్టుకున్నాం. పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన సమాచారం రేపు వెల్లడిస్తా'అని అన్నారు.

**ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్:** ఏపీ పోలీసు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు విజయవాడలో 28, కాకినాడలో 2, ఏలూరులో 15 మందిని మిగతా ప్రాంతాల్లో మరికొంతమందితో కలుపుకుని మొత్తంగా రాష్ట్రంలో 57 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేశారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టు డంప్‌ల కోసం గాలింపు కొనసాగుతుంది. హిడ్మా డైరీ ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు జరిపిన బలగాలు సుమారు 28 మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించేందుకు రహస్య ప్రాంతాలకు తరలించారు. ఇంక ప్రత్యేక వాహనంలో పేలుడు పదార్థాలు, తుపాకులు పోలీసులు తరలించారు. మొత్తం భవనాన్ని కొత్త ఆటోనగర్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని విస్తృతంగా తనిఖీలు జరుపుతున్నారు. భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్న మావోయిస్టుల్లో 21 మంది మహిళలు, మరో ఏడుగురు కీలక హోదాల్లోని వ్యక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. సానుభూతిపరులు, మిలీషియా సభ్యులను విజయవాడతోపాటు ఇతర ప్రాంతాల్లో రెక్కి నిర్వహించేందుకు తమవెంట తీసుకొచ్చి ఉంటారని అనుమానిస్తున్నారు. నాలుగు చోట్ల డంప్‌లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు అందిన సమాచారంతో వాటి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

**ఊరు మారినా తప్పని హిడ్మా తప్పని మృతి:** పోలీసులు అత్యంత అవసరమై క్రిమినల్.మావోయిస్టు హిడ్మా మృతి అనుహ్య పరిణామం,మావోయిస్టు ఉద్యమాల్లో కీలకం వ్యవహరిస్తూ వచ్చినహిడ్మా. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దక్షి ణ సుక్మాలోని పూర్వతి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, మావోయిస్టు పార్టీలో చేరాడు. సైనిక ఆపరేషన్, గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రధాన వ్యూహకర్తగామారాడు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నంబర్ 1 యొక్క ఏరియా కమాండర్ గా ఎదిగాడు. సుక్మా, దంతేవాడ, బీజాపూర్ ప్రాంతాల్లో పనిచేసే దిశ। (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో క్రియాశీల సభ్యుడిగా వ్యవహరించాడు. 2017లో సుక్మా దాడితో పాటు 2021లో సీఆర్పీఎఫ్ జవాన్లపై దాడిలో ప్రధాన నిందితుడు హిడ్మా. దాదాపు ఇరవై ఆరు వేర్వేరు దాడులకు హిడ్మా బాధ్యుడని పోలీసుల సమాచారం.



మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**పుట్టపర్తి, నవంబరు 18, ప్రభాతవార్త:** భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారాలోకేష్ లకు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాఫ్టర్లో బయలుదేరి సాయంత్రం 5:20 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకున్నారు. అక్కడ మంత్రులు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి సవితమ్మ, ఎంపి బి.కె.పార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎం.ఎస్.రాజు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బిజెపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆర్‌టిసి ఛైర్మన్ పూలనాగరాజు, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి సతీష్‌కుమార్, జెసి మౌర్య భరద్వాజ్ తదితర ప్రముఖులు వారికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏయిర్‌పోర్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో బస చేయడం జరిగింది.

# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

>>పాటు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్‌సీడీ 3.0 సర్వేలో ఆరోగ్యశాఖ 225 ప్రశ్నలు అడిగింది. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడం అనేది ఇబ్బందిగా మారింది. 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి తగ్గించారు. 18 ఏళ్లు పైబడిన 4.10 కోట్ల మంది ఉన్నారు. వారి నుంచి ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబడతారు. పురుషుల్లో నోటి క్యాన్సర్, మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక స్థాయిలో సర్వేతో ఓ అంచనాకు వచ్చిన తరువాత వైద్యుల సమక్షంలో మరోసారి పరీక్షి స్తారు. అనుమానిత కేసులని తేలితే వారిని బోధన ఆసుపత్రుల్లోని ప్రివెంటివ్ ఆంకాలజీ విభాగాలకు పంపిస్తామన్నారు. ఎన్‌సీడీ 4.0 సర్వేలో ఇప్పటి వరకు అనుమానిత నోటి క్యాన్సర్ కేసులు 31,391 గుర్తిస్తే, గర్భాశయ ముఖద్వార కేసులు 20,298, రొమ్ము క్యాన్సర్ కేసులు 11,694 గుర్తించారు. వీరిని నిపుణుల సమక్షంలో మరోసారి పరీక్షి ంచి 125 గర్భాశయ ముఖద్వార, 170 రొమ్ము, 137 నోటి క్యాన్సర్ అనుమానిత కేసులను ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశారు. ఆయా కేసుల్లో ఇప్పటి వరకు యూనిట్లకు వెళ్లి పరీక్షి ంచుకున్నది 32 కేసులే. క్యాన్సర్ లక్షణాలు ఉన్నా కొందరు పరీక్షలకు వెనకాడడంతో క్షేత్రస్థాయి వాస్తవ చిత్రం మాత్రం వెలుగులోకి రావట్లేదు. అవగాహన కల్పిస్తే పరిస్థితిలో మార్పు రావచ్చు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో క్యాన్సర్ పీడితుల స్క్రీనింగ్‌లో 225 ప్రశ్నలు అడిగేవారు. వీటికి సమాధానాలు రాబట్టడం సాధ్యం కాక ఆ సర్వేలో స్పష్టమైన ఫలితాలు రాలేదు. దాంతో 4.0 సర్వేలో ప్రశ్నలను 28కి కుదించారు. క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించేందుకు సీహెచ్‌వోలు, ఏఎన్‌ఎంలు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సెర్ప్ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లనూ భాగస్వాములను చేశారు.శాఖల మధ్య సమన్వయం, కచ్చితమైన సమాచార సేకరణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ, వైద్య పరీక్షలతో బాధితులను గుర్తించి ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్లలో చేర్పించడం లాంటి లక్ష్యాలను వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్దేశించుకుంది. ఇవి సాకారమైతే లక్ష్యాలు చేరుకునే వీలుంది.

# తిరుమల 'వైకుంఠద్వారం' ఆన్‌లైన్

>> నేరుగా తిరుమలకు వచ్చినా సామాన్యభక్తులను యధావిధిగా సర్వదర్శనంలో అనుమతిస్తారు. డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో మూడురోజులు ఆన్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్లు తప్ప మిగిలిన అన్ని దర్శనాలు రద్దుచేశారు. వివిఐపిలు, విఐపిలు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు.జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గత ఏడాది వరకు సామాన్యభక్తుల కోసం ఆఫ్‌లైన్‌లో అమలైన టోకెన్ల విధానం పూర్తిగా రద్దుచేశారు. ఈ ఏడాది డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి దర్శనాలతోబాటు అదనంగా మరో ఎనిమిదిరోజులవైకుంఠ ద్వార దర్శనాల విధానంపై మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

**గతంకంటే భిన్నంగా:** 2020వ సంవత్సరం వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే 48గంటలు పాటు ద్వారాలు తెరచి భక్తులను అనుమతించేవారు. ఆ తరువాత సామాన్యభక్తుల నుండి వచ్చిన వినతులు, వైష్ణవాలయం శ్రీరంగంలో అమలవుతున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలను అప్పటి వైసిపి బోర్డు అమలుచేసింది. అయితే ఆన్‌లైన్‌తోబాటు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో పదికౌంటర్లలో ఉచిత సర్వదర్శన టోకెన్లు జారీచేసి అనుమతించేవారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన విషాద ఘటనలతో టోకెన్లకోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, యాభైమందివరకు క్షతగాత్రులయ్యారు.ఈ ఘటనతో టిటిడి ప్రస్తుత బోర్డు కొన్ని మార్పులు చేపట్టింది. గత ఏడాది వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో అమలైన ఆఫ్‌లైన్‌ను పూర్తిగా రద్దుచేశారు. ఆ స్థానంలో ఆన్‌లైన్‌లో ఈ డిప్ విధానం అందుబాటులోకి తీసుకువచ్చారు. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో కీలకంగా నిర్ణయాలు తీసుకున్నారు. డిసెంబర్ 30నుండి 2026 జనవరి 8వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు అమలవుతాయి. 182 గంటలు దర్శన సమయంలో 164 గంటలు దర్శనం సామాన్యభక్తులకుకేటాంచారు. సామాన్యభక్తులకు ప్రాధాన్యతనివ్వడం కోసం తొలిమూడురోజులు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి టిక్కెట్లు రద్దుచేశారు. అన్ని ఆర్జితసేవలు,ప్రత్యేక దర్శనాలు నిలుపుదలచేశారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనాలు అనుమతిస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు.

**పవిత్రమైన 30,31తేదీల్లో ఆన్‌లైన్‌లోనే టోకెన్లు:** డిసెంబర్ 30,31 వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలతోబాటు జనవరి 1కి సంబంధించి అన్ని టోకెన్లు ఆన్‌లైన్‌లో ఈ డిప్ ద్వారానే కేటాయించేందుకు నిర్ణయించారు. ఇందుకు పారదర్శకంగా అమలుచేసేందుకు భక్తులు టిటిడి వెబ్‌సైట్, మొబైల్‌యాప్, వాట్సాప్‌ద్వారా ఈ డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. నవంబర్ 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు టోకెన్ల కోసం ఈ డిప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డిప్‌లో ఎంపికైన వారికి డిసెంబర్ 2వతేదీ దర్శన సమాచారాన్ని పంపుతారు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు. పదిరోజులు తొమ్మిదిలక్షలమందివరకు భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించాలని ప్రణాళికలు సిద్ధంచేశారు. అయితే ఆఫ్‌లైన్‌లో టోకెన్లు విడుదల లేకపోవడంతో సామాన్యభక్తులు నిరాశచెందుతున్నారు.

# జోగి రమేష్‌పై మరిన్ని కేసులు

>> నరసాపురానికి చెందిన తమ్ముు కల్యాణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను జడ్పిటీసీ మైలా రత్నకుమారి, జోగి ప్రధాన అనుచరుడు శ్రీనివాసరెడ్డి, మైలా రమేశ్, మైలా మహేశ్‌రాజు, వై.వెంకటరాజుపై ఐపీసీ సెక్షన్లు 420, 386, 506 రెడ్ విత్ 34 కింద కేసు కట్టారు. ఇంతేరులో సర్వే నం.94లోని 30 ఎకరాల మడ, పంచాయతీ భూమిని ప్రైవేటు భూమి అని చెప్పి ఎకరం రూ.3 లక్షలకే ఇస్తున్నామంటూ బేరం పెట్టారు. ఒక్కొక్కరికి 2.5 ఎకరాలు అగ్రిమెంట్ చేస్తామని 12 మంది నుంచి రూ.7.50 లక్షలు చొప్పున వసూలు చేశారు. భూమి తమదేనని నమ్మించేందుకు అగ్రిమెంట్లు చేసుకొని తొలుత అడ్వాన్స్ తీసుకుని జోగి వద్దకు వెళ్లి మాట్లాడాక మిగిలిన డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోతున్నారు. నెలలు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ చేయట్లేదని కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో భూముల గురించి విచారించారు. అవి మడ భూములని తేలడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని జోగి, ఆయన అనుచరులను అడిగితే ప్రభుత్వం తమదేనని, ఏదో విధంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని నమ్మించారు. 2021లో ఘటన జరిగినా అప్పుడు జోగి మంత్రిగా ఉండడం, డబ్బులు అడిగితే చంపుతామంటూ అనుచరులు బెదిరింపులకు దిగడంతో ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వం మారాక తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయించారు. దీంతో జోగి రమేష్, ఆయన అనుచరుల అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. ఆధారాలను బాధితుడు పోలీసులకు అందించారు. త్వరలో జోగిపైనా కేసు నమోదు కానుందని సమాచారం.

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం

>> పోల్చుకుంటే ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య 36 కు పెరిగిందన్నారు. వీరిలో ఎక్కువగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారని దాదాపు 6,600 మంది కౌలు రైతులు కూడా సద్వినియోగం చేసుకోగలిగారన్నారు. గత సంవత్సరం సుమారు రూ. 12 వేల కోట్ల దాకా ధాన్యం కొనుగోలు చేసినప్పుడు 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన మాట నెరవేర్చుతూ రైతుల ఖాతాల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈసారి ఒక ఛాలెంజ్ గా రైతులకు నగదు చెల్లింపుల విషయాన్ని సవాల్ గా తీసుకుని 48 గంటలు కాస్తా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. దీనికొక ఉదాహరణగా గుంటూరు మండలంలోని పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఆయన ఖాతాలోకి రూ. 2 లక్షల 8 వేల ను 6 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏలూరు జిల్లా భీమడోలు లో నీలం త్రిమూర్తులు అనే రైతు ఖాతాలోకి 5 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ డివైస్ ఏర్పాటు చేసి పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో అల్పపీడన తుఫాన్ హెచ్చిరికల నేపధ్యంలో 50 వేల టార్పాలిన్ లు ప్రతి రైతు సహాయ కేంద్రాల్లో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 19 వేల టార్పాలిన్ లు రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా రైతాంగానికి వాళ్ళు ధాన్యాన్ని ఎక్కడ, ఏ టైమ్ కు, ఏ రోజు, ఏ మిల్లుకి అమ్ముకోవాలనేది వాళ్ళే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈరోజు వరకు దాదాపు 500 మంది రైతులు ఈ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు.

## వారం - వర్జ్యం

19-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి ఉ.9.44
స్వాతి ఉ.7.59, విశాఖ కార్తె
వర్జ్యం : మ.2.17-4.05
దు.ఉ.11.31-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** పట్టుదల, ఓర్పుతో ముందుకుసాగుతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** సంఘంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. నూతన ఉద్యోగాలలో ప్రవేశిస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**మిథునం:** నూతన ప్రయత్నాలకు సన్నిహితుల సహాయ సహకారాలు లభిస్తాయి. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం :** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.వాహన సౌఖ్యం కలదు.

**సింహం:** నూతన పెట్టుబడులు అనుకూలంగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొంటారు. చర్చలు, శుభకార్యాలలో ఎక్కువగా పాల్గొంటారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆశించిన నిర్ణయాలు తీసుకోవడం మంచిది.జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు.క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువుల కలయిక. సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

**ధనుస్సు:** సంతాన విషయంలో కొంత ఆందోళన చెందుతారు. దైవ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** నిర్మొహమాటమైన మీ మాటల వల్ల సన్నిహితులు దూరమవుతారు. మెలుకువలో వ్యవహరించండి. సోదరుల కలయిక.

**కుంభం:** విదేశాలలో ఉన్న మిత్రుల నుండి కానుకలు అందుకుంటారు. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** నూతన వ్యాపార యత్నములను. కొద్ది కాలం వాయిదా వేయడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

>>ను హత్తుకొనే స్వామి వారి కీర్తనలతో గతంలో కంటే భిన్నంగా వేణుగోపాల స్వామి రథోత్సవం స్థానంలో సత్యసాయి రథోత్సవాన్ని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గాలు నిర్వహించాయి. వేద పండితుల వేద పఠనంతో మంగళవారం ఉదయం నుండే సాయినామ స్మరణలు, వివిధ కళారూపాల ప్రదర్శనలతో ఆధ్యాత్మికత శోభతో పుట్టపర్తి పుర వీధులు పులకించాయి. భానుడి ఉదయపు కిరణాలు తాకగానే పెద్దవెంకమరాజు కళ్యాణ మండపం వద్ద రథోత్సవం వైభవోపేతంగా ముందుకు కదిలింది. సత్యసాయి రథోత్సవాన్ని పురస్కరించుకొని నూతనంగా తయారు చేసిన వెండి రథం కళాకృతులు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా రథం పైభాగంలో గోపురాకార శిరస్సు, చుట్టూ స్వామివారి జీవన సందేశాలను స్మరింపజేసే శిల్పాలు, గంటల అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీసత్యసాయి రథం యొక్క పసిడి కాంతుల తేజస్సు చూస్తూ భక్తులు తమను తాము మైమరచి పోయారు. తొలుత జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సత్యసాయి నూతన రథాన్ని రిమోట్ సహాయంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్యకుమార్ యాదవ్, పయ్యావుల కేశవ్, ట్రస్ట్ సభ్యులు నాగనంద, స్థానిక శాసనసభ్యులు సింధూరరెడ్డి, పరిటాల సునీతమ్మ, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛందకార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, సినీ నటుడు మురళీమోహన్, బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితర ప్రముకులు పాల్గొన్ని బాబా పసిడి విగ్రహం, వెండి రథం, ఆధ్యాత్మిక కళాప్రదర్శనలను ప్రత్యక్షంగా వీక్షించి మధురానుభూతి చెందారు. ప్రత్యేక డ్రోన్‌ల ద్వారా సత్యసాయి రథోత్సవం సందర్భంగా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో 1,100 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ సాయి సత్యనారాయణ వ్రతంను ఆచరించారు.

**సాయివిగ్రహ దర్శనానికి ఎగబడిన భక్తకోటి:** నూతనరథం ప్రశాంతి నిలయం ఉత్తర గోపుర ద్వారం వద్దకు చేరుకోగానే ప్రత్యేకంగా తయారు చేయించిన భగవాన్ సత్యసాయి పసిడి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఉంచుతున్న వేళ భక్తులు సంభ్రమాశ్చర్యాలతో వీక్షించాలన్న ఆకాంక్షతో భారీ సంఖ్యలో ఎగబడ్డారు.

# నేడు ప్రధాని పుట్టపర్తి రాక

## సత్యసాయి సమాధి సందర్శన, ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల

**అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి (శత జయంతి) వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19వ తేదీన పుట్టపర్తిలో పర్యటించనున్నారు. పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,తదితర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, శ్రీ సత్య సాయి సెంటర్ ట్రస్ట్ తరపున రత్నాకర్, తదితర ప్రతినిధులు స్వాగతం పలుకుతున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని నివాళులర్పిస్తారు. తదనంతరం సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొనిప్రసంగిస్తారు. అనంతరం 100 (వంద రూపాయల) స్మారక నాణెం , ప్రత్యేక పోస్టల్ స్టాంపు సెట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు.ఈ వేదికపై ప్రధానమంత్రి పిఎం ప్రధాన మంత్రి యోజన 21వ విడతను విడుదల చేస్తారు.

# 21న రాష్ట్రపతి ముర్ము శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాష్ట్రపతి ద్రౌపదిముర్ము 21వతేదీ శుక్రవారం తిరుమలకు వస్తున్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా 20వతేదీ సాయంత్రం 3.25గంటలకు రేణి గుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డుమార్గంలో తిరుచానూరుకు చేరుకుని పద్మావతిఅమ్మవారిని దర్శనం చేసుకుని రోడ్డు మార్గంలో సాయంత్రం తిరుమల పద్మావతి అతిధిగృహం వస్తారు. రాత్రికి ఇక్కడే బస చేస్తున్న రాష్ట్రపతి 21వతేదీ ఉదయం 9.30 గంటలకు ఆలయ క్షేత్ర ప్రాశస్త్యాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 10గంటలకు తిరుమల ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకుంటారు.అనంతరం తిరుపతి విమానాశ్రయం నుండి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు.

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

>> టిటిడి బోర్డులో కూడా చర్చచేశారు.ఓ ఉద్యోగి ఏకంగా కానుకలనే చోరీచేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనేది బలమైన ఆరోపణలు. ఈ నేపథ్యంలో సిఐడి అధికారులు లోతైన విచారణ చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి ఈనెల 27వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూమిపూజలో పాల్గొంటారని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో టిటిడిఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, పనబాకలక్ష్మి, శాంతారామ్, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎంఎస్ రాజు,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# సానుకూల స్పందన

>> కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు.అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సిసిఐ నిర్ధేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండడంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని,మిగిలిన మూడు అంశాలైన ఎల్1,ఎల్2,ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారిప్రారంభి ంచేలాచర్యలు,వాతావరణం కారణంగా తేమ శాతం 12శాతం నుండి 18శాతం వరకు ఉన్న పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు.

# షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

>> అధికారులు సైతం పాల్గొనేందుకుకోర్టు వెసులుబాటు కల్పించింది. తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబరు 2కి వాయిదా వేసింది.

# రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి

**విజయవాడ, నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన సందడి ఆరంభం కానున్నది,ఈ నెలాఖరు లోగా ఓటర్ల జాబితా ప్రచురణ ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాల్సి ఉందని ఇటీవల ఎస్ఇసి వెల్లడించారు.

ఈ నెల 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు చేసి, ఈవీఎంల సన్నాహాలు పూర్తిచేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఓటింగ్ ఈవీఎంలపై నిర్వహించాలా, బ్యాలెట్ బాక్స్‌ల్లో నిర్వహించాలనే అంశం దిశలో ఎన్నికల సంఘం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. పోటీల్లో నిలిచే ఎస్ఇసీ ప్రణాళిక సిద్ధం చేసిందని సమాచారం.నోటిఫికేషన్ తరువాత ప్రస్తుతం అధికారంలో ఉన్న స్థానిక సంస్థల పాలక వర్గాలు తమ పవర్స్ కోల్పోతాయి.

# అమిత్ షా డెడ్‌లైన్‌కు ముందే హిడ్మా ఎన్‌కౌంటర్!

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మాను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబర్ 30లోపే హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం అని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 288 పేజీలు: 12 వెల: 6.50

# రాష్ట్రమంతా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం



## ఇప్పటిదాకా 2.36 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు

## పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి దాదాపు రూ. 560 కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు మాపై ఉంచిన నమ్మకం, భరోసా తో నిజాయితీగా, పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన మేరకు క్షేత్ర స్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఇందుకు కృషి చేస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం కొనగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. దీనిలో భాగంగా నేటి వరకు 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి రూ. 560 కోట్ల 40 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోల్చితే 30 అదనంగా పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే రోజున 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కొంతమంది రైతులకి కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకాలు అందరికే తెలిసిందేనన్నారు. గత ఏడాదితో >>2

## మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం



హిడ్మా(ఫైల్)

భార్య రాజె సహా మరో నలుగురు ఎన్‌కౌంటర్

హిడ్మాపై కోటి రూపాయల రివార్డు, రాజెపై 50 లక్షలు

మరి కొందరు మావోయిస్టులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

విజయవాడ, రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల్లో మొత్తం 57 మంది అరెస్టు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా,మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో ఖతమైనట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ధృవీకరించారు. పోలీసులతో మావోయిస్టులు జరిపిన ఎదురు కాల్పుల్లోఆరుగురు చనిపోయారని,వారిలో అతని భార్య రాజే ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మావోయిస్టుల ఆటలను సాగనిచ్చేది లేదన్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలను గుర్తించిన నేపథ్యంలో అయిదు జిల్లా మావోయిస్టులను అదుపులో తీసుకున్నామని తెలిపారు. క్యాంబింగ్ ఇంకా జరుగుతుందన్నారు. కృష్ణాజిల్లా, విజయవాడ, కాకినాడలో మావోయిస్టులను అరెస్టు చేశాం. మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్టు చేశాం. అరెస్ట్ చేసిన వారిలో 9 మంది సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈరోజు ఉదయం 6.30 నుంచి 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. రెండ్రోజులుగాఇంటలిజెన్స్ సమాచారంతో గాలింపుచర్యలువిస్తృతం చేశామనివివ రించారు.

**విజయవాడలో 57 మంది మా వోయిస్టుల అరెస్టు:** కానూరు లోని కొత్త ఆటో నగర్ ప్రాంతంలో పోలీసులు, >>2



మంగళవారం విజయవాడ ఆటోనగర్ ప్రాంతంలో మావోయిస్టుల కోసం వెతుకుతున్న పోలీసులు

# సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యాం: హైకోర్టు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**పరకామణి చోరీ కేసు ఫిర్యాదుదారు సతీష్ మృతిపై షాక్‌కు గురయ్యామని ఏపీ హైకోర్టు పేర్కొంది. ఫిర్యాదు దారులు,సాక్షులకు భద్రత కల్పించాలని ఆదేశించింది.పరకామణి చోరీ కేసుపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. టిటిడి మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ మృతి నేపథ్యంలో కోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. సాక్షులతో పాటు నిందితుడు రవికుమార్‌కు పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశించింది. దర్యాప్తు పూర్తయ్యేవరకు రక్షణ కల్పించాలని సీఐడీ డీజీకి ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు దర్యాప్తులో సీఐడీ డీజీ, కింది స్థాయి >>2

# జోగి రమేష్‌పై మరిన్ని కేసులు!

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్‌పై పోలీసులు మరిన్ని కేసులు నమోదు చేసే దిశలో కీలక సాక్ష్యాధారాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆయన అనుచరులు అయిదుగురిపై ఈ కేసులు నమోదు చేసారు.ఈ కేసుల్లో జోగిని నిందితునిగా నమోదు చేసేందుకు అవసరమైన సాక్ష్యాలు పోలీసులు దగ్గర ఉన్నాయంటున్నారు. కృత్తివెన్ను మండలం ఇంతేరులోని మడ, పంచాయతీ భూములను ప్రైవేటు భూములని చెప్పి పలువురు నుంచి రూ.90లక్షలు వసూలు చేసిన వైనంపై ఆయన అనుచరులు ఐదుగురిపై కృత్తివెన్ను పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. >>2

## నకిలీ మద్యం కేసు

# నిందితుల పోలీసు కస్టడీకి అనుమతి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**నకిలీ మద్యం కేసులో నిందితుల పోలీసు కస్టడీకి 2వ సారి న్యాయస్థానం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . నకిలీ మద్యం కేసులో కీలక నిందితులు జనార్ధన్ రావు, జగన్మోహన్ రావులను 5 రోజుల పాటు కస్టడీకి కోరుతూ ఎక్సైజ్ అధికారులు పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై విచారణ జరిపిన ఎక్సైజ్ కోర్టు ఏ1 జనార్ధన్ ,ఏ2 జగన్మోహన్ లను 4 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు విచారించుకోవచ్చని ఎక్సైజ్ అధికారులను ఆదేశించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు విచారించు >>2


# ఎపిని కేన్సర్ రహితం చేస్తాం

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీని క్యాన్సర్ రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి ప్రజలు అండగా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికి వీలుగా నిర్వహిస్తున్న ఎన్‌సీడీ 4.0 సర్వేకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.సకాలంలో గుర్తిస్తే సంస్థలు, విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు,ఆస్పత్రులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సమాచార పత్రాలను పంపించారు.ఈ పత్రాల్లోని సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో క్యాన్సర్‌తో ఏటా 30 వేల మంది చనిపోతున్నారు. 75 వేల కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రాథమిక స్థాయిలోనే

## ఆ వ్యాధితో రాష్ట్రంలో యేటా 30వేలమంది మృతి

## కొత్తగా 75 వేల కేసులు వస్తున్నాయి

## బాధితుల గుర్తింపునకే ఎన్‌సిడి 4.0కు శ్రీకారం: సిఎం చంద్రబాబు




కాన్యర్స్‌ను ప్రాణాంతకం కాకుండా రోగులను సంరక్షించవచ్చునన్నారు. రొమ్ము క్యాన్సరును నియంత్రించడం చాలా సులభతర పరిస్దితులు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ దిశలో ప్రపంచ స్దాయిలో వైద్యరంగ సంస్దలతో ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకుందని తెలిపారు.ఈ మేరకు సీఎం చంద్రబాబు స్దానిక క్యాన్సర్‌ను గుర్తించి వారికి సరైన వైద్యం అందించి తీవ్రతను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. బాధితులను గుర్తించడానికి గతంలో చేపట్టిన ఎన్‌సీడీ (అసాంక్రమిక వ్యాధుల) 3.0 సర్వే ఫలితాలు సంతృప్తికరంగా రాలేదు. దీంతో ఈ సంవత్సరం ఏప్రిల్ 21 నుంచి సెప్టెంబరు 10వరకు 18 వేల మంది వైద్యులు, సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్యాన్సర్ బాధితులను గుర్తించడానికే ఎన్‌సీడీ 4.0 సర్వేకు శ్రీకారం చుట్టారు. 2026 ఏప్రిల్ నాటికి ఈ సర్వే పూర్తి అయితే వాస్తవ పరిస్థితిపై స్పష్టత రానుంది. క్యాన్సర్ కేసులను గుర్తించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించింది. ఈయన నేతృత్వంలో రాష్ట్రంలో క్యాన్సర్ కట్టడి చర్యలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో నమోదైన క్యాన్సర్ కేసులతో పాటు ఇతర వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న కేసుల వివరాలను ఒకచోట క్రోడీకరించడం, ఎన్‌సీడీ 4.0 సర్వే ద్వారా గుర్తించిన కేసుల ఆధారంగా రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిపై స్పష్టతకు రానున్నారు.ఈ డేటా, మ్యాపింగ్‌లతో ఏయే జిల్లాల్లో, మండలాల్లో, ప్రాంతాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంది? ప్రమాద కారకాలేంటి? నివారణ చర్యలకు ప్రణాళికలు తదితర అంశాలతో క్యాన్సర్ అట్లాస్ రూపొందిస్తారు. ఈ సమగ్ర నివేదిక రాచపుండు కట్టడికి మార్గదర్శకమవుతుందని భావిస్తున్నారు. గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన ఎన్‌సీడీ 3.0సర్వేలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ బాధితులను గుర్తించారు. నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిలో కొందరు వివరాలు చెప్పడానికి, పరీక్షలకు చేయించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తద్వారా వాస్తవ పరిస్థితులు అనేవి వెలుగులోకి రావడం రాలేదు. తాజా సర్వేలో కేవలం క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిని మాత్రమే గుర్తించనున్నారు. సర్వే లక్ష్యాలపై జనంలో అవగాహన కల్పించేందుకు సామాజికమాధ్యమాల్లో విస్తృతప్రచారంతో >>2



# పత్తిరైతుల సమస్యలపై కేంద్రం సానుకూల స్పందన: మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,నవంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పత్తరైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరిచేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార,పశుసంవర్ధక,మార్కెటింగ్,పాల,మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.గతంలో లేఖద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది.దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు >>2

# పరకామణికేసులో నిష్పాక్షిక విచారణ

## టిటిడి బోర్డు నిర్ణయం

## బాధ్యులెవరైనా క్రిమినల్ కేసులు నమోదుచేయాలని తీర్మానం

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన తిరుమల పరకామణిలోచోరీ కేసు ఉదంతంపై భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, నిష్పక్షపాతంగా విచారణచేయాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. ఇందుకు సిఐడి అధికారులకు అవసరమైన సహకారం టిటిడి అందిస్తుందన్నారు. ఈ కేసులో ఎంతటివారున్నా, ఎంతటివారైనా క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్రదర్యాప్తు చేయాలని తీర్మానించారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి అత్యవసర సమావేశమైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ,బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవునికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకలు పరకామణి భవనంలో లెక్కించేసమయంలో రవికుమార్ అనే ప్రైవేట్ ఉద్యోగి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేసినవిషయం పై సిఐడి విచారణ సాగిస్తోంది. ఈ కేసులో కీలకమైన,ఫిర్యాదిదారుడు పూర్వ ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ హత్యకు గురవడంతో టిటిడి బోర్డులో తీవ్రంగా చర్చించారు. అనేక మలుపులు తిరిగిన ఈ చోరీ కేసు ఉదంతంలో లోక్‌అదాలత్‌ద్వారా రాజీ చేసిన వెనుక కుట్ర ఎవరిది,ఎవరు హస్తం ఉందనేది ఇప్పుడు తేలిపోనుంది. ఇందులో దర్యాప్తు పారదర్శకంగా, వేగంగా సాగుతున్న సమయంలో పూర్వ ఏవిఎస్ఒ హత్యకు గురైనట్లు ఆరోపణలపై >>2

## తిరుమల 'వైకుంఠద్వారం'

# ఆన్‌లైన్

## తొలి మూడురోజులు ఇ-డిప్ సర్వదర్శన టోకెన్లు


## ఆ వారంరోజులు నేరుగా వస్తే సాధారణ సర్వదర్శనమే

## టిటిడి బోర్డు కీలక నిర్ణయం



మంగళవారం సమావేశమైన టిటిడి బోర్డు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమంప్రకారం పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలను పూర్తిగా ఈ ఏడాది ఆన్‌లైన్‌లోనే విడుదలచేసేలాతిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. గతంకంటే భిన్నంగా డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి ,2026 నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1న దర్శనాలకు సంబంధించి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఈ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేస్తారు. ఈ టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠద్వార దర్శనానికి అనుమతిస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారం రోజులు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్‌లు లేకుండా >>2



రథాన్ని లాగుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆర్‌జె.రత్నాకర్, మంత్రులు సత్యప్రసాద్, అనగాని

# వైభవంగా సత్యసాయి రథోత్సవం

## హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలువురు మంత్రులు, ప్రముఖులు

## సత్యసాయి శతజయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:**సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలలో భాగంగా పుట్టపర్తి పుర వీధులు సర్వం సాయి మయంగా మారాయి. ఆశేష జనవాహిని మధ్య 'సత్యసాయిరథోత్సవం' వైభవంగా జరిగింది. భక్తుల హృదయాల >>2

**నేడు ప్రధాని మోడీ పుట్టపర్తి రాక**

వార్త

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు.

-స్వామి వివేకానంద

# సౌదీలో చిదిమేసిన రోడ్డు ప్రమాదం!

అవాంఛనీయ సంఘటనలు, అనుకోని దుర్ఘటనలు ఎదురైతే ఇక మిగిలేది శోకమే. ప్రమాదాలు జరిగి కుటుంబ సభ్యులు యావత్తూ మరణించినా, ఆ కుటుంబానికి సాన్నిహిత్యమున్న వారు మరణించినా ఇంటిల్లిపాదీ శోకసముద్రంలో మునిగిపోతే ఆ సన్నివేశాలు గమనించిన వారెవరికైనా హృదయం ద్రవించక మానదు. సంఘటన స్థలం సౌదీ అరేబియా. మక్కా నుంచి మదీనా మార్గమధ్యంలో ముఫ హరత్ ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 1.30 ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సొకటి 45 మంది ప్రయాణికులను పొట్టన పెట్టుకుంది. ఆ ప్రమాదంలో వారంతా అగ్నికీలలకు సజీవ దహనమయ్యారు. వారిలో ఇద్దరు కర్ణాటక వాసులు మృత్యువాతపడ్డారు. ప్రయాణికులందరూ భారతీయులే. అదీ ముఖ్యంగా దాదాపు అందరూ మక్కా యాత్రికులే. దైవ సన్నిధానికి వచ్చిన వారు తాము తొక్కిసలాటలో చనిపోతామనో, తాము ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురవుతుందనో అనుకుని బయలుదేరరు. అపశకునం మాటలు మాట్లాడకుండా ఆ దైవం దివ్యానుగ్రహంతో తీర్థయాత్రలకు శ్రీకారం చుడతారు. కానీ విధి మరోలా జీవితాలతో ఆటలాడుకుంటోంది. భక్తి భావం నిండుగా గుడులు, గోపురాలు, మసీదులకు వెళ్తే అక్కడ అనుకోని తొక్కిసలాటలు ఎదురు చూస్తుంటాయి. పరాయివ్యక్తిని నమ్మితే మోసం కాటేస్తుంది. ఎన్నో ఆధునిక సాంకేతిక వనరులు అందుబాటులో ఉన్నా అప్రమత్తంగా ఉన్నా, అనుకోని అవాంతరాలు, అంతరాయాలు, చివరికి ఎలా వెళ్లి ఎలా ఇళ్లు చేరుతామో అంచనాకందదు. అయినా అనుకున్నట్లుగా అంతా జరుగదు. సౌదీ దుర్ఘటనలో బుగ్గిపాలైన వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడా మిగల్లేదు. వారిని గుర్తించాలంటే డిఎన్‌ఎ టెస్టుల వల్లే సాధ్యం. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఉమ్రా యాత్రకు హైదరాబాద్ నుంచి 54 మంది బయలుదేరారు. వారిలో 8 మంది అదృష్టవశాత్తూ మక్కాలో ఆగిపోయారు. అదే వారికి అదృష్టానికి దారి చూపింది. బస్సు ఎక్కలేకపోయారు. వారు మాత్రమే సురక్షితంగా ఉన్నారు. బస్సెక్కిన వారంతా మృత్యువాతపడ్డారు. ఒక్కరంటే ఒక్కరే మృత్యుంజయుడిగా మిగిలారు. డ్రైవర్ పక్కనే కూర్చున్న హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ఒకే కుటుంబానికి చెందిన పెద్ద నసీరుద్దీన్, ఆయన భార్యతో సహా 8 మంది పెద్దలు, పది మంది మనవలు, మనవరాళ్లు దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. చితిలో భస్మాన్ని చూసి కుటుంబం కూడా కలిగిన తర్వాతే వారిని గుర్తించగలిగారు. ఇలా ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మృతి చెందడం అత్యంత విషాదకర సంఘటన. ఎవరికైనా మనసు కలచివేస్తుంది. మక్కా యాత్రే తమ అంతిమ ఆఖరి మజిలీయని వారు అనుకొని ఉండరు. ఈ మధ్యకాలంలో తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాలు, ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అప్పుడే కలకాలం వర్ధిల్లేసింది నుకునే రోజులు చూస్తున్నాం. అందుకే ఎక్కడెవరు దుస్సంఘటనలను ప్రతిరోజు చూస్తున్నామా? అనిపిస్తుంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రమాదకరమని అన్నివేళలా హెచ్చరిస్తూనే ఉన్నా జరుగుతూనే ఉన్నాయి. భారతదేశంలో జరిగే ప్రమాదాలకే మనం బెంబేలెత్తిపోతున్నాం. అతివేగం, అమిత నిర్లక్ష్యం పేరిట ఇచ్చే నినాదాలు వ్యర్థమైపోతున్నా యి. ముఖ్యంగా అర్ధరాత్రి ప్రయాణాల్లో ఎక్కువ ప్రమాదాలు జరిగినా నడిరోడ్డు మీదనే, చీకటిలోనే. ఆ సమయానికి బస్సుల్లో ప్రయాణికులు గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలోనే గాల్లో కలిసిపోయే ప్రయాణికుల ప్రాణాలు ఎన్నో. భారత కాలమానం ప్రకారం సౌదీలో ప్రమాదం జరిగిన సమయం సోమవారం తెల్లవారుఝాము. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొని బస్సుకు నిప్పంటుకోగానే బస్సులోని 45 మంది అగ్నికి ఆహుతయ్యారు. ఆ సమయానికి అందరూ నిద్రలోనే ఉన్నారు. 2019లో ఒకబస్సు మరో భారీ వాహనాన్ని ఢీకొని 35మంది, 2023 నుంచి మక్కా నుంచి వెళ్తున్న మరో బస్సు బ్రిడ్జిని ఢీకొట్టగా మంటల్లో చిక్కుకొని 20 మంది మృత్యువాతపడ్డారు. నెలరోజుల క్రితం కర్నూలు శివారుల్లో ప్రైవేటు బస్సు మోటారు సైకిల్‌ను ఢీకొనగా రేగిన అగ్ని జ్వాలలకు ప్రయాణికులు పూర్తిగా దగ్ధమయ్యారు. 15 రోజులక్రితం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని మరచిపోలేం. బస్సుడ్రైవర్ ఏమరుపాటుగా ఉండడం వల్లే ప్రమాదం జరిగిందని విశ్లేషిస్తున్నా అతనిప్పుడు బతికిలేడు. కనుక నిజాలు తెలియవు. నిజానికి భారతీయ రోడ్లపై ప్రమాదాలకు, సౌదీలో రోడ్లకు మధ్య జరుగుతున్న ప్రమాదాలను విశ్లేషించాలంటే సాపత్యం ఉండదు. అయితే ఆ ప్రాంతానికి వెళ్లిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ చెబుతున్న దానిని బట్టి మక్కాలో బస్సులు, కార్లు గంటకు 180కి.మీ వేగంతో వెళ్తుంటాయి. అదే నిజమైతే అతివేగం నుంచి కట్టడి సాధ్యం కాదేమో. ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాలు నేపథ్యంలో ఏ దేశంలోనైనా అతివేగాన్ని అరికట్టడం అత్యంత అవసరం. ప్రతి ముస్లిం తమ జీవితకాలంలో ఒకసారైనా మక్కా యాత్రకు వెళ్లాలనుకుంటారు. ఈ యేడాది తెలంగాణ నుంచి 9వేల మందికిపైగా మక్కాకు బయలుదేరారు. నాలుగు ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీలు వారి ప్రయాణపు ఏర్పాట్లు చూసాయి అనిపించుకున్నాయి. కానీ ఊహించని ప్రమాదం వినిత జీవులతారని ఎవరూ అనుకొని ఉండరు. అందులో ప్రయాణించిన వారు హైదరాబాద్‌లోని 8 కుటుంబాలకు చెందినవారు. కుటుంబ పెద్దలు కోల్పోయిన వారూ ఉన్నారు. అలాంటి కుటుంబాల ఆలనా పాలనా చూసుకునేందుకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అవసరం.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం నశించిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

ఓరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఓర్పు.



ఎం.కె.గాంధీ

## ప్రజావాక్కు



### మనిషికి సాటిరాని కృత్రిమ మేధస్సు

డిజిటల్ యుగం వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో కృత్రిమమేధస్సు సమాజాన్ని కొత్తదిశల్లో నడుపుతోంది. భాష, గణితం, డేటావిశ్లేషణ ఇలాంటి అనేక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతవేగంతో ముందుకు సాగుతున్నప్పటికీ, అది మనిషి సహజమేధస్సును భర్తీ చేయగలదనే అపోహమరింత ప్రమాదకరం. ఎందుకంటే యంత్రాలువేగాన్ని, ఖచ్చితత్వాన్ని అందించగలిగినా, భావోద్వేగం, నైతికత, సానుభూతి, సృజనాత్మకత ఇలాంటి మానవ విలువలను అవి పునరుత్పత్తి చేయలేవు. కృత్రిమ మేధస్సు అతిపెద్ద శక్తి దాని విశ్లేషణ సామర్థ్యం. వైద్యం నుంచి రవాణా వరకు, పంటల ఆరోగ్యం నుంచి వాతావరణ అంచనాల వరకు అన్నిరంగాల్లో ఇది సమర్థతను పెంచుతోంది. వ్యాధులను ప్రారంభదశలో గుర్తించడం, ట్రాఫిక్‌నియంత్రణ, లాజిస్టిక్స్‌లో వృథా తగ్గించడం వంటి అభివృద్ధులుప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను అందిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### టీజీ సీడ్స్ బిల్లుపై రైతుల ఆందోళనలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన టీజీ సీడ్స్ బిల్లు, 1966,1983లో అమలులోకి వచ్చిన పాత విత్తన చట్టాలను భర్తీచేస్తూ, విత్తనాలనాణ్యత నియంత్రణను మరింత కఠినతరం చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తోంది. వ్యవసాయ రంగం వేగంగా మారుతున్న ఈ కాలంలో, జీవ సాంకేతికత ప్రాభవం పెరుగుతున్న నేపథ్యంలో, నూతన చట్టం అవసరం అనడం సందేహం లేదు. పాడు విత్తనాల కారణంగా సంవత్సరాలుగా నష్టపోతున్న రైతు లకు ఇది కొంతవరకు రక్షణనిచ్చే ప్రయత్నమే. అయితే, ఈ బిల్లుకు సంబంధించి రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు గణనీయమైనవే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

చలికాలం వచ్చింది. చలి తీవ్రత పెరుగుతుంది. మంచు కురుస్తుంది. మంచులోఎదుటివాహనాలు కనిపించక పోవటం వల్ల, డ్రైవర్లు సరైన జాగ్రత్తలు పాటించక పోవటం వల్ల, రోడ్డు ప్రమాదాలు జరిగి, పలువురి ప్రాణాలు గాలిలోకలిసేప్రమాదంవుంది. మంచు కురుస్తున్నప్పుడు ప్రయాణాలకివిరామమిచ్చి, సరైనప్రణాళికలుసిద్ధం చేసుకోవాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

### సుప్రీం ఆదేశాలను అమలు చేయాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ వీధిలలో కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తంరుచి మరిగినట్టుగా మనుషులపైదాడిచేసి కరుస్తున్నాయి. ఈ మధ్యకాలంలోవీధి కుక్కలు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. చిన్నపిల్లలపై అవి క్రూరంగా దాడిచేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రమన్న తేడాలేదు. దేశమంతా ఇదే పరిస్థితి. ఈనేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం జనసమ్మర్ధ ప్రాంతాల్లో అస్సలు వీధికుక్కలు కనబడకూడదంటూ తీర్పునిచ్చి సంచలనం సృష్టించింది. జనం తిరిగే ప్రాంతాల్లో వీధికుక్కలు ఉండకూడదు.. తక్షణమే వాటిని రక్షణ కేంద్రాలకు తరలించి సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని కీలక ఆదేశాలు జారీచేసింది.

- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ధర్మపురిలో సమస్యల తిష్ట

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సమస్యలు తిష్ట వేశాయి ఎక్కడ చూసిన చెత్త చెదారంతో నిండి వుంది. నిత్యం వేలాది మంది భక్తులు ఈ ఆలయానికి వచ్చి గోదావరిలో పుణ్య స్నానం చేసి దర్శనం చేసుకుంటారు. కార్తీక మాసంలో ఎక్కువగా వస్తారు. ఆలయం లోపల కుక్కలు గుంపులుగా తిరుగుతూ ఉన్నాయి. ఎక్కడ దాడి చేస్తాయో అని భక్తులు భయం గుప్పిట్లో దర్శనం చేసుకుంటున్నారు. ధర్మపురి బస్టాండ్‌లో వున్న మరుగు దొడ్లు కంపు కొడుతూ ఉన్నాయి. నీటి సౌకర్యంలేదు. నగర పాలకసంస్థ అధికారులు ఆలయ అధికారులు స్పందించిధర్మపురి ఆలయ పవిత్రతను కాపాడాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### జూనియర్ కాలేజీల అడ్మిషన్ల దందా

తెలంగాణలో ప్రైవేట్ జూనియర్ కాలేజీలు వచ్చే రానున్న విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు తీసుకోవడం అనేది ఒక దందాగా మారింది. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, ముఖ్యంగా పదోతరగతి పరీక్షలు ముగియకముందే అడ్మిషన్లు మొదలుపెట్టి, అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈముందస్తు అడ్మిషన్ల ద్వారా విద్యార్థులను ఆకర్షించడానికి, ఫీజులు ఎక్కువ వసూలు చేయడానికి విద్యాశాఖ నిర్దేశించిన అడ్మిషన్ల షెడ్యూల్‌కు ముందే ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం అయినప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నాయి. మరో మూడు నెలలకు కొత్త ఫీజు ఉంటుందని ఒత్తిడి చేస్తున్నాయి.

- పొద్దుటూరి జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అసైన్డ్ భూములు కార్పొరేట్లకు అప్పగింత!

**రాష్ట్రంలోకార్పొరేట్, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ముమ్మరం చేయచూస్తున్నారు. లీజుకి తీసుకున్న భూముల్లో తమ ఇష్టం వచ్చిన పంటలను కార్పొరేట్లు పండిస్తారు. ఫలితంగా ఆహార పంటల కొరత ఏర్పడుతుంది. ఏదేశమైనా, రాష్ట్రమైనా భూసంస్కరణలు అమలు జరపకుండా పారిశ్రామిక అభివృద్ధిని సాధించలేవు. రాష్ట్రంలో భూసంస్కరణల అమలు బూటకంగా మారి పేదలకుభూమి దక్కలేదు. భూసంబంధాల్లో మౌలికమైన మార్పులు రాలేదు. పాలక ప్రభుత్వాలు పేదలకు భూములు పంచకుండా, అసైన్డ్ భూములు, నిషేధిత భూములు, చిన్న, సన్నకారు రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నది. కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే రాష్ట్రం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ, లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు, నిషేధిత 22ఎ భూములు, మిగులు భూములు, అటవీ బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని గ్రామీణ పేదలు, పేద రైతులు ఉద్యమించాలి.**

బొల్లిముంతసాంబశివరావు

అసైన్డ్ చట్టసవరణకు చంద్రబాబు నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించింది. ఈ చట్టసవరణతో తమ భూములను రైతులు లీజుకి ఇచ్చుకోవచ్చుని, లీజు ద్వారా 30నుంచి 40 వేలు పొందవచ్చుని రైతాంగాన్ని మభ్యపెడుతుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఇక నుంచి కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూములు కేటాయిస్తుంది. ఆయా కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఆసక్తి చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రివర్గం నిర్ణయం ప్రకటించింది. ప్రైవేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాలను గుర్తించారు. న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్‌ఆర్‌ఇడిసిఎపి) రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేసే రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియ జరుగుతుంది. ఇప్పటికే పరిశ్రమలు నెలకొల్పినవారు, విస్తరణ అవసరాలకు భూములు తీసుకోవచ్చని చెప్పింది. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లోనూ కంపెనీలు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు. కంపెనీలు ప్రైవేట్ భూములను లీజుకి తీసుకుని ఉంటే, ఆ భూ యజమానులు ప్రయోజనం పొందేలా విధివిధానాలు రూపొందించారు. లీజు కింద అసైన్డ్ రైతులు పొందినట్లే ఏడాదికి లీజు డబ్బులు పొందవచ్చు. కౌలుకి ఇచ్చిన రైతుకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిబంధనల్లో పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు నికర ఆదాయం వస్తుందని చెప్పటమంటే, రైతులను మోసగించడమే. అధికారం చేతులు మారకముందు నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వ్యవసాయకూలీలు (వీరిలో ఎక్కువ మంది దళితులు ఉన్నారు), పేద రైతులు బంజరు, పోరంబోకు భూములు, సముద్ర తీర భూములు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. ఈభూములకు పట్టాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయకూలీ సంఘం అనేక ఆందోళనలు చేశాయి. ఆందోళనల ఫలితంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూములకు డిపట్టాలు ఇవ్వటం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన కొన్ని భూములు వెంటనే సేద్యానికి అనుకూలంగా లేకపోవడంతో, అలాంటి భూములు అన్యాక్రాంతం అయ్యాయి. భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం బలంగా ముందుకు రావడంతో ఆనాటి ప్రభుత్వం 9/1977 లో అసైన్డ్ చట్టం చేయడం జరిగింది. ఈ చట్టంలో అసైన్డ్ భూములు అమ్మటం, కొనటం నేరం. అలా చేసినవారు శిక్షలకు గురౌతారు. అన్యాక్రాంతమైన భూమి తిరిగి గుర్తించడానికి ఇవ్వటం అలా కాని పక్షంలో అర్హులైన మరో లబ్ధిదారునికి ఇవ్వాలి. ఈచట్టం చేసిన తర్వాత కూడా కొందరు బడాబాబులు అసైన్డ్ భూములు కబ్జా చేయటం జరిగింది. 2002లో అసైన్డ్ భూములు అమ్ముకోవటానికి అవకాశం కల్పిస్తూ జీవో తీసుకువచ్చే ప్రయత్నం చేయగా తీవ్ర వ్యతిరేకత వల్ల ఉపసంహరించుకుంది. అసైన్డ్ ఉన్నా భూములు కబ్జాఅవుతున్నా, దాన్ని నివారించకుండా, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని సవరిస్తూ 2006లో ఆర్డినెన్స్ జారీచేసి శాసనసభ ఆమోదం పొందింది. చట్టంలోని 4వ సెక్షన్, బిక్లాజు సవరణ ద్వారా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని తిరిగి పేదలకే ఇవ్వాలనే నిబంధన నుంచి మినహాయింపు పొంది అమ్మేహక్కు, ఇష్ట



మైనవారికి ఇచ్చే అధికారం ప్రభుత్వం పొందింది. ఈ చట్టసవరణ పేదలను భూములకు దూరం చేయడమే కాకుండా సెజ్లకు కట్టబెట్టే చర్యలు తీసుకుంది. కూటమి ప్రభుత్వం అసైన్డ్ భూముల లెక్కలు తేల్చేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తూ రెవిన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు రెవిన్యూ ప్రత్యేక కార్యదర్శి, ఏపీల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జీవో 104 జారీచేశారు. ఈ జిల్లా కమిటీకి ఇన్‌చార్జ్ మంత్రి చైర్మన్‌గా ఉంటాడు. జిల్లాకి చెందిన మంత్రులు సభ్యులుగా, జిల్లా కలెక్టర్ కన్వీనర్‌గా ఉంటారు. ఈక్రమంలో నిషేధిత 22ఎ జాబితా నుంచి తొలగించిన భూములు 13,59,000 ఎకరాలు ఉన్నాయని, ఇందులో 13,57,000 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం వెరిఫై చేసిందని చెబుతున్నారు. నిషేధిత 22ఎ భూములంటే ప్రభుత్వ యాజమాన్యం, చట్టపరమైన వివాదాలు, సీలింగ్ పరిమితుల కారణాలవల్ల రిజిస్ట్రేషన్ కాకుండా నిషేధించబడిన భూములు. ఈభూములు అమ్మడం, కొనడం, రుణం కోసం తనకా పెట్టడం సాధ్యంకాదు. ఇవి రిజిస్ట్రేషన్ చేయబడవు. అలాంటి భూములను నిషేధం నుంచి తొలగించి వాటిని లీజుకి ఇచ్చుకోవచ్చని పేర్కొంది. అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైతే, ఆ భూములు తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకే పంపిణీ చేయాలి. కాని కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధమైన చర్యలు తీసుకుంది. అన్యాక్రాంతం పేరుతో అసైన్డ్ భూములను, నిషేధం నుంచి తొలగించిన 22ఎ భూములు 13.59,000 ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నది. కార్పొరేట్లకు ఆ భూములను 99 సంవత్సరాల లీజుకి ఇవ్వటం అంటే, శాశ్వతంగా భూములు వారికి కట్టబెట్టటమే. పేదలను భూములకు దూరం చేసి వారిని కూలీలుగా మార్చడమే. గతంలో చంద్రబాబు ప్రోద్బలంతో కుప్పంలో కాంట్రాక్ట్ వ్యవసాయానికిభూములు ఇచ్చిన రైతులకు వచ్చిన చేదు అనుభవాలు ఇంకా వారిని వెంటాడుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాగుకి యోగ్యమైన భూమి కోటి, లక్ష ఎకరాలు. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 37 శాతం ఉంది. సాగు యోగ్యంగాని భూమి మూడు లక్షల ఎకరాలు ఉంది. సాగు భూమి సేద్యం చేసేవారికి చెందాలి. దేశంలో, రాష్ట్రంలో అందుకు విరుద్ధంగా సేద్యం చేయని పరాన్న బుక్కులైన భూస్వాముల వద్ద భూమి బంధించబడి ఉంది. 1973లో చేసిన భూసంస్కరణల చట్టం ద్వారా మిగులు భూమి 18 లక్షల ఎకరాలు. దాన్ని కుదింపులతో 7.9 లక్షలుగా తేల్చారు. అందులో 6.46 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని 5.92 లక్షల ఎకరాలను 4లక్షల,79 వేలమందికి పంపిణీ చేసినట్లు పాలకులు లెక్కలు చెబుతున్నారు. దీన్ని గమనిస్తే భూసంస్కరణల చట్టం ఎంత బూటకంగా అమలు జరిగింది తెలుస్తున్నది. చంద్రబాబునాయుడు భూసంస్కరణలకు, చిన్న రైతుల వ్యవసాయానికి వ్యతిరేకం. వ్యవసాయం దండగ అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. దాన్ని ఆచరణలో పెట్టడానికే లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలుఅమలు చేస్తున్నారు. ఆ విధంగా రాష్ట్రంలో కార్పొరేట్, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ముమ్మరం చేయ చూస్తున్నారు. లీజుకి తీసుకున్న భూముల్లో తమ ఇష్టం వచ్చిన పంటలను కార్పొరేట్లు పండిస్తారు. ఫలితంగా ఆహార పంటల కొరత ఏర్పడుతుంది. ఏదేశమైనా, రాష్ట్రమైనా భూసంస్కరణలు అమలు జరపకుండా పారిశ్రామిక అభివృద్ధిని సాధించలేవు. రాష్ట్రంలో భూసంస్కరణల అమలు బూటకంగా మారి పేదలకుభూమి దక్కలేదు. భూసంబంధాల్లో మౌలికమైన మార్పులురాలేదు. పాలక ప్రభుత్వాలు పేదలకు భూములు పంచకుండా, అసైన్డ్ భూములు, నిషేధిత భూములు, చిన్న, సన్నకారు రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు చేస్తున్నది. కార్పొరేట్ సంస్థలకు భూములు కట్టబెట్టే రాష్ట్రం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ, లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు, నిషేధిత 22ఎ భూములు, మిగులు భూములు, అటవీ బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని గ్రామీణ పేదలు, పేద రైతులు ఉద్యమించాలి. ●

# ఊబకాయులలో నానాటికీ పెరుగుతున్న గుండె జబ్బులు!

బుగ్గన మధుసూదనరెడ్డి

ప్రపంచవ్యాప్తంగా గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఊబకాయుల సంఖ్యరెట్టింపు అవుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఎందుకంటే ఇలా మానవాళి ఓ పద్ధతి పాడు లేకుండా ఇష్టానుసారం తమ ఒళ్లను పెంచుకుంటూ పోతేమాత్రం ప్రాణాంతకర వ్యాధులు అయిన గుండె జబ్బులు టైపు 2 డయాబెటీస్ బారిన పడే అవకాశాలు మూడు రెట్లు అధికం అని ఎంతో అనుభవాజ్ఞులు, తల పండిన డాక్టర్లు సైతం సెలవిస్తుండటాన్ని బట్టి స్థులకాయం అనేది మానవాళి జీవితాలను ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోకి నెట్టి వేస్తున్నదో మనం ఇట్టే ఊహించవచ్చు. ముఖ్యంగా జంక్ ఫుడ్స్‌ను ఎక్కువగా తీసుకుంటుండటం, వేళ కానీ వేళల్లో భోజనానికి ఉపక్రమించడం, తాము చేసే పనిలో పూర్తిగా నిమగ్నం అయ్యి, పీకలదాకా కూరుకుపోయి భోజనాన్ని సైతం వాయిదా వేయడంతో పాటు, ఎడాపెడా చిరుతిండ్లు అంటే బిస్కెట్లు, స్నాక్స్, మిక్చర్, ఐస్ క్రీమ్స్, సమోసా వంటి వాటిని తీసుకుంటూ ఉండటం మూలాన మన శరీరం అదుపుతప్పి కొలెస్ట్రాల్, కొవ్వు శాతం మన శరీరంలో పెరిగిపోయి అధిక బరువు మనకు సంప్రాప్తించే అనారోగ్య పరిస్థితులు ప్రస్తుత సమాజంలో ఎక్కువగా పొడచూపుతుండటం ఎంతైనా కడు బాధాకరమైన, శోచనీయమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం, స్థులకాయం అనేది మానవాళికి ఓ పెను శాపంగా పరిణమించింది అనే మాట సత్యదూరం కాదు. అందులో భాగంగా పరిస్థితులు అనేవి ఎంతటి దారుణ, దయనీయ పరిస్థితుల్లోకి నెట్టివేయబడిందో అనే విషయానికి వస్తే ప్రతి ముగ్గురు ఊబకాయుల్లో ఇద్దరి మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణమని ఇటీవల ఓఅధ్యయనం తెలియజేసింది అంటే ఊబకాయం అనేది మానవాళి జీవితాలను ఏ స్థాయిలో ఆడుకుంటుందో, ఏ తరహాలో వారిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టివేస్తున్నదో తెలుసుకుంటుంటేనే మన గుండెలు, హృదయాలు ఒక్కసారిగా జలదరించడంతో పాటు, బరువెక్కుతాయి. అంతేకాదు మన శరీరానికి సైతం ఒక్కసారిగా తీవ్ర ఆందోళనతో ముచ్చెమటలు పట్టడం తథ్యం. ఇక ముఖ్యంగా స్థులకాయుల్లో పొడచూపే జబ్బుల విషయానికి వస్తే గుండె వైఫల్యం, కొవ్వు పేరుకుపోవడం, రక్తం గడ్డ కట్టడం, గుండె కొట్టుకోవడంలో అసమతుల్యత వంటి ప్రమాదాలు ఎల్లవేళలా మన వెన్నంటి వుంటాయని ఓ పేరు మోసిన సర్వే సంస్థ వారు తమ అభిప్రాయాన్ని కుండలు బద్దలు కొట్టినట్లు తెలియజేయడంతో ఖచ్చితంగా మనమంతా స్థులకాయాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలులేదని, ఆ విషయంలో ఏమరుపాటు ఏ మాత్రం తగదనే చేదు వాస్తవాన్ని వీలయినంత త్వరగా ప్రతి ఊబకాయుడు గ్రహించి సత్వరమే తన హెవీ బాడీని, భారీ శరీర ఆకృతిని తగ్గించుకునే దిశగా చాలా తీవ్ర కసరత్తు చేయక తప్పదు కాక తప్పదు. ఏదిఏమైనా సాధారణ బరువు వున్న వారితో పోలిస్తే అధిక బరువు వున్న 29-49ఏళ్ల వయసు గల పురుషుల్లో 78 శాతం, మహిళల్లో 65 శాతం అధిక రక్తపోటును బాడీమాస్ ఇండెక్స్ (బిఎంఐ) ఎక్కువగా ఉండటమే కారణం. అదేమాదిరి స్థులకాయుల గుండెకు రక్తం సరాఫరాలో ఏర్పడే ఇబ్బందిని 'ఇస్కామిక్ హార్ట్ డిసీజ్' అంటారు. దీనికి ప్రధాన కారణం పొగ త్రాగడం, బీపీ, షుగర్, రక్తంలో కొలెస్ట్రాల్ వంటివి ప్రధాన భూమికను పోషిస్తాయి అన్న మాట. అంతిమంగా మానవాళి చేయాల్సిన తక్షణ కర్తవ్యం ఏమంటే తమ తమ శరీర బరువును అదుపులో పెట్టుకోవడం, ఎందుకంటే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కన్నా ముందే మేల్కొని తమ శరీరాన్ని ఎలాంటి పరిస్థితుల్లో ఊబకాయం బారిన పడకుండా చూసుకుంటే మంచిది. ●

# పరిశుభ్రత చర్యలే అభివృద్ధికి తొలిమెట్టు

డి జయరాం

స్వచ్ఛ భారత్ వంటి జాతీయ కార్యక్రమాల ద్వారా దేశం బహిరంగ మల విసర్జన రహితస్థితిని సాధించడంలో గణనీయమైన ప్రగతి సాధించింది. అయితే మరుగుదొడ్ల నిర్మాణం వలన కలిగే అపారమైన ప్రయోజనాలను పూర్తిగా అందుకోవాలంటే, నిర్మాణానంతరం ఎదురయ్యే నిర్వహణ, వినియోగ అలవాట్ల సవాళ్లను కూడా అదే స్థాయిలో అర్థం చేసుకోవాలి. పరిశుభ్రత అనేది కేవలం ఒక సౌకర్యం కాదు. ఇది దేశ పౌరుల ఆరోగ్యం, గౌరవం ఆర్థిక అభివృద్ధికి మూల స్తంభం. మరుగుదొడ్ల కల్పన అనేది కేవలం ఒక పౌర సదుపాయంగా కాకుండా బహుముఖ ప్రయోజనాలు అందించే సామాజిక పెట్టుబడిగా చూడాలి. మరుగుదొడ్ల కల్పన వలన కలిగిన అతి ముఖ్యమైన ప్రయోజనం మహిళల భద్రత, గౌరవం మెరుగుపడటం. బహిరంగ మల విసర్జనకు వెళ్లవలసి వచ్చినప్పుడు ముఖ్యంగా చీకటి పడిన తర్వాత, మహిళలు లైంగిక వేధింపులు, ప్రమాదాలు, మానసిక ఆందోళన వంటి సమస్యలను ఎదుర్కొనేవారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లభ్యత వలన, మహిళలు ఈ రకమైన సామాజిక భయం నుండి విముక్తి పొందారు. ఇది మహిళల ఆత్మగౌరవాన్ని పెంచింది. సమాజంలో వారి భద్రతా స్థాయిని బలోపేతం చేసింది. యుక్త వయస్సు బాలికలు సరైన మరుగుదొడ్ల సదుపాయం కారణంగా పాఠశాలలకు హాజరు కావడం పెరిగింది. పరిశుభ్రమైన మరుగుదొడ్ల వినియోగం వలన అతి ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం మెరుగుపడుతుంది. బహిరంగ మల విసర్జన పద్ధతులు నీరు, ఆహారం, నేలను కలుషితం చేస్తాయి. దీని వలన పిల్లలు, వృద్ధులలో డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి తీవ్రమైన అంటువ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. మరుగుదొడ్ల వినియోగం, ఈ వ్యాధులకుకారణమయ్యే వ్యాధి కారకాలు పర్యావరణంలోకి చేరకుండా అడ్డుకుంటుంది. ఈ వ్యాధుల నియంత్రణ వలన అటు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై భారం తగ్గడంతో పాటు, ఇటు పేద కుటుంబాలు చికిత్స కోసం ఖర్చుపెట్టవలసిన ఆదాయ నష్టంతగ్గుతుంది. పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టిస్తుంది. ప్రజలు తరచుగా అనారోగ్యంబారిన పడకుండా ఉన్నప్పుడు, వారి ఉత్పాదకత పెరుగుతుంది. అనారోగ్యంతో సెలవులు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా ఉద్యోగులు, కూలీలు నిరంతరంగా పనిచేయగలుగుతారు. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, పారిశుద్ధం, పరిశుభ్రతలో పెట్టుబడి పెట్టడం వలన ఆరోగ్య ఖర్చులు తగ్గి, జాతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఈ విధంగా, మరుగుదొడ్ల కల్పన దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)కి పరోక్షంగా దోహదం చేస్తుంది. డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక ప్రకారం 2014తో పోలిస్తే 2019లో దేశంలో మూడు లక్షల డయేరియా మరణాలు నివారించబడ్డాయి. ఆరోగ్య ఖర్చులు తగ్గినందున సగటున ఒక కుటుంబం సాలీనా 50,000 రూపాయలు ఆదా చేసింది. భూగర్భ జలాల కాలుష్యం 12.70 రెట్లు తగ్గాయి. ఆగస్టు 2017 లో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఒక స్వతంత్ర సర్వే, మొత్తం జాతీయ గ్రామీణ గృహ పారిశుద్ధ్య కవరేజ్ 62.5 కి,



మరుగుదొడ్ల వినియోగం 91.3కు పెరిగిందని నివేదించింది. గ్రామీణ ప్రాంతాల్లో 99శాతం గృహాలు, 100శాతం మరుగుదొడ్ల వినియోగంతో హరియాణా అగ్రస్థానంలో నిలిచింది. మరుగుదొడ్డి లేని వారిసంఖ్య 55 కోట్ల నుంచి 50 కోట్లకు తగ్గిందని యునిసెఫ్ తెలిపింది. మరుగుదొడ్డిని 96 శాతం మంది ఉపయోగిస్తున్నారని ప్రపంచ బ్యాంకు నివేదించింది. మరుగుదొడ్ల నిర్మాణంలో విజయం సాధించినప్పటికీ ఆ ప్రయోజనాలను పూర్తిగా అందుకోవాలంటే అనేక వ్యవస్థాపరమైన, సామాజిక సవాళ్లను అధిగమించాలి. మరుగుదొడ్ల నిర్మాణానంతరం ఎదురయ్యే అతిపెద్ద సమస్య సరైన నిర్వహణ, నీటి లభ్యత లేకపోవడం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో లేదా నీటికొరత ఉన్న ప్రాంతాలలో, మరుగుదొడ్లు నిర్మించినా, వాటిని శుభ్రపరచడానికి తగినంత నీరు ఉండకపోవడం వలన అవి ఉపయోగించడానికి వీలు లేకుండా పోతున్నాయి. మరుగుదొడ్లు మురికిగా ఉంటే, ప్రజలుతిరిగి బహిరంగ మల విసర్జనకు మొగ్గు చూపుతారు. మురుగునీటి నిర్వహణ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన, ఆ వ్యర్థాలు తిరిగి పర్యావరణంలోకి చేరి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. సాంకేతిక పరిష్కారం కంటే ప్రవర్తనా మార్పు తీసుకురావడం చాలా కష్టం. తరతరాలుగా బహిరంగ మల విసర్జనకు అలవాటు పడిన వర్గాలలో మరుగుదొడ్లను ఉపయోగించడం అనేది ఆమోదయోగ్యం కాని సామాజిక, సాంస్కృతిక అలవాటుగా మారింది. చాలా మంది బహిరంగ మల విసర్జనను 'స్వచ్ఛత'గా భావిస్తారు, ఎందుకంటే మరుగుదొడ్లు 'మురికిని' ఒకే చోట నిల్వ చేస్తాయి. ఈ మానసిక ప్రతిఘటనను అధిగమించడానికి నిరంతర సామాజిక చైతన్యం అవసరం. పట్టణ ప్రాంతాలలో, ముఖ్యంగా రద్దీగా ఉండే మురికివాడల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించడానికి స్థలం లభించకపోవడం ప్రధాన సమస్య. ఇక్కడ సామాజిక మరుగుదొడ్లు అవసరం. కానీ ఈ సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం నాణ్యత, నిర్వహణ లోపాలు కారణంగా అవి తరచుగా అపరిశుభ్రంగా, పనికిరాకుండా పోతున్నాయి. పట్టణ ప్రణాళికలో పారిశుద్ధ్య వ్యవస్థకు తగిన ప్రాధాన్యత లభించకపోవడం వలన, సమస్య మరింత జటిలమవుతోంది. మరుగుదొడ్ల ఉపయోగాలు పూర్తిగా అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వం, సమాజం ప్రజలు కలిసి పనిచేయాలి. ప్రభుత్వం నీటి సంరక్షణ మురుగునీటి శుద్ధిపై దృష్టి సారించాలి. ప్రతి ఇంటి మరుగుదొడ్డిని ఒక చిన్నవ్యర్థ శుద్ధి కేంద్రంతో అనుసంధానం చేసే స్థిరమైన టెక్నాలజీని ప్రోత్సహించాలి. సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ బాధ్యతను పారదర్శకతతో కూడిన స్థానిక మహిళాస్వయం సహాయక బృందాలు లేదా సామాజికసంస్థలకు అప్పగించి, వారికి ఆర్థిక మద్దతు అందించాలి. విద్య, ఆరోగ్య కార్యకర్తల ద్వారా చైతన్యం కలిగించాలి. పాఠశాలల్లో విద్యార్థులకు, ఆశా కార్యకర్తల ద్వారా గ్రామాలలో మహిళలకు పరిశుభ్రత తాలూకా శాస్త్రీయ, ఆర్థిక ప్రయోజనాలపై చైతన్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి. బహిరంగ మల విసర్జన వలన కలిగే ప్రమాదాలు, మరుగుదొడ్లు వాడటం వలన కలిగే సామాజిక, ఆరోగ్య ప్రయోజనాలను స్పష్టంగా వివరించాలి. ప్రవర్తనా మార్పు అనేది ఒక రాత్రిలో జరిగేది కాదు, దీనికి దీర్ఘకాలిక కృషి అవసరం. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా భారతదేశం మరుగుదొడ్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, వినియోగ అలవాట్లు, నిర్వహణ అనే రెండు ముఖ్యమైన సవాళ్లను అధిగమించవలసి ఉంది. పరిశుభ్రతను ఒక సామాజిక బాధ్యతగా భావించి, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు కలిసి పనిచేసినప్పుడే ఈ ప్రయోజనాలు పూర్తి స్థాయిలో సమాజానికి అందుతాయి. ఈ నిరంతర సంకల్పం ద్వారానే భారతదేశం ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన, గౌరవప్రదమైన భవిష్యత్తు వైపు సాగగలదు. పరిశుభ్రతలో విజయం సాధించడంఅనేది దేశ సమగ్రాభివృద్ధికి అనివార్యమైన తొలి మెట్టు. ●

## సజావుగా ఏఎన్‌యు పీజీ, బియిడి పరీక్షలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు18,ప్రభాతవార్త: ఏఎన్‌యులో పరిధిలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబిఏ, ఎంసిఏ, ఎల్‌ఎల్‌బి, బియిడి, ఎంపిఇడి, యంఇడి కోర్సు 3వ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయని పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు తెలిపారు. పీజీ కోర్సుల పరీక్షలు 22 పరీక్షా కేంద్రాలలో, ఎల్‌ఎల్‌బి పరీక్షలు 5 కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య రామినేని శివరాం ప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, తాను కూడా తనిఖీచేసినట్లు వివరించారు. రెక్టార్ ఆర్ట్స్ బ్లాక్‌లో పలు విభాగాలను సందర్శించి విద్యార్థుల హాల్‌టికెట్‌లు పరిశీలించారు. కోఆర్డినేటర్ లా డిపార్ట్‌మెంట్‌లో పరీక్షలు జరుగుతున్న తీరును, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎడ్యుకేషన్, హిస్టరీలతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచార్య సుబ్బారావు మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న విభాగాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. బిఇడికి 5800మంది, ఎంయిడికి 150మంది, లా కోర్సులకు 700మంది, స్పెషల్ బియిడి కి 30మంది, పీజీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కోర్సులకు 3675మంది పరీక్షలకు రాస్తున్నట్లు తెలిపారు.

**అసౌకర్యంపై వివరణ:** మంగళవారం ప్రారంభమైన పరీక్షల్లో కొన్ని కోర్సులకు చేతివ్రాతతో వచ్చిన ప్రశ్నాపత్రాలు ఇచ్చారని ఆచార్య సుబ్బారావు తెలిపారు. అలా వచ్చిన ప్రశ్నాపత్రాలద్వారా విద్యార్థులకు ఎటువంటి నష్టం జరుగదన్నారు. బియిడి, ఎంయిడి, ఎల్‌ఎల్‌బి, పీజీ కోర్సుల పరీక్షలకు ప్రశ్నాపత్రాలు వేర్వేరు యూనివర్సిటీల ప్రొఫెసర్‌లు రూపొందించినట్లు వివరించారు. ఒకేసారి ఎక్కువ కోర్సుల పరీక్షలు నిర్వహిస్తుండటం వల్ల ఇటువంటి అలా జరిగిఉండవచ్చని, ఇకపై అటువంటి పొరపాట్లు జరగకుండ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎల్‌ఎల్‌బి రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల**

వర్సిటీ పరిధిలో ఏప్రిల్‌లో జరిగిన ఎల్‌ఎల్‌బి కోర్సు 6, 10వ సెమిస్టర్‌ల పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు మంగళవారం విడుదల చేశారు.



## కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డి ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు18,ప్రభాతవార్త: వర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసినందుకు యండ్రపాటి రవీంద్రబాబుకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. డాక్టర్ ఓ.నాగరాజు పర్యవేక్షణలో అడాప్టివ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ వర్క్‌ఫ్లో ఆప్టిమైజేషన్ ఇన్ బిగ్ డాటా సిస్టమ్స్ యూజింగ్ ఇంటిగ్రేటెడ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ అనే అంశంపై రవీంద్రబాబు పరిశోధన చేశారు. ఈమేరకు విభాగం అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

## బిసి ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు18,ప్రభాతవార్త: వర్సిటీలో విధులు నిర్వహిస్తున్న బిసి ఉద్యోగులు ఐక్యంగా ముందుకుసాగాలని రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్



ఆచార్య కె.వీరయ్య, నూటా ప్రధాన కార్యదర్శి ఆచార్య యం.త్రిమూర్తిరావులు సూచించారు. బిసి అధ్యాపక, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనసమారాధన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆచార్య త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగుల అభ్యున్నతికి ప్రతీ ఒక్కరం తోడ్పాటునందించాలని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో బిసిల్లో సోదరభావం పెరుగుతుందన్నారు. బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు, కార్యవర్గ సభ్యులు రమణయ్య, క్రాంతి కుమార్, శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, నాగమల్లేశ్వరరావులు మాట్లాడుతూ బిసి ఉద్యోగుల ఐక్యత ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా బిసి సంక్షేమసంఘం తరుపున అండగా నిలుస్తామన్నారు. దేశంలో ఉన్న బిసిలంతా కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ధనలక్ష్మీ, ఆచార్య మాధవి, ఆచార్య రవికుమార్, ఆచార్య నాగరాజు, ఆచార్య తులసీదాసు, ఆచార్య పూర్ణచంద్రరావు, ఆచార్య దివ్య తేజోమూర్తి, వర్సిటీ బిసి ఉద్యోగ సంఘం నాయకులు సాంబశివరావు, సాయిరాం, శ్రీనివాసరావు, వికాస అధ్యక్షుడు నీలపు ప్రసాద్, విద్యాసాగర్, శాంతిశ్రీ, పద్మావతి, సూర్యకామేశ్వరి, డిఇఇ వెంకటేశ్వర్లు, రెడ్డి ప్రకాష్, కాశయ్య, భానుప్రసాద్, డా.కోటీయాదవ్, జగదీశ్వరరావు, ఉపమామహేశ్వరరావు, పద్మావతి, షకీలా భేగం, నీలకంఠేశ్వరరావు, ఢిల్లీశ్వరరావు, ప్రసాద్, పరిశోధకులు పాల్గొన్నారు.

**నేడు నూటా ఆధ్వర్యంలో....** నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (నూటా) ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనసమారాధన నిర్వహిస్తున్నట్లు నూటా అధ్యక్షుడు ఆచార్య పి.బ్రహ్మాజీరావు, ప్రధాన కార్యదర్శి ఆచార్య యం.త్రిమూర్తిరావులు తెలిపారు. వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఏడాది స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డులు పొందిన అధ్యాపకులకు సన్మానం చేయనున్నట్లు వివరించారు.

## పద్య నాటకోత్సవాలు -- పురస్కారాలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 18,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శ్రీ సర్వేశ్వర నాట్యమండలి,విజయవాడ వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీకృష్ణ రాయభారం పద్యనాటకం,గీత బంధు గోలి లక్ష్మయ్య (సిఐడి డీఎస్పీ) కి ఆధ్యాత్మిక పురస్కార ప్రధానం శుక్రవారం సాయంత్రం సత్యహరిశ్చంద్ర పద్యనాటకం జి.మల్లికార్జునరావుకు రంగస్థల పురస్కార ప్రధానం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు టి.రాజబాబు తెలిపారు.పలువురు ప్రముఖ కళాకారులు,పురప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి


తుళ్ళూరు,నవంబర్ 18,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని తుళ్ళూరు శాఖా గ్రంధాలయాధికారి పి.భాగ్యలత అన్నారు.58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు పర్యావరణపై వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలు



నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంధాలయ శాఖ కార్యదర్శి వి.సుబ్బరత్నమయ్య గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.గ్రంధాలయ వారోత్సవాల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి.శుభాకర్ మాట్లాడుతూ గ్రంధాలయాభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇందుకు అభివృద్ధి కమిటీ సహకారం అందజేస్తుందన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయిబాబా రథోత్సవం

గుంటూరు విద్య ప్రభాతవార్త: ఓమ్ శ్రీ సాయి రామ్ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష జన్మ దినోత్సవ వేడుకల లో భాగం గా మంగళ వారం శ్రీ సత్య సాయి శాంతి సుధ మందిరం నుండి రథోత్సవం గుంటూరు పుర వీధుల లో చిన్నారుల కోలాటం , భజన , సత్య సాయి బాబా వారి నామం తో కోలాహలం గా, కన్నుల పండుగా ఎంతో రమణీయం గా జరిగినది. ఈ రథోత్సవ కార్యక్రమం ను మంచెల పూడి సాంబశివ రావు ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి



విద్యా నికేతన్ ,శ్రీ సత్య సాయి ఐడియల్ ,శ్రీ సత్య సాయి విద్యా విహార్, సాయి బొమ్మిడాల నగర్ ,శ్రీ సత్య సాయి విద్యా విహార్ జడ్పీ కాంపౌండ్ స్కూల్స్ నుంచి 500 మంది చిన్నారులు , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో సత్య సాయి ఎడ్యుకేషన్ అండ్ సర్వీస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. పి. ఎల్ నరసింహా రావు , సత్య సాయి సేవా సమితి కన్వీనర్ శ్రీ రామ కృష్ణ , సభ్యులు శ్రీ సత్య నారాయణ , మహంకాళి శ్రీనివాస్ . స్కూల్ ప్రిన్సిపల్స్ లీలావతి , కిశోర్ , నాగేంద్ర బాబు మరియు సీతా మహా లక్ష్మీ మ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..


## ఆర్.వి.ఆర్.జెసి విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు

గుంటూరు విద్య, ప్రభాతవార్త: ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో 41 మంది బాలికలు ఎంపికై, సిస్టం ఇంజనీర్ హోదాలో 4 లక్షల రూపాయల ప్యాకేజీతో నియమింపబడటం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో



తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు. ప్రతి సంవత్సరం దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలు కళాశాలను సందర్శించి, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం తమ కళాశాల యొక్క విద్యా ప్రమాణాలకు, విద్యార్థుల నైపుణ్యాలకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ , కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విజయవాడ వార్త



## డిజిటల్ అరెస్ట్ అనేది లేనే లేదు : పోలీసు అధికారులు

### సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 18,ప్రభాతవార్త: డిజిటల్ అరెస్ట్ అనేది లేనే లేదని,ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, ఎన్టీఆర్ జిల్లా పోలీసులు బ్యాంకు సిబ్బంది,ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సిపి రాజశేఖరబాబు అధ్వర్యంలో నగరంలోని అన్ని బ్యాంకుల్లో విస్తృతంగా



సైబర్ సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలో ఉన్న 227 బ్యాంకుల్లో పోలీసు అధికారులు,సైబర్ చట్టాలపై శిక్షణ పొందిన సిబ్బంది బ్యాంకు సిబ్బంది,ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది లేదని,వీడియోకాల్స్ ద్వారా వచ్చే బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. సిబిఐ,పోలీస్,కస్టమ్స్ ఈడీ,జడ్జిలు వీడియోకాల్స్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయరని తెలిపారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే,అసైన్డ్ పెట్టుబడులు,మోసాలపై కూడా ప్రశ్నలు అప్రత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఫేస్‌బుక్,టెలిగ్రాం,వాట్సాప్,ఇన్‌స్టా వంటి సోషల్ మీడియా ఫ్లాట్‌ఫాంలలో వచ్చే పెట్టుబడి ప్రకటనలు నమ్మకూడదని,సరైన డిమ్యాట్ అకౌంట్ లేకుండా పెట్టుబడులు పెట్టొద్దని అవగాహన కల్పించారు.

## వీధి కుక్కలు ప్రాంగణంలోకి రాకుండా చర్యలు తీసుకోమని పలు సంస్థలకు నోటీసులు జారీ

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 18,ప్రభాతవార్త: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు విద్యాసంస్థలు ఆస్పత్రులు,క్రీడా సముదాయాలు,బస్టాండ్‌లు,డిపోలు,(ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్‌సతో సహా),రైల్వే స్టేషన్‌లకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం వీధి కుక్కల్ని ఆ ప్రాంగణం లోకి రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు మాట్లాడుతూ సుప్రీంకోరుట ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న విద్యాసంస్థలు,ఆస్పత్రులు,క్రీడా సముదాయాలు, బస్టాండ్‌లు,డిపోలు(ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్స్‌తో సహా) రైల్వే స్టేషన్‌లకు తమ ప్రాంగణాలకు ఎటువంటి వీధి కుక్కలు రావడానికి వీలు లేకుండా కంచె ఏర్పాటు చేసుకోవాలని,వీధి కుక్కలు లోపలకు ప్రవేశించకుండా వారే భాధ్యత వహించాలని, అచట ఎటువంటి ఆహార పదార్థాలు విచ్చలవిడిగా వేయకుండా విజయవాడ నగరపాలక సంస్థ వారు వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 61 ఆహార కేంద్రాల్లోనే ఆహారం పెట్టాలన్నారు. ఎవరి సంస్థకు వారు ఈ అంశాల నిమిత్తం ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించుకొని,ఆ నోడల్ ఆఫీసర్ భాధ్యత వహించాలని ఇచ్చిన సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటించాలని, నోడల్ ఆఫీసర్ వివరాలకు విజయవాడ నగరపాలక సంస్థ వారికి తెలియపర్చాలని ఈ నోటీసులు అందిన 10 రోజుల్లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలుపబడిన ఏర్పాట్లన్నీ ఆయా సంస్థల వారే చేసుకోవాలలని,విజయవాడ నగరపాలక సంస్థ వారు నోటీసులు జారీ చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమిరెడ్డి,ప్రజా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించిన నిందితురాలికి పదేళ్ల జైలు

విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త: మైనరు బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించిన సింగ్‌నగరుకు చెందిన షేక్ జమాల్ బీపై నేరం రుజువుకావడంతో ఆమెకు పదేళ్ళ జైలు శిక్షతో పాటు రూ.23వేల జరిమానాను విధిస్తూ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవాని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఫిర్యాది ఆమె తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు. పెద్ద అక్కకు వివాహం అయ్యింది. ఫిర్యాది చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో అమ్మమ్మ వద్ద ఇద్దరు అక్కా చెల్లెల్లు పెరిగారు. కొద్ది రోజుల తర్వాత అమ్మమ్మ పెంచలేనని అనడంతో ఫిర్యాది తన చెల్లితో కలిసి ఆటోనగర్‌లోని ఒక ఇంటిలో ఉన్నారు. ఈ క్రమంలో 2016 సంవత్సరంలో అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన షేక్ జమాల్ బీ అనే మహిళ,ఆమె భర్త అయిన కమల్ భాషాలు పరిచయం చేసుకున్నారు. వీరి వివరాలు తెలుసుకొని తమ ఇంటిలో ఉండమని,జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పి తీసుకెళ్ళారు. కొన్ని బాగానే చూసుకున్న వారు అనంతరం వారిద్దరిని బలవంతంగా వ్యభిచారం చేయించారని, ఈ క్రమంలో తప్పించుకోడానికి ప్రయత్నించగా పట్టుకొని కొట్టి ఇంటికి తాళం వేసి బంధించారని,ఫిర్యాది చెల్లిని కమల్ భాషా హైద్రాబాదు తీసుకెళ్ళి అక్కడ ఒక రూంలో బంధించి వ్యభిచారం చేయించినట్లు పారిపోవడానికి యత్నిస్తే ఆమె చెల్లిని చంపేస్తామని బెదిరించారని,ఈ నేపథ్యంలో 2017 అక్టోబరు 14న తప్పించుకుని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ నందు సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి షేక్ జమాల్‌బీ, ఆమె భర్త షేక్ కమల్ భాషాలను అరెస్ట్ చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు.నిందితులు బెయిలుపై బయటకు వచ్చిన అనంతరం కేసులో నిందితుడైన కమల్ భాషా మృతిచెందాడు. ప్రాసిక్యూషన్ తరపున 17 మంది సాక్షులను అప్పటి నార్త్ ఎసిపి కె.శ్రావణి,సిఎంఎస్ సిఐ జగదీశ్వరరావు,సింగ్ నగర్ సిఐ బి.వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టగా స్పెషల్ ఎపిపి గడ్డం రాజేశ్వరరావు విచారించారు. విచారణ అనంతరం ప్రధాన నిందితురాలైన షేక్ జమాల్‌బీపై నేరం రుజువుకావడంతో ఆమెకు 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.23వేల జరిమానాను విధిస్తూ,భాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2.5 లక్షల చొప్పున మొత్తం రూ.5లక్షలు నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్‌సెల్ అథారిటీ వారిని ఆదేశిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## బ్యాంకు ఉద్యోగులకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



తిరువూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం అన్ని బ్యాంకుల్లో సైబర్ అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఆ క్రమంలో బ్యాంకు ఉద్యోగులకు డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు మరియు ఇతర సైబర్ నేరాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. సంబంధిత సమాచారంతో కూడిన పాంప్లెట్లు కూడా పంపిణీ చేసి ఉద్యోగులకు చదివించారు.ఈ అవగాహన కార్యక్రమం తిరువూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. అలాగే 1930 సైబర్ హెల్ప్‌లైన్ గురించి కూడా ఉద్యోగులకు తెలియజేయబడింది.

## గ్రామీణ పాఠశాలలకు సహాయ సామగ్రి కలెక్టర్‌కు అందజేత

విజయవాడ, నవంబర్ 18, ప్రభాతవార్త :2025-26 ఆర్థిక సంవత్సరానికి తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ పాఠశాల లకు అవసరమైన తరగతి గది మౌలిక సదుపాయాలు, అభ్యాస సహాయ సామగ్రిని అందజేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ (డిసి) ఎ. తమీమ్ అన్సారియ, జిల్లా విద్యా అధికారి (డిఇఒ) సి వి రేణుక, టికెఎం సిఎస్



ఆర్ డివిజన్ సభ్యుల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఎస్ఆర్ నిధులను అప్పగించారు. టీకేఎం ప్రయత్నాలను జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియ ఈ సందర్భంగా అభినందించారు. టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్పొరేట్ వ్యవహారాలు, పాలన విభాగం హెడ్ విక్రమ్ గులాటి మాట్లాడుతూ ఈ చొరవ లో భాగంగా, గుంటూరు జిల్లాలోని మంగళగిరి తాలూకాలోని 13 ప్రభుత్వ పాఠశాలలకు టీకేఎం మద్దతును అందించిందన్నారు. దీని వలన 3,600 మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొందారన్నారు.

## విద్యార్థులకు హోండా ఇంటరాక్టివ్ సెషన్



విజయవాడ, నవంబర్ 18, ప్రభాతవార్త :రోడ్డు భద్రతా అవగాహనను పెంపొందించడానికి, హోండా మోటార్‌సైకిల్ స్కూటర్ ఇండియా, దాని కిడ్స్ కార్నివాల్ కార్యకలాపాల్లో భాగంగా, విజయవాడ సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో రేవేంద్రపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది.

## గ్రామీణంలో బీమా కవరేజ్ ను బలోపేతం చేసేందుకు బీమా గ్రామ్ ఏపిఐ కృషి

విజయవాడ, నవంబర్ 18, ప్రభాతవార్త : బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) గ్రామీణ బీమా యొక్క ముఖచిత్రాన్ని మార్చివేయడానికి గాను బీమా గ్రామ్ ఏపిఐ ఒక విప్లవాత్మక మార్పుగా నిలుస్తోందని బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ప్రతినిధులు తెలిపారు. బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డిఏఐ ) ఆవిష్కరించిన బీమా గ్రామ్ ఏపిఐ, గ్రామీణ భారతదేశంలో బీమా కవరేజ్ డేటాను క్రమబద్ధీకరించడానికి మార్గదర్శకమైన డిజిటల్ చొరవ కార్యక్రమమన్నారు.

## దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్ ను ఆవిష్కరించిన బెంగళూరు విద్యార్థి

గుంటూరు విద్య, ప్రభాతవార్త: : బెంగళూరుకు చెందిన 19 ఏళ్ల తుషార్ షా, దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్ ను ఆవిష్కరించాడు. స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండవ సంవత్సరం చదువుతున్న ఈ ఇంజనీరింగ్ విద్యార్థి, ఒక గాడ్జెట్‌ను మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత, ఆవిష్కరణ కలయికను ప్రతిబింబించే పరిష్కారాన్ని అందించాడు. అతని ఆవిష్కరణ, పెర్సీవియా దృష్టి లోపం ఉన్నవారికి సహజమైన గ్లాసెస్ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 జాతీయ విజేతలలో అతనికి స్థానం సంపాదించింది. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో సంస్థ యొక్క ప్రధాన విద్యా కార్యక్రమం. ఇది యువ ఆవిష్కర్తలను వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుంది.

## పేకాటరాయుళ్ల అరెస్టు

అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త: మండలం లోని మండేపూడి గ్రామంలో పేకాట రాయులపై ఎస్సై వారి సిబ్బందితో పేకాట రాయుళ్లపై రైడ్ నిర్వహించారు. 4 గురు వ్యక్తులను, 15750/ రూపాయల డబ్బు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అమీర్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో



ఎవరైనా అసాంఘీక కారక్రమాలకు, బెట్టింగ్లకు, పేకాటలు నిర్వహించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సూచనలతో గ్రామాల్లో రైడ్ లు నిర్వహిస్తున్నామన్నారు.

## బాలల హక్కులపై అవగాహన సదస్సు

అమరావతి, నవంబర్ 18 ప్రభాతవార్త: గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జూపూడి గ్రామపంచాయతీలో బాలల హక్కులపై మహిళలకి తల్లిదండ్రులకు పంచాయతీ పెద్దలకుఅవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత విమల వహించారు ముఖ్యఅతిథిగా సమస్త సిబ్బంది దిలీప్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 1989లో బాలలకు నాలుగు ముఖ్యమైన హక్కులు కల్పించిందన్నారు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు భాగస్వామ్య హక్కు, ఈ నాలుగు హక్కులు ముఖ్యమైన అన్నారు . 18 సంవత్సరాల లోపు వారందరూ బాలలే అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని క్రమం తప్పకుండా బడికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది త్రివేణి మాట్లాడుతూ మన గ్రామంలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎక్కడైనా పిల్లలు బాల కార్మికులుగా పనిచేసిన, బాల్యవివాహాలు జరిగిన 10 98 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మహిళా సంఘాలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే మోజన్లు, ఇమామ్‌ల ఆత్మగౌరవం

గుంటూరు వెస్ట్ నవంబర్ 17 ప్రభాతవార్త : మోజన్లు, ఇమామ్ ల ఆత్మ గౌరవాన్ని కాపాడింది కూటమి ప్రభుత్వమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో నియోజకవర్గంలోని మోజన్లు, ఇమామ్ లతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. తొలుత ఈ ఏడాదికి మోజన్లు, ఇమామ్ ల గౌరవ వేతనం రూ.90 కోట్లు అందించినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లడుతూ గత జగన్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు



తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. మోజన్లు, ఇమామ్ లకు అందించాల్సిన గౌరవ వేతనానికి కూడా కొర్రీ పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వంలో ఇవ్వాల్సిన గౌరవ వేతనాన్ని కూడా అందించామని తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముస్లిం మహిళల ఆర్థిక స్వావలంబనకు విరివిగా సబ్సిడీపై రుణాలందిస్తున్నామని తెలిపారు. ఉపాధి శిక్షణతోపాటు స్కిల్ కమ్యూనికేషన్స్ ద్వారా జీవనోపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

## సూఫీ సేవా సదన్ ట్రస్ట్ సేవలు పేదలకు ఆపన్న హస్తం.. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్


ఎ కొండూరు, నవంబర్ 18, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తిరువూరు నియోజకవర్గ తిరువూరు టౌన్ టిడిపి పరిశీలకుడు ఎస్ఎం ఫైజాన్ నెలకొల్పిన సూఫీ సేవా సదన్ నూతన కార్యాలయాన్ని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)



సందర్శించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సూఫీ సేవాసదన్ చైర్మన్ ఎస్ఎం ఫైజాన్ కుల మత వర్గ విచక్షణ లేకుండా పేద ప్రజలకు అనేక విధాలుగా సేవలందిస్తూ గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపన్నహస్తం అందించడం ఫైజాన్ సేవాభావానికి నిదర్శనమని భవిష్యత్తులో మరిన్ని సేవలందించాలని ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకుని తమకున్న దానిలో పేదలకు సహాయ పడటం ద్వార మానవసేవే మాధవ సేవ అన్న మదర్ థెరిస్సా ఆశయానికి అనుగుణంగా ఫైజాన్ ఏర్పాటు చేసిన సూఫీ సేవా సదన్ ట్రస్ట్ గత 20 ఏళ్లుగా దూసుకెళ్లడం సంతోషకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఫైజాన్ సేవలను సేవా దృక్పధాన్ని కొనియాడారు. ఇంకా ఎమ్మెల్యే తాతయ్య వెంట కొనకళ్ల స్టీల్స్ సంస్థ అధినేత కొనకళ్ల దామోదర్ గుప్తా సురేష్, లలిత డిస్ట్రిబ్యూటర్ అమీర్ బాష, ఎస్‌కె అల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైజాన్ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)ను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి సూఫీ సేవాసదన్ ట్రస్ట్ మెమోంటో అందచేశారు. ఎస్ఎం యజ్దాని సూఫీ సేవా సదన్ నిర్వాహకులు ఎస్ఎం సల్మాన్ విజిత్‌బాబు పాల్గొన్నారు.

## సౌదీలో ఉమ్రాహజ్ యాత్రీకుల సజీవదహనం పట్ల ముస్లీం మతపెద్దల తీవ్ర దిగ్భ్రాంతి

ఎ కొండూరు, నవంబర్ 18, ప్రభాతవార్త : సౌదీ అరేబియాలోని మక్కా ఉమ్రా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నుండి వెళ్లిన హజ్ యాత్రీకులు ఘోరరోడ్డు ప్రమాదంలో బస్సు దగ్ధం ప్రమాదంలో సజీవదహనం చెందడం ఎంతో బాధాకరమని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని ముస్లీం సోదరులు యువత పలువురు ఇమామ్‌లు మౌజన్‌లు మత



పెద్దలు ఎండి బషీర్ డాక్టర్ అలీ తదితరులతో పాటు సూఫీ సేవాసదన్ ట్రస్ట్ చైర్మన్ ఫైజాన్, సల్మాన్ సోదరులు వ్యక్తం చేస్తారు. హజ్‌యాత్రలో మక్కా మదీనాలో మృతి చెందడం వారు అమరులు అని వారికి దేవుడు అల్లా అమరత్వం షహీదీ మర్తబా ప్రసాదించాలని బషీర్, డాక్టర్ అలీ తదితర ముస్లీం మతపెద్దలు వారి పవిత్రాత్మలకు ప్రత్యేక దువా (వేడుకోలు) జరిపి వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియా ప్రభుత్వం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని అలాగే తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కరికి రూ.5లక్షల పరిహారం అందించడం హర్షించదగ్గ విషయమని టిఎస్ సిఎం రేవంత్‌రెడ్డికి ముస్లీం మతపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## కోటి దీపోత్సవం ధార్మికతకు దైవచింతనకు మార్గం.. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

ఎ కొండూరు, నవంబర్ 18, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు



మండలం రామచంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ గడ్డి సత్యనారాయణ రెడ్డి తనయుడు తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవం కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ డైరెక్టర్ వాసం మునియ్య తెదేపా శ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



## ఎస్ఎస్ఎన్ కళాశాలలో పుస్తక ప్రదర్శన

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుధీర్ మంగళవారం తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.



పుస్తక ప్రదర్శనను కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్, సెక్రటరీ కరెస్పాండంట్ మరియు మాజీ మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ప్రారంభించారు. జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పై ఫోటో ప్రదర్శన, ప్రపంచంలో ప్రముఖ శాస్త్రవేత్తల ఫోటోలు, 70 వేలకు పైగా ప్రామాణిక గ్రంథాలు, 50 కి పైగా జర్నల్స్ తో పాటు అన్ని ప్రామాణిక ప్రచురణ సంస్థల డిక్షనరీలు, ఎన్సైక్లోపిడియాలు వంటి రిఫరెన్స్ పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు . ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి తమ కళాశాల గ్రంథాలయం ఉత్తమ గ్రంథాలయంగా అవార్డ్ పొందటం జరిగిందని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. కళాశాల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్ నెల రోజులపాటు అందరికి అందుబాటులో ఉంటుందన్నా రు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఎగ్జిబిషన్ ను సందర్శించవచ్చునని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్రుత్వ, క్విజ్ పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటి సభ్యులు ఊటుకూరి వెంకట అప్పారావు, కమిటి సభ్యులు కూనిశెట్టి లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస సాయి, లైబ్రేరియన్ పోతిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పి.ఎన్.వి.డి. మహేష్, ఎం. అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవల నిధుల వినియోగంపై కలెక్టర్ సమీక్ష



నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన ఎన్టీఆర్ వైద్య సేవ నిధుల వినియోగంపై సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ తో పాటు నరసరావుపేట, సత్తెనపల్లి మరియు చిలకలూరిపేట లోని ఏరియా ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ లు, జిల్లా డి.సి.హెచ్.ఎస్ ప్రసూన హాజరయ్యారు. కలెక్టర్ పలు అంశాల పై చర్చ నిర్వహించి వివరాలు తీసుకున్నారు . ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టులో సౌకర్యాలు, నిధుల ఉత్పత్తిని సమీక్షి ంచారు. ఎటువంటి జాప్యాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టుకు సంబంధించిన అన్ని బకాయిలు, క్లెయిమ్ లను పదిహేను రోజుల లోగా పూర్తి చేసి, దానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు విభాగంలో డీ.ఈ.వో ల కొరత ఉన్న ఖాళీలను నియామకాల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారు. నరసరావుపేట, సత్తెనపల్లి, చిలకలూరిపేట లోని ఏరియా ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ లను ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ పై నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు విభాగంలో డి. ఈ.ఓ లకు ఎఫ్.ఆర్.ఎస్ అమలు చేయాలని కలెక్టర్ కృత్తికా శుక్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు

## గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త: ఉప్పలపాడు శాఖా గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమం లో గ్రామ హైస్కూల్ ఉపాధ్యాయులు మధుకుమార్ , కృష్ణ ల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి .వారు మాట్లాడుతూ చినిగిన చొక్కా తొడుకున్న పరవాలేదు కానీ మంచి పుస్తకం మాత్రం చదవాలని తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు వాటిని ఉపయోగించుకొని వేల మంది ఉన్నత స్థాయికి వెళ్లరని తెలిపారు. గ్రంథాలయ అధికారి కె.వెంకట్రావు, గ్రామ పెద్దలు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## నరసరావుపేట రంగస్థలి సర్వసభ్య సమావేశం

రొంపిచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్త:నరసరావుపేట రంగస్థలి 46వ వార్షికోత్సవ నిర్వహణకు సంబంధించి మంగళవారం సభ్యులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో 25వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 27,28, మార్చి 1న మూడు రోజులు జరిపేందుకు సభ్యులు చర్చించారు. గత 45 సంవత్సరాలుగా రంగస్థలిని ప్రోత్సహిస్తున్న దాతలు, ప్రేక్షకులు ఈ వార్షికోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలన్నారు. ప్రముఖులతోపాటు అందరి సహకారాన్ని కోరుతున్నామని తెలియజేశారు. సమావేశంలో అధ్యక్ష,కార్యదర్శులు షేక్ సుభాని నల్లపాటి బోస్ కోశాధికారి సూరిబాబు, గౌరవాధ్యక్షులు కిలారి వెంకట్రావు పాల్గొన్నారు. వారితోపాటు ఉపాధ్యక్షులు మస్తాన్ రావు, ప్రసన్నకుమార్,ఏ.ఏ మధు కుమార్, శ్రీనివాస్,పాషా, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ కపిలవాయి విజయ్ కుమార్ సభ్యులు మాట్లాడుతూ తమ అభిప్రాయాలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కు ఎంఆర్‌పిఎస్ వినతి

నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త : ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడి చేయటాన్ని ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతరాల మీరయ్య ఖండించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతి పత్రం అందజేశారు. దాడి చేసిన వారిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమైండ్ పంపాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీకి వినతి పత్రాలు అందజేశామని నాయకులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు దాడికి సంబంధించి కచ్చితంగా చర్యలు తీసుకునేందుకు ప్రకాశం జిల్లా అధికారులకు సమాచారం అందిస్తామన్నారు. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మీరయ్య తో పాటు సంఘం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంఘం చెదిరిపోకుండా శాశ్వతంగా నిలబడాలంటూ పాఠశాల ఆవరణలో సువార్త వాక్య పరిచయం, ప్రత్యేక ప్రార్థనలు

యద్దపాడు, నవంబర్ 18, ప్రభాతవార్త : యద్దపాడు లూథరన్ హైస్కూల్‌పై జరుగుతున్న వివాదం నేపథ్యంలో మంగళవారం స్కూల్ ఆవరణలో ఏఈఎల్సీ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించి స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ చర్యలను తీవ్రంగా తప్పుబట్టారు. మనబడి మనకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఏఈఎల్సీ వెస్ట్ గుంటూరు సినాడ్ పరిధిలోని లూథరన్ సంఘాల పాస్టర్లు, సంఘపెద్దలు, సంఘస్తులు యద్దపాడు లూథరన్ హైస్కూల్‌ను సందర్శించారు. సంఘం



చెదిరిపోకుండా శాశ్వతంగా నిలబడాలంటూ పాఠశాల ఆవరణలో సువార్త వాక్య పరిచయం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి ఏఈఎల్సీ కార్యనిర్వాహణ అధికారి జేసు రత్నకుమార్ సుదీర్ఘంగా ఉపన్యసించారు. తదుపరి లూథరన్ హైస్కూల్ అభివృద్ధి కార్యనిర్వాహణ ప్రతినిధి నీలం శామ్యూల్ మోజెస్ మాట్లాడారు. ముందుగా బైబిల్ వాక్యోపదేశం చేసి ప్రార్థనలు నిర్వహించారు. తదుపరి వివరిస్తూ పూర్వపు సంఘం ప్రతినిధుల మధ్య వివాదాల కారణంగానే సంఘానికి ఇలాంటి విపత్కర పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. సంఘానికి చెందిన 190పాఠశాలలు ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని, ప్రస్తుతం మిగిలిన 24లూథరన్ విద్యాసంస్థల్లో మూతపడనివ్వమని తేల్చిచెప్పారు. దశాబ్దాలుగా ఏఈఎల్సీ దేవాలయాలు, విద్య, వైద్యాలయాల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు న్యాయవిభాగం గురించి గుర్తెరిగిన వారిని పరిధిదాటి ప్రవర్తిస్తున్నారంటూ యద్దపాడు స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ ఆరోపణ చేయడం తగదన్నారు. ఇతరులు ఇచ్చిన ఆస్తులకు తాళం వేయడం మీ హక్కు కాదు, అక్రమ ప్రవేశాలను సహించమని హెచ్చరించారు. పాఠశాల విద్యా సంవత్సరం మధ్యలో యాజమాన్యం బాధ్యతలు తాము స్వీకరించడంతో అడ్మిషన్ల అడ్డంకులకు గురయ్యామని, అయినప్పటికీ ప్రకటనల ద్వారా విద్యార్థులను చేర్చే ప్రయత్నంలో కమిటీ అడ్డంకులు సృష్టించిందన్నారు. అభివృద్ధి పేరుతో మా పాఠశాల పక్కనే జడ్పీ స్కూల్ ఎలా నిర్మించడానికి అనుమతి ఇచ్చారన్నారు. ఈ విషయం తెలిసి ఏఈఎల్సీ వెంటనే స్పందించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిందన్నారు. జెడ్పీ హైస్కూల్ అడ్డుకునే ప్రయత్నం చేసిందన్నారు. ఆదేవిధంగా లూథరన్ హైస్కూల్ అభివృద్ధి నిమిత్తం ఏఈఎల్సీకు చెందిన 12 ఎకరాల ఎండోమెంట్ భూమిని స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులే లీజుకు తీసుకోవడం దారుణమని వారు విమర్శించారు. ఇది లూథరన్ ఆస్తులని, ఒకవేళ అభివృద్ధి కమిటీ లేదా ఇతరులకు హక్కు ఉందని భావిస్తే కోర్టుకు వెళ్లి తేల్చుకోండి అని, దానం ఇచ్చిన ఆస్తిని తిరిగి ఎవరూ అడగలేరు అని స్పష్టం చేశారు. లూథరన్ హైస్కూల్ నిర్వాహణ బాధ్యత మాత్రమే ఇచ్చినట్లుగా చెప్పడం అసత్యమని, 70ఏళ్లుగా పాఠశాలను నిర్వహిస్తోందన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇన్నేళ్లు ఇక్కడ విద్యాసంస్థను నడిపిన వారికి హక్కులు, బాధ్యతలు ఉండవా అంటూ ప్రశ్నించారు. సంఘస్తులు అందరూ సమావేశంలో ప్రార్థనల ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశానికి వెస్ట్ గుంటూరు సినాడ్ పరిధిలోని 70మంది దైవ సేవకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

**..కొసమెరుపు :** పాఠశాల మూసివేతకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఉపాధ్యాయులు బదిలీకావాలని ఆదేశాలు ఇచ్చిందని, దానిపై ఏటువంటి స్పందన లేదు. కానీ పాఠశాల జరుగుతుందని అంటూనే పాఠశాల ఆవరణలో కార్యక్రమాలు నిర్వహించడం, ప్రార్థనలు పట్టుకోవడం విద్యాలయాలలో ఇది ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా గ్రామంలో పోలీసులు 144సెక్షన్ అమలులో ఉందని చెప్పటం మరో ప్రశ్న. వీరు భారీగా తరలి వచ్చికార్యక్రమాలు జరపటంపై పలువురు చర్చించుకుంటున్నారు.

## ఏఎం.రెడ్డి కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం



రొంపిచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్త :: మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎం. రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో సోమవారం నూతనంగా బి ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులకు అర్హత పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పట్టుదలతో వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలోని మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి భార్గవ్ భూషణ్ రావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

నరసరావుపేట,నవంబరు18 ప్రభాతవార్త : స్థానిక పల్నాడు రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం 8,9,10, తరగతి విద్యార్థులను క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ శాఖ అధికారి ఎడ్లపాటి రాధ మాట్లాడుతూ సాధారణంగా ప్రతి మనిషి జీవితంలో సందేహాలు వస్తూవుంటాయని వాటిని తీర్చుకోవడం కోసం గ్రంథాలయాలకు వెళ్ళితే వారి సందేహాలకు సమాధానాలు దొరుకుతాయన్నారు. ప్రతి మనిషి తన సొంత గ్రంథాలయాన్ని కలిగి ఉండాలన్నారు.ఐన్ స్టీన్ వంటి మహా శాస్త్రవేత్త తనకు ఈ ప్రపంచంలో గ్రంథాలయం ఒక్కటి చాలని, అందులోనే తనకు స్వర్గం కనిపిస్తుందని అన్నారని తెలిపారు. ఈ పోటీలకు పట్టణ లోని వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.

## రూ.85 లక్షలతో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీకు వెళ్లే ప్రధాన రహదారికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.అరవింద బాబు



మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జగనన్న కాలనీ వాసుల కోరికను నెరవేరుస్తూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. 850 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ తారు రోడ్డుతో పాటు, 2026 మార్చి నాటికి కాలనీలో సైడ్ కాలువలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల నిర్మాణం కూడా పూర్తవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు



నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త :: స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. తమ కళాశాలలో ఈనెల 14 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు మరియు సోషల్ మీడియా వలన లాభ నష్టాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. ఈ పోటీలలో అలేఖ్య (బిఎస్సి), పి. నాగజ్యోతి (బికాం), ఎం. శృతి (బిఎస్సి), యు. దేవివాణి (బిఎస్సీ) గెలుపొందారని, వీరికి కళాశాల డైరెక్టర్ కే. నాసరయ్య, ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వర్లు బహుమతులను ప్రధానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్.కె. సతీష్ బాబు, డాక్టర్ డి. యోగేశ్వర రావు, లైబ్రేరియన్ కే.ఎం.ఎల్. ప్రసాద్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళ



నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త : నరసరావుపేట తాహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ఆధ్వర్యంలో సిపిఐ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగానిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల పైన మహిళ పైన దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. గిరిజనులకి అందాల్సినటువంటి విద్య, వైద్యం అందటం లేదన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ఉన్న మైనార్టీలకి రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. గిరిజనులకు విద్య వైద్యం తో పాటు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కులకై సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. తహసిల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, రోడ్డ అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరావు, వెంకయ్య, కొండలు, ఏసు, జక్రం ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు ఆర్ఓ ప్లాంట్ బహూకరణ అభినందించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌కు లక్ష రూపాయల విలువ చేసే ఆర్వో మంచినీటి ప్లాంట్‌ను మురళి పెయింట్స్ యజమానులు అందించారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా కార్యక్రమం జరిగింది. ఆర్వో ప్లాంట్ ద్వారా అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రతి పేద, మధ్య తరగతి వ్యక్తికీ స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే డా.అరవింద బాబు పేర్కొన్నారు. దాతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు, పి4 కార్యక్రమం ద్వారా తాను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**మక్కా ప్రమాద మృతులకు ఎమ్మెల్యే నివాళి:.....** మక్కా యాత్ర ప్రమాదంలో సజీవ దహనం అయిన 45 మంది హైదరాబాదీల మృతికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం సంతాపం తెలిపారు. పవిత్రమైన మక్కాయాత్ర ప్రమాదంలో 45 మంది హైదరాబాదుకు చెందిన వారు సజీవ దహనం అవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఒక డ్రైవర్ చేసిన తప్పిదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం అంటే మాటలకు అందని విషాదమన్నారు. అక్కడ ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు జరగకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు విజ్ఞప్తి చేశారు.ఘనంగా ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ 40వ వార్షికోత్సవం...స్థానిక ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ 40వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రత్యేక విద్యా బోధన అందిస్తున్న ఈ పాఠశాల 40 సంవత్సరాలుగా సేవలందిస్తోందని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా ఈ పాఠశాల నిరంతరం దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుండటం అభినందనీయమ న్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



ఈపూరు, నవంబర్18, ప్రభాతవార్త: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ శాఖ నందు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అంశంపై చిత్రలేఖనం పోటీలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పి స్కూల్ హెచ్ఎం సాంబనాయక్ పాల్గొన్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఎస్.నాగలక్ష్మి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

### నూజెండ్ల మండల తెదేపా అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి (బాబు)

వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని నూజెండ్ల మండల తెదేపా అధ్యక్షులు గంగినేని రాధాకృష్ణమూర్తి (బాబు) అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎస్సెస్సీ కాలనీలోని జెడ్పి స్కూల్ నందు నిర్వహించిన క్రీడా పోటీల్లో



విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం కార్యక్రమం గంగినేని రాధాకృష్ణమూర్తి (బాబు) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రతి ఏటా బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వీరప్పయ్య, ఖమ్మంపాడు,ములకలూరు మాజీ సర్పంచ్‌లు చంద్రశేఖరరావు,వెంకట్రావు,నూజెండ్ల మాజీ ఎంపిపి శ్రీనివాసరావు,నాగిరెడ్డి పల్లె రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సకలజనుల కార్తీక వనసమారాధన

వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని స్థానిక సురేష్‌మహల్ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం నందు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది సిహెచ్ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో సకలజనుల కార్తీక వనసమారాధన





కార్యక్రమం ఘనంగా చేశారు. కార్యక్రమంలో పదివేల మంది వరకు పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది సైదారావు,రామకోటేశ్వరరావు,పలువురు రాష్ట్రస్థాయి కళాకారులు పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. పట్టణంలోని భక్తులు,ప్రజలుతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి స్థానిక కొండమెట్ల వద్ద గల అతి పురాతనమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో సకలజనుల కార్తీక వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాదులు సైదారావు,రామకోటేశ్వరరావు పాల్గొని అన్నసంతర్పణ చేశారు.

## సామాన్య భక్తులకు వైకుంఠద్వార దర్శనం హర్షణీయం: చీఫ్ విప్ జీ.వీ



వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులుపాటు కలి ్పస్తూ టీటీడీ ప్రకటించడం హర్షనీయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో టీటీడీ తీసుకున్న నిర్ణయంతో సామాన్య భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుందన్నారు.

## మద్యం దుకాణాల వద్ద డెకాయ్ ఆపరేషన్



ఈపూరు, నవంబర్18, ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఈపూరు గ్రామంలోని మద్యం దుకాణాల వద్ద ఎక్సైజ్ అధికారులు డెకాయ్ ఆపరేషన్ మంగళవారం నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మద్యం కేసులో నిందుతునిగా ఉన్న అంగలూరు గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని మండల తహశీల్ధార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.

## ఉప్పరపాలెం,చాట్రగడ్డపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'





వినుకొండ, నవంబర్18, ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపాలెం, చాట్రగడ్డపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఏవో జి.వరలక్ష్మి క్షేత్రస్థాయిలో కంది పంటను పరిశీలించి చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. మరూకా మచ్చల పురుగు నివారణకు 5శాతం వేప గింజల కషాయం లేదా 400ఎంఎల్ వేప నూనె,క్లోరోపైరిపాస్ 400ఎంఎల్ పిచికారి చేయాలని తెలిపారు. పీఎంకిసాన్,అన్నదాత సుఖీభవ పెండింగ్ ఉన్న రైతులు ఎన్‌పిసిఐ,ఆధార్ యాక్టివ్ చేయించుకోవాల్సిందిగా కోరారు.

## విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు.



సత్తెనపల్లి టౌన్ నవంబర్ 18ప్రభాతవార్త : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం సత్తెనపల్లి పట్టణంలోని జిల్లా గ్రంథాలయాల పరిషత్ శాఖ ఆధ్వర్యంలోని వైయస్సార్ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వకృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కృత్రిమ మేధస్సు పై లాభాలు నష్టాలపై ,వ్యాసరచన, మానవ సంబంధాలు, వృద్ధాశ్రమాలపై వకృత్వ పోటీలు జరిగాయి. ఆయా పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల ఆశ్రమ పాఠశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమేష్ ,రజిని ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూనికలు-కొలతల శాఖ అధికారుల ఆకస్మిక దాడులు



క్రోసూరు, నవంబర్ 18 ప్రభాతవార్త: క్రోసూరు మండల కేంద్రంలో మంగళవారం తూనికలు-కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ జాన్ సైదా మండలానికి రాగానే బంగారపు దుకాణాలు, కిరాణా, పచారీ షాపులు వరుసగా మూసివేయడంతో స్థానికులు ఆశ్చర్యపోయారు.తనిఖీలు జరుగుతున్న సమయం లోనే దుకాణాలు మూసివేయడం పట్ల ప్రజలు తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. కొంతమంది స్థానికుల సమాచారం ప్రకారం, కొలతల్లో తేడాలు ఉండటంతో వాటిని దాచిపెట్టేందుకు దుకాణదారులు షాపులు మూసివేశారని ఆరోపించారు. అధికారులు తనిఖీలను కొనసాగిస్తూ.. కొలతల ప్రమాణాలను ఉల్లంఘించిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే'కన్నా'

సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క న్నా



లక్ష్మీ ్మనారాయణ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులకు అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుంది అన్నారు. కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు. నియోజకవర్గంలోని 23 మంది లబ్ధిదారులకు 14 లక్షల అరవై నాలుగు వేల 50 రూపాయలు అందజేశామన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు తో పాటు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త: విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో గంజాయి, సిగరెట్లు, పాన్, గుట్కా వంటి ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీసు అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న 80 మందిపై సిఒపిటిఎ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన 5 నెలల నుండి 1558 మందిపై కేసులు నమోదుచేశామన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే క్రమంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే గంజాయి వంటి మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నా, అక్రమంగా వాటిని విక్రయిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై సిఒపిటిఎ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972, 112లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సిఒపిటిఎ చట్టం ప్రకారం కేసులు నమోదుచేసినప్పటికీ విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే దుకాణాలను మున్సిపల్,పంచాయతీ శాఖల అధికారుల ద్వారా తొలగిస్తామని హెచ్చరించారు.



## విద్యార్థినులకు గుడ్‌టచ్,బ్యాడ్‌టచ్ గురించి అవగాహన

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త: సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రతి విద్యార్థిని అవగాహన కల్గిఉండాలని ఎస్ఐ ఎం.అనిత తెలిపారు.జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఉమామహేశ్వర్ అధేశాలమేరకు విద్యార్థిలకు మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి డెమో చేసి ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే విషయాలను, కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్, మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు తదితర పలు విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో గల మాతృశ్రీ ఓరియెంటల్ కాలేజీలోని విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో శక్తి యాప్ ఏ విధంగా మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలి, దానిని అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా వినియోగించుకోవాలి, యాప్‌లో నిక్షిప్తమై ఉన్న విస్తృతమైన సమాచారం తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. దానితో పాటు ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఏ విధంగా వ్యవహరించాలి, మహిళలకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టం, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయంపై, 112, 181, 1091, 1930, 1098, 1972 అను టోల్‌ఫ్రీ నెంబర్లు వినియోగించవలసిన సందర్భాలు గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మహిళలకు భద్రత కల్పించేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు, ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాటు చేయబడిన సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో అందించే సేవల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం ఎస్ఐ ఎం.అనిత, బృందం సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




## సమర్థవంతమైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

పిట్టలవానిపాలెం,నవంబర్18,ప్రభాతవార్త: మండలపరిదిలోని ఖాజీపాలెం గ్రామంలో రైతు సేవ కేంద్ర పరిధిలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సమర్థవంతమైన ఎరువుల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ఉద్దేశము మరియు ఎరువులు సమర్థవంతమైన వినియోగంపై రైతులకు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాట్ సెంటర్ కోఆర్డినేటర్ బాపట్ల డాక్టర్ కే అమృత రాజు మాట్లాడుతూ రైతులు ముందుగా తమ భూములను మట్టి నమూనాలు పరీక్షించి అందులో ఉన్న పోషకాల స్థాయి తెలుసుకుని వాటి ఆధారంగా ఎరువుల వినియోగించాలి. పంట అవసరాలను అనుకూలంగా ఎరువుల మోతాదును దశల వారీగా విభజించి ఉపయోగించడం వల్ల దిగుబడి మెరుగు పడటమే కాకుండా వ్యవసాయ ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. వరి పంటలో నత్రజని భాస్వరం పొటాష్ ఎరువుల ఏ దశలో ఎంత మోతాదు వెయ్యాలని క్షుణ్ణంగా తెలియజేశారు. సూక్ష్మ పోషకాల ప్రాధాన్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి నీటి సంఘం ప్రెసిడెంట్ రుద్రరాజు సత్యనారాయణ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే ప్రశాంతి, సిహెచ్ సుదర్శన రావు రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

పిట్టలవానిపాలెం,నవంబర్18,ప్రభాతవార్త: ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు పరిసరాలలోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని చందోలు ఎస్సై ఎం వెంకట శివకుమార్ తెలిపారు. జిల్లా ఎస్ పి బి ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు మంగళవారం నాడు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా ఎస్సై తమ సిబ్బందితో కలిసి తమ పరిధిలోని విద్యాసంస్థల సమీపంలో గల దుకాణాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## తుఫానుకు పడిన గండి పూడ్చటం మరిచారు

కర్లపాలెం,నవంబర్18,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో ఇటీవల వచ్చిన తుఫానుకు ప్రధాన రహదారులకు పలుచోట్ల గళ్ళు పడ్డాయి. రోడ్డమీద వద్ద డ్రైనేజి తొలగించడం కానీ రహదారులకు పడిన గండ్లు పూడ్చటం మరిచారు. దీంతో రహదారి విరిగిపడి పోతుంది. తుఫానుకు రహదారులు కోతకు గురై మండలంలో అనేకచోట్ల రోడ్లకు భారీ గండ్లు పడ్డాయి. వాటిని జేసిబి సహాయంతో పూడ్చి మట్టి వేసే సరిపోతుంది. కానీ అధికారులు వాటిని మరిచిపోవటంతో ఇప్పుడు రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కర్లపాలెం పేరలి రహదారిలో రెండు చోట్ల, పెదగొల్లపాలెం పంచాయతీలో మూడు చోట్ల పెద్ద గండ్లు పడ్డాయి. పెద్ద వారి పాలెం మరికొన్ని శివారులో ఒకటి, పేరలి తుమ్మలపల్లి రహదారులు రెండు చోట్ల ఇలా మండలం మొత్తం దాదాపుగా ప్రధాన రహదారులకు చాలా గళ్ళు పడ్డాయి. వీటిని అధికారులు వెంటనే పూడ్చకపోతే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.



# బాపట్ల జిల్లా వార్త



## ప్రజాసేవకు అధికారం తో సంబంధం లేకుండా, బాధితులకు అండగా కోన రఘుపతి

కర్లపాలెం,నవంబర్18,ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలు మేరకు పిట్టలవాని పాలెం మండలం చందోలు, జుల్ఫా వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో భాదితులకు వైస్సార్సీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఖినిత్యవసర వస్తువులు మరియు 10 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందిఖి. వారికి అన్ని వేళల్లో అండగా వుంటాం అని భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబం పట్ల ప్రభుత్వం పూర్తి సహాయ సాకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ షేక్ బాజీ, ఏపీ రాష్ట్ర మైనార్టీ డెవలప్మెంట్ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, పిట్టల వానిపాలెం మండలం వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు షేక్ మోలాలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమీర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌస్ ఖాన్, వైయస్సార్ సిపి నాయకులు మునీర్,ఇషాక్, సుమంత్,అహమ్మద్,తదితరులు పాల్గున్నారు.



## ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త: ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవో గ్లోరియ అధికారులను ఆదేశించారు.డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశాన్ని మంగళవారం బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో గ్లోరియ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్‌డివో గ్లోరియా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలు, సామాజిక వివక్ష రూపుమాపడానికి అందరు కృషి చేయాలని అన్నారు ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందేలా తహశీల్దార్‌లు,ఎంపిడివోలు పనిచేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి కేసులలో తహశీల్దార్‌లు సత్వరమే స్పందించి కుల దువీకరణ పత్రాలు ఇస్తున్నారని ప్రస్తుతం పెండింగ్ ఏమీ లేవని డిఎస్పీ రామాంజనేయులు తెలిపారు డివిజన్ లోని అందరు తహశీల్దార్‌లు,ఎంపిడివోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 సర్వేను వేగవంతం చేయాలి

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త: ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 సర్వే ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆవాస్ ప్లస్ 2024 సర్వేలో ప్రజలు వారి పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం అందించే గృహాలను పొందాలన్నారు. ఆవాస్ ప్లస్ సర్వేను ఎంపీడీవోలు, గ్రామ సచివాలయం సిబ్బంది గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి ఈ సర్వేను నిబద్ధతతో పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారుల ఫోటోలను యాప్ లో నిక్షిప్తం చేయాలన్నారు. ఈ విషయమై ప్రతిరోజు ఒక మండలాన్ని తనిఖీ చేయాలని ఆయన పిడి హౌసింగ్ కు తెలిపారు.తీర ప్రాంతాలలోని ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐ విఆర్ఎస్ లో ఇంటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా అనే విషయమై ఒక ప్రణాళిక నిర్వహించుకుని, జిల్లా పంచాయతీ అధికారి, జడ్పీ సీఈఓ లు, డి యల్ డి వో లు ప్రతిరోజు ఒక గ్రామాన్ని సందర్శించాలని, జిల్లాలోని పంచాయతీలలో ఏరోజుకారోజు అధికారులు గ్రామపంచాయతీలను పర్యవేక్షిస్తూ స్వచ్ఛత గురించి సూపర్ విజిట్ చేయాలన్నారు. స్వచ్ఛత లో ప్రతి గ్రామంలో 100 అభివృద్ధి కనపడాలని ఆయన అన్నారు. స్వచ్ఛతా కార్యక్రమంలో వెనుకబడి ఉన్న పంచాయతీల ఎంపీడీవోలకు షో కాజ్ నోటీసులు అందజేయాలని, జిల్లాకు మంజూరు సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాల న్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, సిపిఓ షోరూం రాజు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాలి

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త: పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులు అనుమతించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక లభ్యత ఉందన్నారు. కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రేవులో 14.960 హెక్టార్ల ఇసుక లభ్యత ఉందన్నారు. స్థానికుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ తదుపరి ఆ ప్రాంతం నుంచి ఇసుక తవ్వడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజా అభిప్రాయ సేకరణ నిబంధన అనుసరించి వేగంగా చేపట్టాలన్నారు. ఓలేరు రేవులో ఇసుక తవ్వకాలు జరపడానికి ముందస్తు పరిశీలన చేయాలన్నారు. నూతనంగా కొల్లూరు మండలంలోని చిలుమూరు, గాజుల్లంక వద్ద మూడు రేవులను గుర్తించామన్నారు. సాంకేతిక నిపుణులు, కమిటీలోని ఆయా శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి అనుమతులు ఇవ్వాల్సి ఉందన్నారు. తాజాగా గుర్తించిన చిలుమూరు ఇసుక రేవులో 4.9 హెక్టార్లలో ఇసుక లభ్యత ఉందని,అలాగే గాజుల్లంక ఎ ప్రాంతంలో 4.9 హెక్టార్లు, గాజుల్లంక బి ప్రాంతంలో 4.9 హెక్టార్లు సిద్ధంగా ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో తవ్వడానికి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉందన్నారు. వాల్టా చట్టం ఆధారంగా పర్యావరణ అనుమతులను పరిశీలించాలన్నారు. భూగర్భ జలాల సముతుల్యత పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇసుక రేవులు ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటిని ఇంటర్నెట్ ద్వారా కలెక్టరేట్ కు అనుసందానించాలన్నారు. భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యత జిల్లాలోని ఇసుక రేవుల వద్ద ఉందన్నారు. వాటిని చట్టబద్ధంగా వినిపించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి రామచంద్ర, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డి టి ఓ పరంధామరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత 18 వ మహాసభలను విజయవంతం చేయాలి

కొల్లిపర,నవంబరు 18 ప్రభాతవార్త: విశాఖపట్నంలో జరగనున్న అఖిల భారత 18 వ మహాసభలను డిసెంబరు 31 వ తేదీ నుండి 2026 జనవరి 4 వ తేదీ వరకు జరగనున్నాయని మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకుడు శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు,.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఆవరణలో మహాసభల కరపత్రాలను సీఐటీయూ నాయకులు..ఉద్యోగులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యావత్తూ కార్మిక వర్గాన్ని ఐక్యపరచటం సీఐటీయూ ఆశయమని కార్మిక..కర్షక..ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో గుడిబండి శివనాగిరెడ్డి,సీఐటీయూ నాయకులు ఎ.పూర్ణారెడ్డి,బొంతు లక్ష్మారెడ్డి,ఆరిమండ శ్రీనివాసరెడ్డి,సహకార సంఘ: ఉద్యోగులు అవుతు స్వాతి,గనిపిశెట్టి విజయభాస్కర్,గంపల వెంకట్రావు,యర్రు వెంకటేశ్వరరావు,వల్లభాపురం గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో కొలువై ఉన్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక మాసం చివరి రోజు కావడం, అందులోనూ మంగళవారం కావడంతో శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అతి పెద్ద ఏక శిలా విగ్రహం ఇక్కడనే ఉండడం, అత్యంత మహిమాన్వితమైన, ప్రజల కొంగు బంగారమై వెలుగొందుతుండడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అదీకాక బాపట్ల జిల్లా సూర్యలంకలో పెద్ద ఎత్తున సముద్ర స్నానాలు ఆచరించేందుకు కూడా వెళ్ళే మార్గం స్వర్ణపురి కావడంతో భక్తి, ముక్తి కలిసి వచ్చే విధంగా భక్తులు ముందస్తుగా ప్రణాళికా బద్దంగా తరలి వచ్చారు. భక్తుల తాకిడికి తగ్గట్లుగా కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా పేరొందడంతో కొంత మంది భక్తులు స్వామివారికి వేకువ జామునే అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. దీంతో దేవాలయం పరిసరాలన్నీ భక్తులతో, వారు వచ్చిన వాహనాలతో నిండిపోయింది.



## మాజీ కౌన్సిలర్ ముక్కాలకు పితృవియోగం

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలోని 19వ వార్డు మాజీ కౌన్సిలర్ ముక్కాల విజయబాబు తండ్రి ముక్కాల విస్సాకు(80)వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముక్కాల విస్సాకు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను విజయబాబును అడిగి తెలుసుకొన్నారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బొనిగల వేణుప్రసాద్, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, వైకాపా మాజీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, మాజీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, మాజీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, నల్లమోతు రవీంద్రబాబు, సుబ్రహ్మణ్యం, వైకాపా మండలపార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ, మర్రెడ్డి సురేంద్రరెడ్డి, మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి తదితరులున్నారు.



## శాంతోమ్ కరుణాలయానికి నిత్యావసరాలు పంపిణీ

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: పట్టణంలోని వడ్డిముక్కల రోడ్డులో ఉన్నటువంటి శాంతోమ్ కరుణాలయానికి రిలైబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నిత్యావసరాలను, అందులో ఉన్నటువంటి వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా పేదలకు తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. శాంతోమ్ కరుణాలయం అనేక మంది ఆసరాగా నిలుస్తోందన్న విషయం తెలుసుకొని ఇక్కడ కూడా తమ సేవలు వినియోగించాలని వచ్చినట్లు చెప్పారు. ఆశ్రమంలో ఉన్న 200మంది మానసిక వికలాంగులకు మూడు నెలలకు సరిపడా రూ.4లక్షలు విలువ చేసే నిత్యావసరాలను అందజేశారు. అందులో ఉన్నటువంటి వారికి రగ్గులు, దుప్పట్లు, ప్యాన్లు, గీసర్లను కూడా అందజేశారు. కరుణాలయంలో వున్నటువంటి వారు కూడా తమ ఇంట్లో ఉన్నట్లుగానే భావించాలనే ఉద్దేశంతోనే తమ వంతు బాధ్యతగా ఈ సౌకర్యాలను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు పాల్గొని మాట్లాడుతూ శాంతో కరుణాలయం ఎంతో మంది మానసిక వికలాంగులకు వేదికగా నిలిచిందన్నారు. జిల్లాలోని వికలాంగులే కాకుండా ఇతర జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చి ఆశ్రయం పొందుతున్నారన్నారు. పోలీసు శాఖ కూడా వారి వద్దకు వచ్చిన మానసిక వికలాంగులను, వృద్ధులను కూడా ఇక్కడి తరలిస్తుండడం తరచు జరుగుతుందన్నారు. ఇంతి సేవలు అందిస్తున్న శాంతోమ్ కారుణాలయం నిర్వాహకుడు గోతాల స్వామి కారణజన్ముడన్నారు. అనంతరం దాత తుపాకుల రవిని ఆశ్రమం నిర్వాహకులు సత్కరించారు.




## శంకర మఠంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: పట్టణంలో బ్రాహ్మణ బజారులో కొలువై ఉన్న శంకరమఠంలో కార్తీక మాసం, మంగళవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. వేకువజామునే అర్చకస్వాములు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనల కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఏపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(పివిఎస్ఎస్‌వి ప్రసాద్), బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు గణపవరపు రామశాస్త్రి పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.



## హార్వెస్ట్ సహాయంతో వరికోతలు కోయించుకోండి

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: రైతులు హార్వెస్ట్ సహాయంతో వరికోతలు కోయించుకొని, ధాన్యాన్ని ఎండబెట్టి 17శాతం తేమ వచ్చేదాక చూడాలని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవాలని సూచించారు. రైతులు తొందరపడి బయటి వ్యక్తులకు విక్రయించుకోవద్దని కోరారు. ఆత్మ పథకం కింద రబీ పంటలలో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.మొక్కజొన్న పైరులో తొలి దశ నుండి కత్తెర పురుగును నివారించుకోవాలన్నారు. అపరాలలో పూతలో పురుగు నివారణ చర్యలు గురించి వివరించారు.ఈ నెల 19వ తేదీ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకము రెండవ విడత సొమ్ము ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, వ్యవసాయ సహాయకులు పూజశ్రీ, కె.పవన్, ఎంపీఈఓ సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీకమాస పూజలు

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: కార్తీక మాసం ముగుస్తున్న నేపథ్యంలో భక్తులు దేవాలయాలకు వెళ్ళి వారి వారి స్థాయిలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు. తెనాలి విశ్వకర్మ దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి ఎన్‌విఎన్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాత్రేనమ: బృందం సభ్యులు వివిధ రకాల పుష్పాలతో, ప్రమిదలతో ఏర్పాటు చేసిన శివలింగాకారం భక్తులను ముగ్దలను చేసింది. ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేవిధంగా ఈ ప్రమిదలను ఏర్పాటుచేసి భక్తిప్రపత్తులను చాటుకున్నారు.



## ధాన్యం సేకరణకు మిల్లర్లు సిద్దంగా ఉండాలి

పొన్నూరు, నవంబరు 18,ప్రభాతవార్త: రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణకు మిల్లర్లు సిద్దంగా ఉండాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రైస్ మిల్లర్లతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిల్లర్లు గోనెసంచులు, బ్యాంకు గ్యారెంటీ, మాయిచ్చర్ మీటర్లు అన్నీ సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యంకొనుగోలు చేయాల్సిందేనన్నారు. అలసత్వం వహిస్తే జిల్లా ఉన్నతాధికారుల తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్దామని తహశీల్దార్ జియావుల్ హక్ సూచించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, సీఎస్‌డీటి పేరాల దుర్గారావు మిల్లర్లు పాల్గొన్నారు.



# త్వరలో ఆస్పత్రుల్లో 13 క్రిటికల్ కేర్ బ్లాకులు

**రూ.600కోట్లతో 24సిసిబిల నిర్మాణాలు**
**పురోగతిని సమీక్షించిన మంత్రి సత్యకుమార్**

సచివాలయం, నవంబరు 18 ప్రభాతవార్త: అత్యవసర వైద్య సేవల కోసం రాష్ట్రంలోని ముఖమైన 24 ప్రభుత్వాసుపత్రుల్లో కొత్తగా క్రిటికల్ కేర్ బ్లాకులు (సిసిబి) రాబోతున్నాయి. వచ్చే నెలాఖరు నాటికి 13, 2026 ఆగస్టు నాటికి మరో 11 సీసీబీలను వినియోగంలోనికి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. వీటి ద్వారా అదనంగా 1,275 పడకలు అందుబాటులోనికి వస్తాయి వీటి నిర్మాణాల పురోగతిని అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం ఎబిహెచ్ఐఎం) కింద రూ.600 కోట్ల వ్యయంతో చేపట్టిన వీటి నిర్మాణాలను దశల వారీగా వచ్చే ఏడాది ఆగస్టులోగా పూర్తిచేయాలని అదికారులను మంత్రి ఆదేశించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కోవిడ్19 సమయంలో అత్యవసర వైద్యం రోగులకు అందడంలో సవాళ్లు ఎదురయ్యాయి. ఆ సమయంలో నాన్ కొవిడ్ కేసుల వారికి సరైన వైద్యం అందలేదు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 621 సీసీబీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం గుంటూరు మినహా 16 బోధనాసుపత్రులు, తెనాలి, అనకాపల్లి, హిందూపురం జిల్లా ఆసుపత్రులు (3), నరసరావుపేట, పాలకొండ, భీమవరం, రాయచోటి, చీరాల ఏరియా (5) ఏరియా ఆసుపత్రుల్లో వీటి నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి నెల్లూరు, ఒంగోలు బోధనాసుపత్రుల్లోని సీసీబీల నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. వచ్చే నెలాఖరు నాటికి కడప, కర్నూలు, తిరుపతి, హిందూపురం, అనంతపురం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విశాఖ, శ్రీకాకుళం, విజయవాడ, విజయనగరం, 2026 మార్చి నాటికి తెనాలి జిల్లా ఆసుపత్రి, ఆగస్టు నాటికి చీరాల, పాడేరు, ఏలూరు, మచిలీపట్నం,



నెల్లూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఐసిసి బ్లాక్

పాలకొండ, నంధ్యాల, భీమవరం, నరసరావుపేట, రాయచోటి, కాకినాడ ఆసుపత్రుల్లో నిర్మాణాలు పూర్తవుతాయి. 50 పడకలతో ఏర్పాటయ్యే 22 సీసీబీల్లో ఒక్కొక్క దానికి (పరికరాలు/ యంత్రాలతో కలిపి) రూ.23.75 కోట్లు చొప్పున వ్యయంచేస్తున్నారు. 75 పడకలతో ఉన్న నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో సీసీబీ నిర్మాణానికి రూ.36.35 కోట్లు, వంద పడకలతో తెనాలి జిల్లా ఆసుపత్రిలో రూ.44.50 కోట్లతో సీసీబీ ఏర్పాటు కాబోతుంది. ప్రతి ఆసుపత్రిలో సుమారు రూ.7 కోట్లను పరికరాలు/ యంత్రాల కోసం వ్యయం చేస్తున్నారు. ప్రతి 50 పడకల సీసీబీలో పది పడకలతో ఒక ఐసీయూ, ఆరు పడకలతో మినీ ఐసీయూ (స్టెప్ డౌన్), 24 ఐసోలేషన్ పడకలతో పాటు విడిగా డయాలసిస్ పడకలు, మెటర్నిటీ పడకలు, క్యాజువాల్టీ వార్డు అందుబాటులోనికి వస్తుంది. గుండె, శ్వాసకోశ సంబంధిత కేసులు, పాయిజన్ కేసులు, డయాలసిస్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ఇతర కేసులు ఇక్కడ చూస్తారు.



# విజయవాడ ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఐఐటీ, నీట్లో తృటిలో అవకాశం కోల్పోయిన డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. స్టడీ సర్కిల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్న అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లను 3 నుంచి 10కి పెంచాం. విజయవాడ కబేలా సెంటర్లో రూ.80 లక్షలతో శాశ్వత ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్ నిర్మిస్తున్నాం. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# సమన్వయంతో పనిచేయండి

**భవానీ దీక్షల విరమణ విజయవంతం చేద్దాం**

**జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖర్‌బాబు**



ఇంద్రకీలాద్రి, నవంబర్ 18, ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో జరగబోయే భవానీ దీక్షల విరమణలు విజయవంతం చేయాలని దీనికోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, సిపి రాజశేఖర్ బాబు అన్నారు. మంగళవారం విజయవాడలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు సుమారు ఆరు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశామని ఆ మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాన్నారు. 41 రోజుల పాటు దుర్గమ్మవారి భక్తులు దీక్ష చేసి దర్శనానికి వచ్చే ఈ సమయంలో దీక్ష విరమణకోసం ఇరుముడుల సమర్పణ, క్యూలైన్లు, కేశఖండన శాలలు, పుణ్యస్నానాలు, అన్నప్రసాద స్వీకారం, లడ్డూ, పులిహోర తదితర ప్రసాదాలు ఇతర ఏర్పాట్లను సంపూర్తిగా చేయాలన్నారు. 5రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో చివరి రెండు రోజుల్లో 1.5 లక్షల మంది వస్తారని అంచనాతో ఏర్పాటు చేయాలని, అవసరమైతే భక్తుల సంఖ్య పెరిగినా సౌకర్యాల కల్పనకు సిద్దంగా వుండాల న్నారు. ఏర్పాట్లు పరిశీలించేందుకు 36 సెక్టార్లు ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్‌కు ఒక్కో అదికారిని నియమించామన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు నిరంతరం సమాచారం అందిం చేలా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాల న్నారు. లడ్డూ ప్రసాద విక్రయం, ఉచిత భోజన ప్రసాదం పెంచాలని, నాణ్యతగా అందించాల నా న్నరు. క్యూమార్గంలో వాటర్‌ప్రూఫ్ షామి యానాలు, క్యాయిర్ మాట్లు ఏర్పాటు, చేయాలని, మాటు మూడోరోజు మారవాల న్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు భక్తులకు అందుబాటులో వుంచాలన్నారు. దీక్ష విరమణ వస్త్రాలను సేకరించటానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్‌రూంలో అన్ని శాఖలు ఇద్దరు సిబ్బందిని నియమించాలన్నారు. అన్ని శాఖలు నిరంతరం పర్య వేక్షణ పరిశీలన కనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సిపి రాజశేఖర్ బాబు మాట్లాడుతూ 300 సిసిటివిలు భక్తుల భద్రతకోసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రోన్ కెమేరాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడ సమస్య ఎదురయినా తక్షణం స్పందించేలా అధికారులు, పోలీస్ సిబ్బంది సిద్దంగా వుండాలన్నారు. భవానీ దీక్షల విరమణలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. త్వరలో ఏర్పాట్లు పూర్తవుతాయన్నారు. డిసెంబర్ 4న నిర్వహించే కలశజ్యోతి ఉత్సవాలను కూడా కట్టుదిట్టంగా భద్రత, తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూలైన్లు, మంచినీరు, మెడికల్‌క్యాంప్స్, కేశఖండన, పుణ్యస్నానాలకు తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గిరి ప్రదక్షణకు సకల సౌకర్యాలు పూర్తి చేసి సేవలందించటానికి సిద్ధం చేస్తామన్నారు. 850మంది నాయీ బ్రాహ్మణులను కేశఖండనకోసం ఏర్పాటు చేసామన్నారు. క్లోక్‌రూంలు పెంచుతామన్నారు. 14 కౌంటర్ల ద్వారా లడ్డూ విక్రయాలుంటాయన్నారు. 20 లక్షల లడ్డూలు, 15 లక్షల వాటర్ బాటిల్స్ అందుబాటులో వుంచుతామన్నారు. కార్యక్రమంలో డిసిపి జి రామకృష్ణ, డిఆర్ఓ ఎం లక్ష్మి నరసింహం, మున్సిపల్ అదనపు కమీషనర్ చంద్రశేఖర్, ఆలయ ఇఇలు కోటేశ్వరరావు, పి రాంబాబు, అన్ని శాఖల



# ఎంఎస్ఎంఈ ఎకోసిస్టంను బలోపేతం చేయాలి

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఎంఎస్ఎంఈ ముఖ్యమైన ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టుల గురించి రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్ డా.రజనీష్‌ను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర ఎంఎస్ఎంఈ అదనపు కార్యదర్శితో సమావేశమయ్యారు. ఎంఎస్ఎంఈ శాఖ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎంఎస్ఎంఈలను మరింతగా బలోపేతం చేసేందుకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను బలపరిచేందుకు ఉన్న భౌగోళిక స్థితిగతులు, అవకాశాల గురించి చర్చించారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు, వాటి అభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి డా. రజనీష్ దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద ఎత్తున చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి ఆయనకు వివరించారు. రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

# అర్ధరాత్రి ఏలూరు ఆసుపత్రిలో ఎంపి ఆకస్మిక తనిఖీ

ఏలూరు, నవంబరు 18 ప్రభాతవార్త: ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11.30 సమయంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్‌తో కూడిన విజిటింగ్ కార్డును స్వయంగా ఇచ్చిన ఎంపీ.. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా లేదా వారు అందరి ముందు చెప్పుకోలేని సమయాలను తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఐసీయూ, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్ మరియు మహిళా ప్రసూతి ఆసుపత్రిలో పిల్లలకు మరియు తల్లులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఎంపీ రాత్రి డ్యూటీ రిజిస్టర్ తనిఖీ చేసి, విధుల్లో ఉన్న డాక్టర్లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు అందించే మెడిసిన్స్ తనిఖీ చేసారు. డ్యూటీలో ఉన్న వైద్యులు, నర్సులతో మాట్లాడుతు వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు నర్సింగ్ సిబ్బంది. ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి సిబ్బంది కొరత తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు.




# రొయ్యల సాగుకు ఏఐ టెక్నాలజీ

**అధిక దిగుబడికి కౌంట్ 366**

**శిక్షణకు 30 మంది రైతుల ఎంపిక**

**జిల్లా కలెక్టర్ నాగరాణి కృషి**

భీమవరం, నవంబరు 18 ప్రభాతవార్త: మంగళవారం వశిష్ట సమావేశ మందిరం నందు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "కౌంట్ 366 ఆక్వా సాగులో ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆక్వా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆక్వా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని సాధించేందుకు ఆలోచన చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ దిశగా ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ తో పనిచేసే కౌంట్ 366 వారి స్ట్రీమ్ అనే పరికరాన్ని ఆక్వా రైతులకు పరిచయం చేసి పనితీరును పరిశీలించేందుకు జిల్లా వ్యాప్తంగా 30 మంది రైతులను ఎంపిక చేసి నేడు ఈ సమావేశంలో పరికరాలు అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆక్వా సాగు అనేది కష్టమైన, ఒడిదుడుకులతో కూడుకున్నదని, పర్యావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సాంకేతికతను జోడిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కౌంట్ 366 వారు రూపొందించిన ఆక్వా పరికరాన్ని సెల్ ఫోన్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు డివో, పీహెచ్, టెంపరేచర్ వంటివి తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని, దీనికి అనుగుణంగా తక్షణ చర్యలకు అవకాశం ఉంటుందన్నారు. కౌంట్ 366 కంపెనీ ప్రయోగాత్మకంగా మన జిల్లాలోని రైతులకు ఒక పంట కాలానికి సంబంధించి ఉచితంగా పరికరాలను అందించడానికి ముందుకు వచ్చిందని, వీటి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత, మిగతా ఆక్వా రైతులకు మీ ద్వారా సమాచారాన్ని, పని తీరును, ఈ పరికరం వినియోగించడం వలన కలిగే లాభాలను తెలియజేయాలన్నారు. జిల్లాలోని సుమారుగా 1.30 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుచున్నదని, ప్రతి రైతు ఈ పరికరం పై అవగాహన పెంచుకుని వినియోగించి పరిశీలించాలన్నారు. సాంకేతికతను జోడించడం ద్వారా ఉత్పత్తి ఖర్చు తగ్గి లాభం పెరుగుతుందన్నారు.

రానున్న 24 గంటలలో వాతావరణం మార్పుల కారణంగా చేపట్టవలసిన చర్యలను ముందుగానే ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఆక్వా చెరువులకు నిరంతరాయంగా ఏరియేటర్స్ ను వినియోగించడం జరుగుతుందని, ఈ పరికరం ద్వారా ఏరియేటర్స్ ఏ మేరకు వినియోగించాలో తెలుసుకోవడం కారణంగా కరెంటు కూడా పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆక్వా సెక్టార్‌లో నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తే మార్కెటింగ్ కూడా బాగుంటుందన్నారు. విద్యుత్ ఆదా అవటంతో పాటు, రొయ్యి సీడ్ దశ నుండి పట్టుబడి పట్టే వరకు బాగా అభివృద్ధి చెంది దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజు, ప్రసాదరావు, ఆక్వాజెనిక్స్ ప్రో మార్కెటింగ్ సేల్స్ హెడ్ ఏఈ వరప్రసాద్, మార్కెటింగ్ డైరెక్టర్ కొమ్ముల మురళీకృష్ణ, స్టేట్ ఆక్వా మెడిసిన్ డీలర్స్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణంరాజు, ఆక్వా ఫార్మర్స్ సెక్రటరీ సుబ్బరాజు, మెంబర్స్ గోపాలకృష్ణ, బాబి, ఆక్వా రైతులు, మత్స్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అల్‌ఫలా వర్సిటీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**వర్సిటీ కేంద్రాలపై ఇడి ఆకస్మిక సోదాలు**

**ఫరీదాబాద్, నవంబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు ముఖ్యంగా అల్ ఫలాహ్ యూనివర్సిటీ చుట్టూ తిరుగుతున్నది. అందులో పనిచేస్తున్న పలువురు వైద్యులు ఢిల్లీ పేలుడు కేసులో అరెస్టైన విషయం తెలిసిందే. దాడి ప్లాన్ వెనుక వారి హస్తం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో దర్యాప్తు అధికారులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అరెస్టైన వైద్యులంతా హర్యానాలోని అల్‌ఫలాహ్ విశ్వవిద్యాలయానికి చెందిన వారు కావడంతో ఈ కేసు దర్యాప్తు వర్సిటీ చుట్టే తిరుగుతోంది. ఈ వర్సిటీ ఉగ్రకార్యకలాపాలకు అడ్డా అంటూ ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక దర్యాప్తులో భాగంగా అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ నిధులపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారంఉదయం ఢిల్లీ సహా దాదాపు 25 ప్రదేశాల్లో దాడులు చేశారు. ఓఖ్లాలోని అల్ ఫలాహ్ వర్సిటీ ఆఫీస్, యూనివర్సిటీ ట్రస్టీలు, సంబంధిత వ్యక్తులు, వర్సిటీకి సంబంధం ఉన్న సంస్థల్లో సోదాలు చేపట్టారు. విశ్వవిద్యాలయం నిధులపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వ ఆదేశాలతో ఈడీ ఈ మేరకు సోదాలు చేపట్టింది. విశ్వవిద్యాలయానికి అందుతున్న నిధులు, వాటి మూలాలపై దర్యాప్తును షురూ చేసారు.

# ఐ బొమ్మ వెబ్‌సైట్ గోల్‌మాల్ రంగంలోకి ఇడి

- సమాచారమివ్వాలని పోలీసులకు లేఖ
- రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తూ బెట్టింగ్ యాప్‌లతో కుమ్మక్కైన ఐ బొమ్మ వెబ్‌సైట్ వ్యవహారంలో మంగళవారం నాడు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) రంగంలో దిగింది. దీనికి సంబంధించిన అన్ని వివరాలను తమకు ఇవ్వాలని ఈడీ అధికారులు సిటీ పోలీసు అధికారులను కోరుతూ లేఖ రాశారు. తెలుగుతో పాటు అనేక భాషల సినిమాలను, ఓటిటి కంటెంట్లను విడుదలకు ముందే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పైరసీ చేస్తూ సినీ రంగాన్ని తీవ్ర సంక్షోభంలో నెట్టిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి వ్యవహారంలో బెట్టింగ్ యాప్స్ వుండడం, క్రిప్టో కరెన్సీ లావాదేవీలు బయట పడడంతో ఇందులోని నిజాలను రట్టు చేసేందుకు ఈడీ రంగంలో దిగింది. బెట్టింగ్ యాప్స్‌ల అక్రమాలపై ఈడీ దేశ వ్యాప్తంగా పలుచోట్ల కేసులు నమోదు చేసి విచారిస్తుండడం తెలిసిందే. ఈడీ విచారణకు హాజరైన వారిలో సినీ తారలతో పాటు క్రికెటర్లు కూడా వుండడం విదితమే. ఈ విచా రణ ఇంకా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఐ బొమ్మ వ్యవహారం రట్టవగా ఇందులో బెట్టింగ్ యాప్స్ పాత్ర వుండడంతో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను తమకు ఇవ్వాలని ఈడీ అధికారులు సిటీ పోలీసులకు లేఖ రాశారు. అవసరం అయితే దీనిపై తాము వేరుగా కేసు నమోదు చేసి, రవిని అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని అతన్ని మరింతగా విచారించేందుకు ఈడీ అధికారులు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రవి వుండగా అతని అక్రమాలపై ఈడీ అధికారులు ఇప్పటికీ మీడియాలో వచ్చిన వివరాలు, అతనిపై సిని వర్గాల వారు చేసిన ఫిర్యాదులను తీసుకుని పరిశీలిస్తున్నారు.

**రిమాండు రిపోర్టులో కీలక విషయాలు**

ఇదిలావుండగా ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి రిమాండు రిపోర్టులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. రవి తన గోల్‌మాల్ తన కార్యకలాపాల కోసం ఐ బొమ్మ, బప్పం టివిల పేరుమీద మొత్తం 17 వెబ్‌సైట్లను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఐ బొమ్మ పేరిట ఐబొమ్మ, ఐబొమ్మ నెక్సాస్, ఐబొమ్మ మార్కెట్, ఐబొమ్మ వన్ వుండగా బప్పం టివి పేరిట బప్పం టివి, బప్పం సిసి, బప్పం కొ ఇన్, బప్పం నెట్, బప్పం ఓఆర్‌జి, బప్పం ఈయు వుంది, కాగా ఇమ్మడి రవి పైరసీ సినిమాలు ఉచితంగా తన టివిలలో చూపినందుకు వినియోగదారుల వ్యక్తిగత వివరాలను వారికి తెలియకుండా కాజేయడం తెలిసిందే. ఇలా కోట్లాది మంది వివ రాలను ఇతను కాజేసి వాటిని బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులకు ఇచ్చి దండిగా డబ్బులు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందుకుగాను రవి బెట్టింగ్ యాప్స్‌ల నిర్వాహకుల నుంచి క్రిప్టో కరెన్సీ వాలెట్ల ద్వారా తన ఐసిఐసిఐ ఎన్‌ఆర్‌ఈ ఖాతాకు భారీగా డబ్బులను వేయించుకునేవాడని పోలీసులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. తన గోల్‌మాల్ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగేందుకు ఐ బొమ్మకు బెట్టింగ్ సైట్లకు మధ్య ట్రేడర్స్ ఇన్.కం, మార్కెట్ ఇండియా



షాప్. షాప్ పేరిట రెండు ట్రాఫిక్ డొమైన్లను రవి ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో మొదటి దానిని అమెరికాలో రెండవ దానిని హైదరాబాద్‌లోని అమీర్‌పేట్‌లో రిజిస్ట్రర్ చేయించాడని పోలీసులు తెలిపారు. కాగా ఈ రెండు డొమైన్ల ద్వారా ఆర్థిక లావాదేవీలను రవి నిర్వహించేవాడు. ఈ డొమైన్లే రవిని పట్టించాయని పోలీసులు తెలిపారు. రవి 21 వేల సినిమాలను, భారీగా ఓటిటి కంటెంట్లను పైరసీ చేశాడని పోలీసులు తెలిపారు. ఇతన్ని అరెస్టు చేయకపోతే మరిన్ని వెబ్‌సైట్లు ఏర్పాటు చేసి సిని రంగాన్ని మరింత సంక్షోభంలో నెట్టేవాడని పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో రవి అనేక మంది బెదిరించాడని, దీనికి సంబంధించి తమ వద్ద వున్న వివరాలను పోలీసులు కోర్టుకు అందజేశారు. కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించడంతో రవి భారత పౌరసత్వం వదులుకుని కరేబియన్ పౌరసత్వం తీసుకున్నాడని ఇదంతా అతన్ని నేర ప్రవర్తను సూచిస్తుందని పోలీసులు వివరించారు. ఇతన్ని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని, అక్రమాలపై మరింతగా విచారించాలని పోలీసులు కోరారు. దీనిపై మంగళవారం నాడు నాంపల్లి కోర్టులో విచారణ జరగగా విచారణను న్యాయమూర్తి బుధవారానికి వాయిదా వేశారు.

# ఇద్దరు బిడ్డలతో సహా తండ్రి గోదావరిలో దూకి ఆత్మహత్య

**కోనసీమ జిల్లా లక్కవరంలో విషాదం**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 18, ప్రభాతవార్త: ఏం జరిగిందో ఏమో ఎంతో భవిష్యత్తు ఉన్న తన ఇద్దరు పిల్లలతో సహా గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడో వ్యక్తి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మల్కిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన శిరిగినీడి దుర్గాప్రసాద్ (43) ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడని తెలిపారు. వ్యాపారంలో వచ్చిన నష్టాలో ఏమో తెలియదు గానీ జీవితంపై విరక్తి చెంది తనతో పాటు కుమారుడు మోహిత్ (14), కుమార్తె చిట్టి (11)లను అనంత లోకాలకు తీసుకుపోయాడు. సోమవారం సాయంత్రం సమయంలో ఆధార్ కార్డులు అప్డేట్ చేయించే నిమిత్తం తన మోటార్ సైకిల్ పై ఇద్దరు పిల్లలను ఎక్కించుకొని ఇంటి నుండి వెళ్లినట్లు సమాచారం. చించినాడ బ్రిడ్జి పై దుర్గాప్రసాద్ మోటార్ సైకిల్‌తో పాటు, ముగ్గురి పాదరక్షలు అక్కడ ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మోటార్ సైకిల్ కవర్‌లో దుర్గాప్రసాద్ పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫోన్ నెంబర్ కలిగిన కాగితం లభించడంతో వారే నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భావించారు. మంగళవారం ముగ్గురి మృత దేహాలు లభ్యమైనట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. దీంతో లక్కవరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# నెల్లూరు జిల్లాలో 100 డెయిరీలు

**ఎపి డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య ఓఎస్‌డి రమణ**

నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 18, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో 100 మహిళా సహకార సంఘాల డెయిరీల ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యమని, ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఓఎస్‌డి కెవి. రమణ తెలిపారు. నెల్లూరులోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా డెయిరీ సహకార సంఘాల నిర్వహణపై కార్యదర్శులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహిళా డెయిరీ సహకార సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగే అవకాశం కలుగు తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏపీ డీడీసీఎఫ్ లిమిటెడ్ ద్వారా 49 భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఆ గ్రామా లన్నిటిలో సహకార సంఘాలు ఏర్పాటు చేసి, వాటిని మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా నిర్వహించాలని జిల్లా సంయుక్త సంచాలకులు కే.రమేష్ నాయక్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాటులో నెల్లూరు జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేసిన జేడీ కె.రమేష్ నాయక్, సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.శశిధర్, డాక్టర్ వి.వి.సాయి చక్రవర్తిని ఆయన అభినందించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ కె. రమేష్ నాయక్ మహిళా డెయిరీ సహకార సంఘాల ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశానికి ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ టి.సోమయ్య, డాక్టర్ నాగమణి హాజరై తమ విలువైన సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శిలకు, రైతులకు డెయిరీ మెటీరియల్ తో పాటు, బైలాస్ అందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 16 మండలాల ఏహెచ్ఎలు, డెయిరీ మహిళా సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

19-11Pg5 viz 9 VJA_19-11Pg5 viz.qxd 19/Nov/25 12:55 AM Page 1





# బంగ్లాలో రేగిన హింస

## పలు ప్రాంతాల్లో పేలుళ్లు, వాహనాల ధ్వంసం

## ఇద్దరు మృతి, పలువురికి గాయాలు

## బంద్‌కు అవామీలీగ్ పిలుపు

**ఢాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్ మరోమారు హింసాకాండతో రగిలిపోతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ మరణశిక్ష విధించడంతో బంగ్లాదేశ్‌లో మళ్లీ హింసాకాండ చెలరేగింది. ఐసిటి తీర్పును నిరసిస్తూ బంగ్లాదేశ్ బంద్‌కు హసీనా పార్టీ అవామీ లీగ్ పిలుపునిచ్చింది. సోమవారం మొదలైన హింసాత్మక ఘర్షణలు మంగళవారం కూడా కొనసాగాయి. విద్యార్థి ఉద్యమాలతో సంబంధమున్న వ్యక్తులు కొందరు బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటికి నిప్పుపెట్టడానికి ప్రయత్నించగా, హసీనా మద్దతుదారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఘర్షణ చెలరేగింది. దాదాపు ఐదారు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు నిప్పుపెట్టారు. కార్యాలయాల్లోకి చొరబడి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. రెండు విద్యాసంస్థల్లోకి ఆందోళనకారులు చొరబడి బీభత్సం సృష్టించారు. అనేక చోట్ల బాంబులు పేలాయి. కోట్లిపారాలో జరిగిన బాంబు పేలుడులో ముగ్గురు పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు మృతి చెందారు. పలువురు ఆందోళనకారులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనకారులను చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. లాఠీచార్జ్ చేశారు. అనేక సౌండ్ గ్రెనేడ్లను ఉపయోగించారని డిప్యూటీ పోలీస్ కమిషనర్ మసూద్ ఆలం తెలిపారు. అవామీ లీగ్ బంద్ పిలుపు నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజారవాణ నిలిచిపోయింది. వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఐసిటి తీర్పు పక్షపాతంతో కూడినది, రాజకీయంగా ప్రేరేపించబడిన ప్రతీకారం అని అవామీ లీగ్ పార్టీ అగ్రనేత జహంగీర్ కబీర్ నానక్ అభివర్ణించారు. బంగ్లాదేశ్ ప్రజలు ఈ నిర్ణయాన్ని ఎప్పటికీ అంగీకరించరని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. ఐసిటి తీర్పు నేపథ్యంలో యూనస్ అవామీ లీగ్‌ను నిషేధించడం గమనార్హం.

# షేక్ హసీనాను భారత్ అప్పగిస్తుందా?

## - బంగ్లా వినతిపై ఇంకా స్పందించని వైనం
## - ప్రస్తుతం భారత్ ఆశ్రయంలో ఉన్న హసీనా



**ఢాకా, నవంబరు 18:** బంగ్లాదేశ్‌లో మరణశిక్ష పడిన షేక్ హసీనాను ఆ దేశానికి అప్పగిస్తారా లేదా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. షేక్ హసీనాను దోషిగా తేల్చిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఆమెకు మరణశిక్ష విధించింది. దీంతో ఆమెను తక్షణమే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే ఆమె మరణశిక్షపై స్పందించిన భారత్ ఆమెను అప్పగించాలన్న విజ్ఞప్తిపై మాత్రం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆ దేశ కోర్టు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతుండగా షేక్ హసీనాకు ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ మరణశిక్ష విధించినందున ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు షేక్ హసీనా అప్పగింత అంశం భారత్‌బంగ్లాదేశ్ దౌత్య సంబంధాల్లో కీలక మలుపుగా మారింది. ప్రస్తుతం భారత్‌లో ఉంటున్న హసీనాను వెంటనే తమకు అప్పగించాలని ఢాకాలోని తాత్కాలిక ప్రభుత్వం న్యూఢిల్లీని కోరింది. 2024 జూలైలో బంగ్లాదేశ్‌లో చెలరేగిన విద్యార్థుల తిరుగుబాటును అణచివేసేందుకు అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందుకు గాను హెలికాప్టర్లు, డ్రోన్‌లు, మారణాయుధాలను ఉపయోగించి విద్యార్థి నిరసనకారులను చంపడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై షేక్ హసీనాకు ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది. భారత్‌బంగ్లాదేశ్ మధ్య ఉన్న ఒప్పందం ప్రకారం శిక్ష పడిన షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను అప్పగించడం న్యూఢిల్లీకి తప్పనిసరి బాధ్యత అని పేర్కొంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన వీరిద్దరికీ ఆశ్రయం కల్పించడం స్నేహపూర్వకం కాని చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. షేక్ హసీనాకు విధించిన మరణశిక్ష తీర్పుపై స్పందించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తాము తీర్పును గమనించామని తెలిపింది. అయినప్పటికీ షేక్ హసీనాను అప్పగించాలనే ఢాకా డిమాండ్‌పై మాత్రం స్పందించలేదు. పొరుగు దేశంగా బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాల కోసం శాంతి, ప్రజాస్వామ్యం, స్థిరత్వం ఉండేలా చూస్తామని తెలిపింది. ఈ లక్ష్యాలను సాధించడానికి తామను నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసింది. ఒప్పందం ప్రకారం అభ్యర్థనలను సాధారణంగా గౌరవించినప్పటికీ షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు భారత్ అప్పగించే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలుస్తోంది. భారత చట్టాలు, ద్వైపాక్షిక ఒప్పందం రెండూ మన దేశానికి చాలా వెసులుబాటును కల్పిస్తున్నాయి. ఒప్పందంలోని ఆర్టికల్ 8 ప్రకారం నిందితుడిపై ఉన్న అభియోగాలు అన్యాయమైనవి లేదా అణచివేతకు గురిచేసేవి అని నిరూపించగలిగితే అప్పగింత అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది. షేక్ హసీనాపై ఉన్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవి కావచ్చునే కారణంతో భారత్ ఈ విజ్ఞప్తిని తిరస్కరించే అవకాశం ఉంది. ఆర్టికల్ 6 ప్రకారం హత్య, ఉగ్రవాదం వంటి తీవ్రమైన నేరాలు మినహా రాజకీయ స్వభావం ఉన్న నేరాలకు నిందితులను అప్పగించడాన్ని తిరస్కరించవచ్చు. షేక్ హసీనాపై ఉన్న కొన్ని ఆరోపణలు దీని పరిధిలోకి రాకపోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

పరస్పర అప్పగింత ఒప్పందం 1962లోని సెక్షన్ 29 భారత ప్రభుత్వానికి రాజకీయ ప్రేరేపిత అభ్యర్థనలను న్యాయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అభ్యర్థనలను తిరస్కరించే అధికారాన్ని ఇస్తుంది.

# ట్రంప్ గాజా శాంతి ప్రణాళికకు భద్రతా మండలి ఆమోదం



**న్యూయార్క్, నవంబరు 18:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 20 సూత్రాల ప్రణాళికను డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఇందులో ఉన్నాయి. ఈ ఒప్పందంపై ఇజ్రాయెల్-పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ గత నెల 10న సంతకాలు చేశాయి. ఐక్యరాజ్య సమితిలో సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యుకె, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు గాజా శాంతి ప్రణాళికకు మద్దతు పలికాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం. కాగా, ఈ తీర్మానాన్ని హమాస్ ఖండించింది. ఇది గాజా ప్రజల స్వతంత్రతను హరించడమేనని మండిపడింది. పాలస్తీనా ప్రజల స్వాతంత్ర్యం, స్వయంపాలన హక్కులను ఈ తీర్మానం గౌరవించడం లేదని, ఇక్కడి ప్రజల రాజకీయ ఆకాంక్షలను పక్కనపెట్టి తాత్కాలిక పాలనా సంస్థ పేరుతో ఇతర దేశాల నిర్ణయాలను రుద్దే ప్రయత్నంగా కనిపిస్తున్నదని విమర్శించింది. గాజా భవిష్యత్తును గాజా ప్రజలే నిర్ణయించాలని, విదేశీ బలగాలు, పాలనా సంస్థలు తమ అభిప్రాయాలను రుద్దకూడదని పేర్కొంది. రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌పై హమాస్ అనూహ్య దాడితో యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడికి దిగింది. దాదాపు 1,200 మందిని హతమార్చి, 250 మందికిపైగా బందీలుగా చేసుకుంది. హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో 67,000 మందికిపైగా పాలస్తీనా పౌరులు మరణించారు. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది ఇళ్లు నేలమట్టం కాగా లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులై టెంట్లలో తలదాచుకుని జీవిస్తున్నారు.

# ఇవిఎంలలో పోలింగ్‌కు ముందే 25 వేల ఓట్లు

### స్పందించిన ఇసి

**పాట్నా,నవంబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది. బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించ లేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది. పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది. రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది.

### డ్రగ్స్ మాఫియా కట్టడికి

# సైనిక చర్యలు చేపట్టాల్సిందే



### వెనిజులా, మెక్సికో, కరీబియన్ దేశాలకు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, నవంబరు 18:** వెనిజులాతోపాటు మెక్సికో ఇతర సమీపదేశాలు కేంద్రంగా పెచ్చుమీరిన డ్రగ్ దందాలను కట్టడిచేసేందుకు అవసరమైతే సైనిక చర్యలుసైతం ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హెచ్చరించారు. ఈ డ్రగ్స్ మాఫియాలవల్లనే నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. అలాగే వెనిజులా కేంద్రంగా కూడా డ్రగ్స్ మాఫియాలు రెచ్చిపోతున్నాయని, అవసరమైతే సైనిక చర్యను ఎంతమాత్రం సందేహించబోమని ఆయన అన్నారు. ఓవల్ ఆఫీసులో మాట్లాడిన ట్రంప్ వెనిజులా, మెక్సికో దేశాలతోపాటు ఇతర కరీబియన్ దేశాల్లో అమెరికా సైనికదళాలు మోహరింపు, వైమానిక విన్యాసాలకు కారణం కేవలం డ్రగ్ అక్రమ రవాణాయేనని ఆయన అన్నారు. డ్రగ్స్‌ను కట్టడిచేసేందుకు మెక్సికోపైనా సైనిక చర్యకు వెనుకాడేది లేదనానరు. అయితే వెనిజులా అధ్యక్షుడు నికొలాస్‌మదురోతో చర్చలు జరిపేందుకు తాను ఏక్షణం అయినా సిద్ధమేనని స్పష్టంచేసారు. అయితే అమెరికాతో సహా మరెవ్వరితోనూ కూడా తాను ముఖాముఖి చర్చలు జరిపేదిలేదని టివిషోలో స్పష్టం చేసారు. అమెరికాలో ఉన్న ఏ ఒక్కరితోనూ తాను చర్చలుజరిపేందుకు ఇష్టంలేదని అన్నారు. అమెరికా తమ ప్రాంతంలో మిలిటరీని మోహరిస్తోందని, ఇపుడు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు, అనేక యుద్ధనౌకలు, యుద్ధ విమానాలుఅనేకం వచ్చాయని ఆయన ఆరోపించారు. అయితే ట్రంప్ మాత్రం వెనిజులా అధ్యక్షుడు ఉగ్రవాద డ్రగ్ సిండికేట్‌ను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అయితే నికొలస్ కుటుంబం తీవ్రంగా వనయతిరేకించింది. సెప్టెంబరునుంచి అమెరికా దళాలు అంతర్జాతీయ జలాల్లో వైమానిక దాడులునిర్వహించింది. ఈదాడుల్లో 83 మంది చనిపోయారు. వీరంతా డ్రగ్ అక్రమరవాణా చేస్తున్నట్లు అమెరికా ఆరోపిస్తోంది. అలాగే ట్రినిడాడ్‌లో కూడా అమెరికా నావికాదళాలు మిలిటరీ కవాతులు నిర్వహించాయి. ట్రినిడాడ్‌టొబాగోలో నెలలో రెండుసార్లు కవాతులు చేయడంపై ఆదేశం మండిపడుతోంది.

# నా తల్లిదండ్రుల పరిస్థితిపై దర్యాప్తు చేయండి

## కేంద్రాన్ని కోరిన లాలూ ప్రసాద్ పెద్ద కుమారుడు తేజప్రతాప్ యాదవ్



**పాట్నా, నవంబర్ 18:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంలో చీలికలు ఏర్పడిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తన కుటుంబ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సహాయకులు తమ కుటుంబాన్ని, పార్టీని ముక్కలు చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి ద్రోహుల వల్ల తమ తల్లిదండ్రులు కూడా మానసిక వేధింపులకు గురవుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖస్తుతి చేసేవారి కుట్రపూరిత రాజకీయాల వల్ల ఆర్జేడీని బలమైన పార్టీగా మార్చడానికి ఎన్నోఏళ్లు కష్టపడిన వారిని విస్మరిస్తున్నారు. దురాశ, అహంకారంతో విర్రవీగుతున్న తేజస్వీ సహాయకులు నా తల్లిదండ్రులు లాలూప్రసాద్, రబ్రీదేవిలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. నా తండ్రి ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారు ఒత్తిడిని తట్టుకోలేరు. ఈ విషయంపై దర్యాప్తుకు ఆదేశించాలని ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రి అమిత్ షా, బీహార్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను అని తేజ్‌ప్రతాప్ పేర్కొన్నారు. తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని, కుటుంబంతోనూ సంబంధాలను తెంచుకుంటున్నానని లాలూప్రసాద్‌కుమార్తె రోహిణి ఆచార్య ప్రకటించిన విషయం తెలిసిందే. ఆర్జేడీ ఎంపి సంజయ్‌యాదవ్, తేజస్వి మిత్రుడు రమీజ్‌ఖాన్ కారణంగానే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. అనంతరం లాలూ మరో ముగ్గురు కుమార్తెలు కూడా పాట్నాలోని ఆయన ఇంటి నుంచి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో తన కుటుంబంలో జరుగుతున్న గొడవలకు తేజస్వీ సహాయకులే కారణమని తేజ్ ప్రతాప్ యాదవ్ ఆరోపిస్తున్నారు. కాగా ఈ విషయంపై లాలూప్రసాద్ స్పందిస్తూ తమ కుటుంబంలోని అంతర్గత విషయాలను తామే పరిష్కరించుకుంటామని వ్యాఖ్యానించారు.

# ఎన్ఐఎ కస్టడీలో 'ఎర్రకోట' నిందితుడు

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీ లాల్‌ఖిలా బాంబు పేలుడులో పాల్గొన్న ఆత్మాహుతి బాంబు ఉమర్‌నబీ సన్నిహితుడు జసీర్ బిలాల్ వానికి ఢిల్లీకోర్టు పదిరోజులు ఎన్ఐఎ కస్టడీకి అనుమతించింది. 15 మంది మృతిచెందిన ఢిల్లీ పేలుడు కేసులో ఉమర్‌నబీకి అత్యంత సన్నిహితంగా బిలాల్‌వాని ఉన్నట్లు ఎన్ఐఎ గుర్తించి అదుపులోకి తీసుకుంది. ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి అంజుబజాజ్ చందనా ఎన్ఐఎ అభ్యర్థనను స్వీకరించింది. నిందితుడిని కస్టడీ విచారణచేసుకోవచ్చని ఆమోదించారు. ఈ విచారణ మొత్తం ఇన్‌కెమేరా వ్యవస్థలో జరిగింది. మీడియాను కూడా అనుమతించలేదు. పోలీస్,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను కోర్టు ఆవరణలో మోహరించారు. ఎలాంటి దాడులు జరిగినా ఎదుర్కొనేందుకు వీలుగా అదనపు దళాలు అక్కడ సిద్ధంగా ఉన్నాయి. జసీర్ ఉమర్‌నబీకి సాంకేతిక సహకారం అందించినట్లు విచారణలో తేలింది.

# ఐదు కోర్టు కాంప్లెక్స్‌లు, విద్యాసంస్థలకు బాంబు బెదరింపులు!

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఢిల్లీలో ఐదు కోర్టు కాంప్లెక్స్‌లకు బాంబు బెదింపు ఇమెయిల్స్ వచ్చాయి. దీనితో అన్ని జిల్లాకోర్టుల్లోను బందోబస్తును పెంచారు. అదనపు దళాలను నియమించారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ప్రస్తుతం అన్ని కోర్టులను తనిఖీలుచేస్తోంది. ముందుగా సాకేత్‌కోర్టు ఆవరణలో తనిఖీలుచేపట్టింది. మధ్యాహ్నం వరకూ ఈ కోర్టులో విచారణలు నిలిపివేసారు. అంతేకాకుండా ఈ కోర్టు ఆవరణలన్నింటినీ హైరిస్క్ ప్రాంతాలుగా ప్రకటించారు. అదనపు బలగాలను తక్షణహే అక్కడకు పంపించారు. జైషే మహ్మద్ పేరిట ఐదు జిల్లా కోర్టులు, పాటియాలా కోర్టు, సాకేత్ కోర్టు, రోహిణి కోర్టు, ద్వారక కోర్టు వీటన్నింటిని బాంబులతో పేల్చివేస్తామని ఈమెయిల్ పంపించారని పోలీసులు చెప్పారు. ఉదయం 11 గంటలకు బాంబులతో పేల్చేస్తామని తమకు వార్నింగ్ వచ్చిందని ఒక న్యాయవాది చెప్పారు. అలాగే లాయర్స్ ఛాంబర్ బ్లాక్‌నుపేల్చివేస్తామని చెప్పడంతో వెంటనే ఖాళీచేయించామన్నారు. జైషే మహ్మద్‌పేరిట ఈ మెయిల్ వచ్చినట్లు నిర్ధారించారు. న్యాయాధికారులు, బార్ అసోసియేషన్‌లకు కూడా ఈ సమాచారం వచ్చింది. తక్షణమే ఆ ప్రాంతాలను ఖాళీ చేయించామని బార్ అసోసియేషన్ తెలిపింది. అలాగే సిఆర్‌పిఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ద్వారకా, ప్రశాంత్ విహార్‌లలో ఉన్న స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామన్నారు.

## మరోసారి మోడీని ప్రశంసించిన కాంగ్రెస్ నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, నవంబర్ 18:** మోడీ సర్కార్ పట్ల అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధానిని ప్రశంసిం చారు. ఢిల్లీలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి తనను ఆహ్వానించారని ఆ కార్యక్రమంలో ప్రధాని మోడీ భారత్ నిర్మాణాత్మక అభివృద్ధి గురించి ప్రసంగించారని అన్నారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో మోడీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు. కానీ ప్రజల సమస్యల విషయంలో ప్రధాని ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటారని కితాబిచ్చారు. దేశంలో విద్యపై వలసవాదం ప్రభావం ఏ విధంగా ఉందనే విషయం గురించి మోడీ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు. వలసవాద ఆలోచనా విధానం నుంచి బయట పడాలంటే భారతదేశ వారసత్వం, భాషలు, విజ్ఞాన వ్యవస్థలను తిరిగి పునరుద్ధరిం చాల్సిన అవసరముందని ఆయన చెప్పారన్నారు.

# రేపు సిఎంగా నితీశ్ ప్రమాణం

**పాట్నా, నవంబరు 18:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఈ నెల 20వ తేదీ గురువారం ప్రమాణస్వీకారం చేయ నున్నారు. సిఎంగా నితీశ్ బాధ్యతలు చేపట్ట డం ఇది పదోసారి. ఈ ప్రమాణ స్వీకారోత్స వా నికి పాట్నాలో ముమ్మరంగా ఏర్పాట్లు



చేస్తున్నారు. వంలో వ్వై వ్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, ధర్మేంద్ర ప్రధాన్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎన్‌డిఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ఇటు మంత్రివర్గ కూర్పుపై ఎన్‌డిఏ నేతలతో సిఎం నితీశ్‌కుమార్ సమాలోచనలు జరుపుతున్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి చొప్పున బిజెపికి 15 లేదా 16, జెడియుకు 14, ఎల్‌జెపికి 3, హెచ్‌ఏఎం 1, ఆర్‌ఎల్‌ఎంకు 1 మంత్రి పదవి దక్కనున్నట్లు సమా చారం.


**FORM NO.14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)**
**3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/213/2025** **29-10-2025**

**STATE BANK OF INDIA**
**Versus**
**M/S. YASHODA KRISHNA AUTOMOBILES PRIVATE LIMITED**

To

**(CD 1) M/s. Yashoda Krishna Automobiles Limited** Private Represented By Managing Director, The Defendant No.2 Herein, D.No.5-110, NH5 Besides Seeds Corporation, Ap Prasadampadu, Vijayawada-521108, NTR District Krishna, Andhra Pradesh-

**(CD 2) Sr. Maganti Venkata Srinivas** S/o. Late Sri. Maganti Subrahmanyam, Aged About 61 Years, Male, Occ: Business And Managing Director of 1st Defendant Company, D.No. 40-15-8/2, Nadamuri Colony, Labbipet, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

**(CD 3) Sri. Maganti Madhushudhana Sharma** S/o. Late Sri. Maganti Subrahmanyam, Aged About 59 Years, Male, Occ: Business And Director of 1st Defendant Company, D.no. 60-4-4, 1st Lane, Behind Siddhartha Arts College, Siddardha Nagar, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

**(CD 4) Sri. Maganti Venugopal** S/o. Late Sri. Maganti Subrahmanyam, Aged About 63 Years, Male, Occ: Business D.No. 40-15-8/2, Nadamuri Colony, Labbipet, Vijayawada, NTR District Krishna,andhra Pradesh -0

**(CD 5) Sri Maganti Chandramouli** S/o. Late Sri. Maganti Subrahmanyam, Aged About 54 Years, Male, Occ: Business D.No. 40-15-8/2, Nadamuri Colony, Labbipet, Vijayawada, NTR District Krishna,andhra Pradesh -0

**(CD 6) Smt. Maganti Sarada** W/o. Late Sri. Maganti Subrahmanyam, Aged About 78 Years, Female, Occ: Business D.No. 40-15-8/2, Nadamuri Colony, Labbipet, Vijayawada, NTR District Krishna,andhra Pradesh -0

**(CD 7) Smt. Nethi Janaki** W/o. Sri, Nethi Seshadri Sekhar, Aged About 56 Years, Female, Occ: Near Business, D.No.3-4-1013/29, Barkathpura, Kachiguda Junior College, Kachiguda Hyderabad, Telangana-0

**(CD 8) Sri Nethi Seshadri Sekhar** S/o. Sri, Nethi Subba Rao, Aged About 59 Years, Male, Occ: Business, D.No. 3-4-1013/29, Barkathpura, Near Kachiguda Junior College, Kachiguda Hyderabad, Telangana-0

**(CD 9) M/s. Krishnapriya Automobiles Private Limited** Rep: By Its Managing Directors- The Defendants- 2, 3 And 6 Herein, D.No. 4-151, besides APSeeds Corporation, Prasadampadu, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

**(CD 10) M/s. Radha Madhav Automobiles Limited Private** Rep: By Managing Director, The Defendant No.2 Herein, D.no. 5-110, Nh-5, Besides AP Seeds Corporation, Prasadampadu, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

**(CD 11) M/s. Leela Krishna Automobiles Private Limited** Rep: By Managing Director, The Defendant No.2 Herein, D.no. 5-110, NH-5, Besides Ap Seeds Corporation, Prasadampadu, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

**(CD 12) M/s. Radha Krishna Automobiles Private Limited** Rep: By Managing Director, The Defendant No.2 Herein, D.no. 5-110, NH-5, Besides Ap Seeds Corporation, Prasadampadu, Vijayawada, NTR District Krishna, Andhra Pradesh -0

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in **OA/22/2024** an amount of **Rs 252843109.04 ( Rupees Twenty Five Crores Twenty Eight Lakhs Forty Three Thousands One Hundred Nine And Paise Four Only)** along with pendentelite and future interest @ 17.50% Simple Interest Yearly w.e.f **06/01/2024** till realization and costs of **Rs 216654 (Rupees Two Lakh Sixteen Thousands Six Hundred Fifty Four Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **15-12-2025** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date **29-10-2025**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)**



**pnb Housing** Finance Limited Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 K.G. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్.: www.pnbhousing.com,

హైదరాబాద్ బ్రాంచి:- 4వ అంతస్తు, హార్లే డేవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

[illegible] సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై పిలవ [illegible] ... సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుతారు.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు (లు) పేరు/చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/HYD/0223/1083458, B.O. హైదరాబాద్ | శ్రీ రాంబాబు పొన్నాపుల S/o సంభయ్య పొన్నాపుల ఇ.నం.61 7/5 3, బాలాజీ నగర్, వివేకానంద వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.3-113, గోరవరం, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521178, వద్ద కూడా అందుబాటులో: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, లబ్బీపేట, RDO ఆఫీస్ ప్రక్కన విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010, శ్రీమతి పొన్నపోల మంగ W/o రాంబాబు పొన్నపుల, ఇ.నం.61 7/5 3, బాలాజీ నగర్, వివేకానంద వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008, వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.3-113, గోరవరం, జగ్గయ్య పేట, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521178, ఇద్దరూ వద్ద అందుబాటులో: ఇ.నం.4 78, గణపతి నగర్ దగ్గర, 3వ లైన్, అమీనగర్, కరకట్ట రోడ్, పెదపులిపాక గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521134. | NA | కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రీ, పెదపులిపాక గ్రామం, do పంచాయతీ యొక్క RS నం.237, ఇ.నం.4-78 దగ్గరలో ఉన్న RCC బిల్డింగ్ ఒక (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు)తోసహా స్థలం యొక్క 72-5 చ.గ. (60-61 చ.మీ) యొక్క విస్తీర్ణం, సరిహద్దులు: తూర్పు: 21 అ. వెడల్పు రోడ్ 14.6 చ.అ, దక్షిణం: సబిడి అదినారాయణరెడ్డి యొక్క ఆస్తి 45.0 చ.అ, పడమర: ఇతరుల ఆస్తి 14.6 చ.అ, ఉత్తరం: పదాల అయ్యప్పరెడ్డి ఆస్తి 45.0 చ.అ. పైన పేర్కొన్న సరిహద్దులలో 72.5 చ.గ. లేదా 60.61 చ.మీ. విస్తీర్ణంతో 500 చ.అ. ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు యొక్క మరియు గ్రౌండ్‌ఫ్లోర్ RCC దాబా ఇల్లు వెంబడి, విద్యుత్ ఫిట్టింగ్‌లు, జాయింట్ మరుగుదొడ్డి, పైపులు, ఉక్కిమెంట్ వాల్లు సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ కనెక్షన్ నంబర్ 6621412005171తోసహా. | 04.11.2025 | రూ.36,33,641.20 (రూపాయలు ముప్పై-ఆరు లక్షల ముప్పై-మూడు వేల ఆరు వందల నలభై-ఒకటి మరియు ఇరవై పైసలు మాత్రమే) 04-11-2025 నాటికి |

ప్రదేశం : హైదరాబాద్, తేది: 18.11.2025 సం/- అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)



ఆలయం రెండో ప్రాకారం డిజైన్

## అమరావతిలో వెంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం - 27న సిఎం శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో టిటిడి నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో ప్రాకారం నిర్మించాలని టిటిడి నిర్ణయించింది. ఈ నెల 27న సిఎం చంద్రబాబు చేతుల మీదూ ఈ పనులకు శంఖుస్థానన చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 11.30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. తిరుమల మాదిరిగా ఇక్కడ కూడా రెండో ప్రాకారం రూపుదిద్దుకోనుంది. పడమర,ఉత్తరం, దక్షిణం,దిక్కుల్లో 5 అంతస్థులో గాలి గోపురాలు...తూర్పు వైపున 7 అంతస్థులతో మహా రాజగోపురం నిర్మించనున్నారు. అంతర్భాగంలో మహా రాజగోపురానికి అభిముఖ్యంగా ఆంజనేయ స్వామి ఆలయం,ఉత్సవ మండపం, కోనేరు మొదలైనవి రానున్నాయి. వెంకటపాలెం వెంకటేశ్వరాల యానికి అతి తక్కువ కాలంలోనే విశేష ప్రాచుర్యం లభించింది.ఈ ఆలయానికి శనివారంతో పాటు ఇతర దినాల్లోను వేర్వేరు ప్రాంతాలను భారీగా భక్త జనం తరలివస్తుంటూరు.ఆలయంలో స్వామివారి మూలవిరాట్ సందర్శనానికి భక్తులకు టీటీడీ నేరుగా అవకాశం కల్పించింది.

## రెండోఘాట్‌లో ద్విచక్రవాహనదారుడిపై పడిన బండరాయి

తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు మంగళవారం వేకువజాము నుండి బలమైన వర్షం కురవడంతో తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో బండరాయిజారి ద్విచక్రవాహన దారుడిపై పడిందీ. ప్రమాదవశాత్తు అతను హెల్మెట్ ధరించి ఉండటంతో ప్రాణాలు దక్కాయి. తిరుమలలోని లగేజీ కౌంటర్‌లో బాయ్‌గా పనిచేస్తున్న లోకేశ్(40)గా గుర్తించారు. తిరుపతి నుండి తిరుమలకు విదులకు వెళుతున్న సమయంలో రెండోఘాట్‌లో ఉన్నఫళంగా బండరాయిజారి తలపై పడింది. ఈ సంఘటనతో అతను రోడ్డుపై కుప్ప కూలాడు. తీవ్రరక్తస్రావం కావడంతో అపస్మారకస్థితిలో చేరాడు. తోటి భక్తులు విజిలెన్స్‌కు సమాచారం అందించడంతో 108 అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించి ప్రథమచికిత్స చేశారు.అనంతరం స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. కాగా అతని ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. వర్షం కురుస్తుండటంతో ఘాట్‌లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అలిపిరి టోల్‌గేట్‌లో విజిలెన్స్ సిబ్బంది జాగ్రత్తలు చేసి పంపుతున్నారు. వర్షం కురుస్తుండటంతో బండరాళ్ళు జారిపడు తున్నాయి.

## రైలు ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

**కావలి (నెల్లూరు), నవంబర్ 18, ప్రభాతవార్త :** రైలు ఢీకొని పూండ్ల అవిలాష్ రూన్ (19) ఇంజినీరింగ్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన కావలి పట్టణంలో జరిగింది.కొండాపురం, మండలం సాయి పేట గ్రామానికి చెందిన పూండ్ల సురేష్, అనిత దంపతుల కుమార్తె పూండ్ల అవిలాష్ రూన్ రైలు ఢీకొని మంగళవారం అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.జిఆర్పి పోలీసుల, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు అవిలాష్ రూన్ అనే విద్యార్థిని పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుతుందని తెలియజేశారు. ఇటీవల అనారోగ్య కారణంగా స్వగ్రామం నుంచి కళాశాలకు వచ్చి వెళుతుండదని తెలియజేశారు.మంగళవారం యధావిధిగా వారి గ్రామం నుంచి కళాశాలకు రావడం జరిగిందని తెలియజేశారు. నేడు పరీక్షలు ఉన్నందున రికార్డ్స్ కొరకు రైల్వే ట్రాక్ దాటుకొని వెళుతున్న క్రమంలో కాన్పూర్ నుండి బెంగళూరుకు వెళుతున్న సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం దిగిందని తెలియజేశారు.మృతదేహం వద్ద లభించిన ఆధారాలను బట్టి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది.

## ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఆహ్వానించిన నితీశ్‌కుమార్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ను ఆహ్వానించారు. ఈ నెల 20వ తేదీన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. పాట్నాలో జరిగే నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇరువురు నేతలు హాజరుకానున్నారు. బిహార్ ఎన్నికల్లో ఎన్.డీ.ఏ. తరఫున మంత్రి లోకేష్ ఎన్నికల ప్రచారం చేశారు. బిహార్ పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కార్మికులపై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలుఅభ్యంతరకరం: వైఎస్ షర్మిల



**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు కార్మికులపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని " ఎక్స్'న వేదికగా చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ఉక్కు పరిశ్రమ కార్మికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని, ప్రైవేటీకరణ లేదని ప్రధానితో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎంత ఉత్పత్తికి అంతే వేతనం అంటూ అధికారులు సర్క్యులర్ జారీ చేయడాన్ని షర్మిల తప్పుబట్టారు. 30 వేల మంది కార్మికులను 18 వేలకు కుదించారని, ఉక్కు ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు తగ్గించారని, 45 రోజుల పాటు సరిపాడా నిల్వ ఉండాల్సిన ముడి సరుకును కేవలం 5 రోజులకు మించి నిల్వలు పెట్టడం లేదన్నారు. ఐరన్ ఓర్ అందక నెలకు వారం రోజులు ఉత్పత్తి ఆపుతున్నారని తెలిపారు. తప్పులన్నీ యాజమాన్యం దగ్గర పెట్టుకుని కార్మికులపై నిందలు మోపడం సరికాదన్నారు. విశాఖ కార్మికులకు సీఎం చంద్రబాబు తీరని అన్యాయం చేయాలనుకుంటున్నారన్నారు. ఆయన మాటలకు విశాఖ స్టీల్స్ జరుగుతున్న దానికి భిన్నమైన పరిస్థితులున్నాయన్నారు.,సీఎం విశాఖ స్టీల్స్ ప్రైవేటీకరణ జరగదంటారు.కేంద్రం మరో విధంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ విషయంలో కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం దూది రైతుకు దుఃఖం తెచ్చి పెట్టింది. ఏపీ ప్రభుత్వం మక్క రైతుల రెక్కలు విరుస్తుందని షర్మిల ఎక్స్ వేదికలోనే మరో పోస్టింగ్‌లో ఆరోపించారు. మద్దతు ధర లేక రాష్ట్రంలో పత్తి రైతు చిత్తు అవుతుంటే, మొక్కజొన్న రైతు విలవిలలాడుతున్నాడు అన్నారు. మోంతా తుఫాను ధాటికి దిగుబడి తగ్గి రైతు దిగాలు పడుతుంటే.. చేతికొచ్చిన అరకొర పంటకైనా గిట్టుబాటు ధర పెట్టకుండా కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోంది అన్నారు. పొలం మీదే పంటలకు రైతులు నిప్పు పెడుతుంటే రైతు సుభిక్షం లాంటి మాటలు చంద్రబాబు గారు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. క్వింటా పత్తికి కనీస మద్దతు ధర రూ.8110 ఉంటే మార్కెట్ లో గరిష్టంగా రూ.7వేలు పెట్టడం లేదు అన్నారు. వర్షాలకు రంగు మారిందని, తేమ ఉందని, పురుగు సోకిందని కొర్రీలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి పత్తి పండిస్తే 6 క్వింటాలు కూడా దిగుబడి రాలేదని అన్నారు మార్కెట్ ధరతో పోల్చితే ఇంకా రూ 10 వేలు నష్టమేనన్న రైతుల బాధలు వర్ణనాతీతం అన్నారు. మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర రూ. 2400 ఉండగా మార్కెట్ లో ధర రూ. 1400 కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. తుఫాను ప్రభావంతో ఎకరాకు దిగుబడి 10 క్వింటాలకు తగ్గితే, రూ.35వేలు పెట్టిన పెట్టుబడికి వచ్చే రాబడి రూ.20వేల కన్నా ఎక్కువ లేకపోవడం ఆందోళనకరం అన్నారు. పత్తి, మొక్కజొన్నే కాదు.. చంద్రబాబు గారి ఏడాదిన్నర పాలనలో ఏ పంటకు మద్దతు ధర లేదు అన్నారు. మిరపకు రూ.12 వేలు మద్దతు ధర ఉంటే రైతుకి దక్కింది రూ.6వేలే అన్నారు. వేరుశెనగకు రూ.8వేలు ఉంటే రైతుకి ఇచ్చింది రూ.4వేలు. కంది పంటకు మద్దతు ధర మీద రూ.2వేలు నష్టం అన్నారు. పెసరకు రూ. 3500 నష్టం. మినుములకు క్వింటాకు రూ. 14 వందల నష్టం. పొగాకు పంట క్వింటాకు రూ.13వేల నష్టానికి, ఉల్లి గడ్డ కిలో 4 రూపాయలకు అమ్ముకున్న దుస్థితి పట్టింది .

# రాజధాని వరద ముంపు నివారణకు రెండో పంపింగ్ స్టేషన్‌కు టెండర్లు

- 595 కోట్ల వ్యయంతో నిర్మాణం,8,400 క్యూసెక్కుల సామర్థ్యం - కొండవీటి వాగు వరద నీటిని ఎత్తిపోసేందుకు పథకం - గుంటూరు ఛానల్‌పై రెండు వరసల బ్రిడ్జి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వరద నివారణ ప్రణాళికలో భాగంగా రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)సోమవారం టెండర్ ప్రకటన విడుదల చేసింది. మొత్తం రూ.595 కోట్ల వ్యయంతో(పన్నులతో కలిపి) 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో ఈ పంపింగ్ స్టేషన్‌ను నిర్మిస్తారు. ఉండవల్లి వద్ద 2014-19 మధ్య నిర్మించిన మొదటి పంపింగ్ స్టేషన్‌కు పక్కనే దీన్ని నిర్మిస్తారు. పంపింగ్ స్టేషన్‌ను గుత్తేదారు సంస్థే 15 ఏళ్ళ పాటు నిర్వహించేలా టెండర్ నిబంధన రూపొందించారు.ఇప్పుడు కట్టబోయే పంపింగ్ స్టేషన్‌లో ఒక్కొక్కటి 6వేల హార్స్ పరవ్ సామర్థ్యం గల 13 మోటార్లు ఉంటాయి.కొండవీటి వాగు రాజధాని అమరావతి మీదుగా వెళ్ళి ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. అమరావతికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో పాటు,పాలవాగు వంటి ఇతర చిన్న వాగులు,వంకలు కూడా కొండవీటి వాగులో కలుస్తాయి. కృష్ణా నదికి వరద లేనప్పుడు...కొండవీటి వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తే ఆ నీను కృష్ణానదిలో కలవకుండా వెనక్కి తన్నుతుంది. అలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు రాజధాని ప్రాంతం ముంపునకు గురి కాకుండా ఉండేందుకు వరద నివారణ ప్రణాళికను సీఆర్‌డీఏ తయారు చేసింది. కొండవీటి వాగుకు తీవ్ర స్థాయిలో వరద పోటెత్తితే గరిష్టంగా 23 వేల క్యూసెక్కుల జలాలు వస్తాయని అంచనా.వాటిని కృష్ణానది లోకి ఎత్తిపోసేందుకు మూడు పంపింగ్ స్టేషన్లు అవసరమవుతాయని ప్లాన్ చేశారు. ఈ మేరకు మొదటిది ఉండవల్లి వద్ద 5,000క్యూసెక్కుల సామర్థ్యంలో 2019కి ముందే నిర్మించారు. ఇప్పుడు 8,400 క్యూసెక్కుల సామర్థంతో రెండో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. మూడో పంపింగ్ స్టేషన్‌ను వైకుంఠపురం వద్ద 8,400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే సామర్థంతో నిరి మ్స్తారు.ప్రకాశం బ్యారేజి సమీపంలో కొండవీటి వాగు,గుంటూరు ఛానల్‌పై ప్రస్తుతం ఉన్న బ్రిడ్జికి సమాంతరంగా...రెండు వరసల బ్రిడ్జి,షిప్‌లాక్ నిర్మాణానికి రూ.55.85 కోట్ల అంచనా వ్యయంతో ఏడీసీ టెండర్లు పిలిచింది. కృష్ణా కరకట్ట మీదుగా రాజధాని లోకి రాకపోకలు ప్రస్తుతం ఈ బ్రిడ్జి మీదుగానే సాగుతున్నాయి. కరకట్ట రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలన్నది ప్రతిపాదన.దానికి తగ్గటుట్టగా నాలుగు వరుసల బ్రిడ్జిపలు కూడా అవసరం. ఇందులో భాగంగా తొలుత రెండు వరుసల బ్రిడ్జి నిర్మిస్తారు. అది అందుబాటులోకి వచ్చాక... ప్రస్తుతం ఉన్న సన్నటి బ్రిడ్జిని తొలగించి..అక్కడ రెండు వరుసలతో బ్రిడ్జి నిర్మిస్తారు. రాజధానిలో అభివృద్ధి చేస్తున్న కాలువల్లో జల విహారానికి కూడా సీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తోంది.రాజధాని లోని కాలువల్లోంచి బోట్లు కృష్ణానదిలోకి వెళ్ళేందుకు వీలు గా..ఇప్పుడు నిర్మించనున్న బ్రిడ్జికి షిప్‌లాక్ ఏర్పాటు చేయనున్నారు.

## మాజీ సిఎం జగన్ అక్రమాలస్తుల కేసు బ్యాంకు గ్యారంటీతో స్థిరాస్తి పత్రాల విడుదల

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** వైసిపి అధినేత జగన్ అక్రమాలస్తుల కేసు దర్యాప్తులో భాగంగా సిబిఐ స్థంభింపచేసిన జగతి పబ్లికేషన్స్,ఇందిరా టెలివిజన్ కరెంట్ ఖాతాల నిర్వహణ నిమిత్తం హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన స్థిరాస్తి పత్రాలను రూ.4.95 కోట్లకు బ్యాంకు గ్యారంటీ తీసుకుని విడుదల చేయాలంటూ సిబిఐ కోర్టును తెలంగాణ హైకోర్టు నిన్న ఆదేశించింది. బెంగుళూరు సమీపంలో నల్లూరు లోని రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన రూ.6.30 కోట్ల విలువైన 9 ఎకరాల స్థిరాస్థి పత్రాలకు బదులుగా నింది తులుగా ఉన్న కంపెనీల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. 2012 లో ఇదే కోర్టు ఆదేశాలతో హామీగా సమర్పించిన రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన మూడు స్థిరాస్థులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్,జనని ఇన్‌ఫ్రా,ఇందిరా టెలివిజన్‌లు పిటీషన్లు వేశాయి. వీటిపై జస్టిస్ జె.శ్రీనివాస రావు విచారించారు. పిటీషనర్ల తరపు న్యాయవాది జి.అశోక్‌రెడ్డి వాదిస్తూ తమ ఖాతాలకు రేషన్ ఇన్‌ఫ్రా ఇచ్చిన హామీ ఉపసంహరించుకుంటున్నందున ప్రత్యామ్నా యంగా బ్యాంకు గ్యారంటీ లేదంటే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను గ్యారంటీగా ఇస్తామన్నారు. సిబిఐ ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదిస్తూ సండూర్ కంపెనీ నుంచి క్లాసిక్ రియాల్టీ,దాన్నుంచి రేవన్ ఇన్‌ఫ్రాకు నిధులు వచ్చాయన్నారు. అందువల్ల ఇది జగన్ అక్రమాస్థుల కేసులో నేరపూరిత సొమ్మేనని,కేసు విచారణ పూర్తయ్యేదాకా ఆస్థుల పత్రాలను విడుదల చేయరాదని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి రేషన ఇన్‌ఫ్రా ఆస్థులకు ప్రత్యామ్నాయంగా పిటీషనర్ కంపెనీలు బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తున్నందున దర్యాప్తు సంస్థకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. పిటీషనర్ల నుంచి బ్యాంకు గ్యారంటీ తీసుకొని రేవన్ ఇన్‌ఫ్రా స్థిరాస్థి పత్రాలు విడుదల చేయాలని ఆదేశించారు.

## సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలి : రాష్ట్ర యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు




ఎపి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ లోగో ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** సమకాలీన సామాజిక పరిస్థితుల రీత్యా క్రైస్తవ సంఘాలన్ని ఐక్యంగా ఉండాలని ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేతలు పిలుపునిచ్చారు. పాస్టర్లు, దైవజనులంతా సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో తీవ్ర సమస్యగా మారిన క్రైస్తవ స్మశానవాటికలరు స్థలాల కేటాయింపు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థ నుండి చర్చిల నిర్మాణం, క్రిస్టియన్ సామాజిక భవనాలు నిర్మాణం, జెరుసులేం యాత్ర తదితరాల నిమిత్తం రూ.500కోట్లు ఏడాదికి కేటాయించవలసి ఉందని వారన్నారు.

ఈ దిశలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పనిచేస్తుందని స్పష్టం చేసారు.

అర్హత కలిగిన పాస్టర్లుకు ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్లు ద్వారా మ్యారేజీ రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కాల్‌సెంటర్ 9398185701 ద్వారా పాస్టర్లుకు వైద్యసేవ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్‌లోగోను నేతలంతా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ జయప్రకాశ్ గంజికుంట అధ్యక్షత వహించారు.

దహించి అగ్ని మినిస్ట్రీస్(రాజమండ్రి) వ్యవస్థాపకులు డాక్టర్ థామస్,విశిష్ట అతిధులుగా ఎపియుపిఎఫ్ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్(క్రిస్టియన్ ఎఫైర్స్) రెవ.పాదర్ ఇన్నయ్య బెల్లంకొండ.స్టేట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ వడ్లమూడి,ఈ కార్యక్రమంలో ఎపియుపిఎఫ్ ఉపాధ్యక్షుడు బిసప్ పి.సుందరరావు,బిషప్ నతానియేల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రకాశ్, కార్యదర్శి రెవరెండ్ పి.యోహుషవా, కోశాధికారి కె.మోజేస్.ముఖ్య సలహదారు డాక్టర్ పి,మాణిక్యాలరావు,.రెవరెండ్ డి దేవసహాయం, బ్రదర్ గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ

**విజయవాడ, నవంబర్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా, అతని భార్య, మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మాను, అతని భార్యతో సహా ఆరుగురిని పోలీసులు ఎన్కౌంటర్ చేసి చంపటం దుర్మార్గం. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టు నేతలు ప్రకటించినప్పటికీ కేంద్రం దమనకాండ కొనసాగించటం గర్హనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఎన్కౌంటర్ల పేరుతో నిర్దాక్షిణ్యంగా చంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆంధ్ర, తెలంగాణ బోర్డర్లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి.

## అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్ సిబ్బందిని కొనసాగించాలి

### కేంద్ర పురావస్తు శాఖ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి కడపలోని గండికోట, సిద్ధవటం, ఒంటిమిట్ట, పుష్పగిరి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్, దానవలపాడు, పెద్దముడియం తదితర ప్రాంతాల్లో 11 మంది పనిచేస్తున్నా సర్కిల్ క్యాజువల్ సిబ్బందికి న్యాయస్థానం ఆదేశాల మేరకు 1/30 స్టేటస్ ఇవ్వాలని కేంద్ర పురావస్తు శాఖకు ఆదేశాలు ఇచ్చింది.రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలైన లేపాక్షి,గండికోట నాగార్జునకొండ, అమరావతి, గండికోట, శాలిగుండం, తదితర ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్ కు, కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షె కావత్ కు ఢిల్లీలో మంగళవారం వినతి పత్రాన్ని అందించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు.రాష్ట్రంలోని ప్రముఖ స్మారకాలు కట్టడాలు అయిన అమరావతి, నాగార్జున కొండ,బ ట్టిప్రోలు, గుంటుపల్లి,గండికోట, లేపాక్షి, గుత్తి కోట, చంద్రగిరి పోర్టు, శాలిగుండం,శంకరం లాంటి ప్రముఖ చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో సేవలు కొనసాగిస్తున్నార.

# తిరుమల సమాచారం

## టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు ఓ దాత భారీ విరాళం అందించాడు. మంగళవారం రాత్రి హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోషిణినాడార్ బర్డ్ ట్రస్ట్‌కు 2కోట్ల రూపాయలు డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వచ్చే వేసవిలో సద్గమయ



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో నైతిక విలువలు, మానవీయధర్మాలు వ్యక్తిత్వవికాసం నిర్మాణానికి శిక్షణనిర్వహించేందుకు వచ్చే వేసవిలో సద్గమయ కార్యక్రమం నిర్వహించాలని టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీ నిర్ణయించింది. తెలుగురాష్ట్రాల్లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఈ శిక్షణ నిర్వహించేందుకు నిర్ణయించారు. తిరుమలలో అఖండహరినామసంకీర్తనకు 7,856 భజన బృందాలు రిజిష్టర్ అయ్యాయని, వాటి నైపుణ్యాన్ని పరిశీలించి జిల్లా స్థాయిలో భజనప్రదర్శనలను ఏర్పాటుచేసి వాటినిక్రమ బద్ధీకరించేందుకు నిర్ణయించారు. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యనిర్వాహక కమిటీసమావేశం మంగళవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌తో కలసి బోర్డు సభ్యులు జానకిదేవి, మహేందర్‌రెడ్డి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ పాల్గొన్నారు.

## వడ్డీకాసుల వెంకన్నకు వజ్రాలు పొదిగిన యజ్ఞోపవీతం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడు వజ్రాలుపొదిగిన బంగారు యజ్ఞోపవీతం బహుకరించారు. నీలోఫర్‌కేఫ్ యజమాని బాబురావు కుటుంబం గతంలో తిరుమలకు వచ్చి ఇష్టదైవాన్ని దర్శించుకున్న సమయంలో సాక్షాత్తు స్వామివారే తనకు యజ్ఞోపవీతం కావాలని కోరినట్లు మనసులో తోచింది. దీంతో దాదాపు కిలో బంగారం ,కోటి రూపాయలు వజ్రాలతో తయారుచేయించిన ఈ అమూల్యమైన విరాళం యజ్ఞోపవీతాన్ని బాబురావు కుటుంబం టిటిడికి అందజేసింది. గతంలో దర్శనానికి వచ్చినపుడు స్వామివారు అడగటం తన భక్తితో ఆ దేవునికి ఇప్పుడు సమర్పించుకోవడం జరిగిందని దాత తెలిపారు. ఆలయ అధికారులు ఈ విరాళాన్ని అందుకున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణ మంత్రి పొన్నంప్రభాకర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, సినీనిర్మాత నాగవంశీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జోరువాన కురుస్తున్నా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం విశేషం.

## మరింత లోతుగా అప్పన్నకు సిట్ ప్రశ్నలు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యితో సరిపెట్టుకున్నారని బలమైన ఆరోపణలపై సిబిఐ సిట్ అధికారులు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను కస్టడీలో విచారణ చేశారు. రెండవరోజు మంగళవారం అలిపిరి సిట్ కార్యాలయం మరికొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. టిటిడి వ్యవహారాల్లో ఎవరు కలగజేసుకోమన్నారు, నెయ్యి సరఫరా చేసిన డెయిరీలతో పిఏగా నీకు ఎలాంటి అర్హత ఉంది, భారీగా నగదు ఎలా వచ్చింది అనే కోణంలో వివరాలు రాబట్టారని, కొన్నిటికి సమాధానాలు దాటవేశాడనేది తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్,అల్ఫామిల్క్‌ఫుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిట్ నాలుగునెలల క్రిందటే అరెస్టుచేసిన విషయం విదితమే. వారినుండి రాబట్టిన కీలక సమాచారంతో అప్పన్న వైవి సుబ్బారెడ్డి చెబితే కల్తీనెయ్యి వ్యవహారంలో తలదూర్చాడనేది సిట్ వద్ద ఆధారాలు. కొందరు టిటిడి మార్కెటింగ్ ,కొనుగోళ్ళ ఉద్యోగులను సిట్ అధికారులు లోతుగా విచారణ సాగించినట్లు తెలిసింది. 2020-24 మధ్య కాలంలో వైవి వ్యవహారాలను చక్కబెట్టడం, లావాదేవీలు,ఆర్థికపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిచాడనేది సిట్ వద్ద ఉన్న సమాచారం. దానిమేరకు ఇప్పుడు పలుకోణాల్లో విచారణలో కొన్ని వాటికి సమాధానం చెప్పడంలేదనేది తెలిసింది. అప్పన్న ఖాతాలో పెద్దమొత్తంలో ఆర్థికలావాదేవీలపై ప్రధానంగా దృష్టి సారించింది. కల్తీనెయ్యి కొనుగోలుచేసిన వ్యవహారంలో ప్రస్తుతం మాజీలుగా ఉన్న టిటిడిలో పనిచేసిన కీలక నేతలు, అధికారులను నేటి నుండి విచారణ చేయనుంది. త్వరలోనే సిట్ అధికారులు గత బోర్డులో కొనుగోళ్ళకమిటీ సభ్యులను విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.సిబిఐ డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు అసలు సూత్రధారులను పట్టుకునే దిశగా సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ కేసు క్లైమాక్స్‌కు తీసుకురానున్నారు.

## కేసులోని వారందరికీ భద్రత కల్పించాలి


### పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సంచలనం కలిగించిన తిరుమల పరకామణి భవనంలో చోరీ కేసు విచారణ తుదిదశకు చేరుకోవడంతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరై రెండోసారి విచారణకు వస్తున్న పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయాన్ని న్యాయస్థానం పరిగణనలోనికి తీసుకుంది. ఈ కేసులో నిందితులు, సాక్షుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ కేసులో కీలకనిందితుడు రవికుమార్‌తో బాటు సాక్షులు అందరికీ పూర్తిస్థాయి భద్రత కల్పించాలని రాష్ట్ర సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్‌ను మంగళవారం ఆదేశించింది. కేసు విచారణ ముగిసేంత వరకు వారికి ఎలాంటి హానికలగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. విచారణ సమయంలో కూడా అనవసర ఇబ్బందులు తలెత్తకుండా ,సాక్షుల భద్రతకు ప్రాధన్యాతనివ్వాలని సూచించింది. పరకామణి చోరీ కేసు విచారణ వేగంగా సాగుతున్న సమయంలో ఇటీవల పూర్వ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ అసహజంగా మరణించడం తీవ్ర కలకలం రేపింది. మొదట అనుమానాస్పదమృతిగా కేసు చూసినా ఆ తరువాత హత్యగా నమోదైంది. ఈ పరిణామాల నేపథ్యంలో సాక్షుల భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిం.ది తదుపరి డిసెంబర్ 2వతేదీకి విచారణ వాయిదా వేసింది. ఇప్పటికే సిఐడి అధికారులు ఈ కేసులో దర్యాప్తును కూడా హైకోర్టుకు తెలిపినట్లు తెలిసింది.

19-11P g7exHMNWJQE 11_19-11P g7exHMNWJQE.qxd 18/Nov/25 10:28 PM Page 1



# కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ



రాపూరు(నెల్లూరు), నవంబరు 18, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి మంగళవారం స్వర్ణ గరుడోత్సవ సేవ నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూల మూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికిశాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన స్వర్ణ గరుడవాహనంపై వుంచి స్వామివారికి క్షేత్రోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మధ్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్సవంలోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సిన భోజన, వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకట సుబ్బయ్య, తదితరులున్నారు. స్వామి వారి పూజా కార్య క్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.





# జలసంరక్షణలో ఎపికి జాతీయ అవార్డులు

## కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డులందుకున్న నెల్లూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు

## నీటి సంరక్షణలో నెల్లూరు టాప్

నెల్లూరు, నవంబరు 18 ప్రభాతవార్త: దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్ధవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్‌లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్లు 856, ఇంకుడు గుంటలు 3,495, ఊట చెరువులు 112, చెక్ డ్యామ్‌లు 166, డగౌట్ పాండ్లు, వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54, రింగ్ ట్రెంచులు 12, సరిహద్దు కందకాలు 34, నీటి నిల్వ కందకాలు 14, చెరువుల పూడికతీత పనులు 247, మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

## వాటర్ షెడ్ పనుల్లో ప్రకాశం భేష్

ఒంగోలు, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వాన నీటిని ఒడిసిపట్టడములో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి... ప్రశంసా పత్రం ఇచ్చి... శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను... వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ద్వితీయ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం అవార్డును ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం, పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. 2022- 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా రిడ్జ్ టు వ్యాలీ విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో మరియు భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పిడి జోసెఫ్ కుమారును కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

# నేడు కడప జిల్లాకు సిఎం చంద్రబాబు

- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



పెండ్లిమర్రి, నవంబరు 18, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న కడప జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులతో కలిసి పెండ్లిమర్రి మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో 194047 మంది రైతులకు రూ.131.37 కోట్ల లబ్ధి మొత్తాన్ని రైతులకు పంపిణీ చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపిక చేసిన పలు ప్రాంతాలను మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరు పరిశీలించారు. చిన్నదాసరిపల్లె పంట పొలాలు, భైరవ గుట్ట వద్ద ఏర్పాటు చేసే రచ్చబండ కార్యక్రమం, వెల్లటూరులోని గ్రోమోర్ ఫర్టిలైజర్, సీడ్స్ ఫెస్టిసైడ్ సెంటర్‌ను, వెల్లటూరులోని పీఎం జడ్పీ హైస్కూలు ప్రాంగణంలో హెలీప్యాడ్ ఏర్పాట్లను మరియు పనులను పరిశీలించి అధికారులకు సూచనలను మంత్రి చేశారు. భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు యంత్రాంగం, సిఎంఓ భద్రతా అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్‌కుమార్, డ్వామా, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్ నాయకులు పుత్తా నరసింహారెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిఎంఏ కేసులో కీలక పరిణామం

# వైఎస్సార్సీ నేత కొండారెడ్డి ప్రమేయం?

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఎండీఎంఏ కేసులో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న లోహిత్ యాదవ్‌ను మాచవరం పోలీసులు విచారించినట్లు కీలక సమాచారం. వైఎస్సార్సీపీ నేత కొండారెడ్డి, మరికొంత మంది కలిసి తరచూ డ్రగ్స్, మత్తు పదార్థాలను తీసుకునే వాళ్లమని లోహిత్ వెల్లడించాడు అని పోలీసుల వర్గాల సమాచారం. దాదాపు 20 మంది వరకు విశాఖలో తరచూ కలుస్తుంటాం. దొరికితే ఎండీఎంఏతో పార్టీ చేసుకుంటాం. లేని పక్షంలో గంజాయి, మద్యం తీసుకుంటాం అని, బెంగళూరు నుంచి మధుసూదన్ అలియాస్ మ్యాడీ నుంచి డ్రగ్స్‌ను తెప్పించుకునే వారమని చెప్పాడు. తన పుట్టిన రోజు వేడుకలో డ్రగ్స్‌ను వినియోగించేందుకే బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్, హవీలా ద్వారా తెప్పించుకుంటుండగా వారు విజయవాడలో పోలీసులకు పట్టుబడ్డారని వివరించినట్లు కథనం. బెంగళూరులో ఉంటున్న మ్యాడీ ఎలా పరిచయం అయ్యాడని పోలీసులు లోహిత్ యాదవ్‌ను ప్రశ్నించినప్పుడు తనకు సన్నీ, హరీష్ ద్వారా పరిచయం అయ్యాడని చెప్పాడు. నెల్లూరుకు చెందిన హరీష్ విశాఖ పట్నంలో చదువుతున్నాడు. శ్రీవాత్సవ్‌కు విశాఖలో పరిచయమై స్నేహితుడిగా మారాడు. నెల్లూరుకు చెందిన సన్నీకి హరీష్‌తో గతంలో పరిచయం ఉందని విచారణలో చెప్పాడు. ఎండీఎంఏను మ్యాడీ సరఫరా చేస్తుంటాడని సన్నీ ద్వారా హరీష్ తెలుసుకున్నాడు. ఇలా పలుసార్లు శ్రీవాత్సవ్ బెంగళూరు వెళ్లి ఎండీఎంఏ తీసుకొచ్చేవాడని సమాధానమిచ్చాడు. తాను విశాఖ నుంచే యూపీఐ ద్వారా మ్యాడీకి డబ్బులు బదిలీ చేసే వాడినని, తర్వాత బెంగళూరు నుంచి తెప్పించే వారమన్నాడు. గతంలో చాలాసార్లు తెప్పించామని, తొలిసారిగా దొరికిపోయింది ఇప్పుడే అని విచారణలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు. ఇటీవల బెంగళూరులో పోలీసులు వీరికి డ్రగ్స్ సరఫరా చేసిన మ్యాడీని అరెస్టు చేయడంతో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మరింత లోతుగా విచారించేందుకు కోర్టు అనుమతితో లోహిత్ యాదవ్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు నెల్లూరు జైలులో పోలీసులు ప్రశ్నించారు. ఈ విచారణలో మరి కొన్ని కీలకమైన అంశాలను కూడా వెల్లడించినట్లు సమాచారం. మరికొందరి పాత్ర గురించి బయటకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఈగల్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో నగరంలోని మహానాడు జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టింది. బెంగళూరు నుంచి విశాఖ వెళ్తున్న బస్సులో శ్రీవాస్తవ, హవిలా అనే ఇద్దరు వ్యక్తుల నుంచి 18 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను ఈగల్ బృందం స్వాధీనం చేసుకున్నది, ఈ క్రమంలో విశాఖపట్నం నగర యువతీ,యువకులు బెంగళూరు నుంచి 19.1 గ్రాములు డ్రగ్స్‌ను తరలిస్తుండగా దొరికారు. ముందస్తు సమాచారంతోనే వారిని పోలీసులు పట్టుకుంటున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చి చదువుతున్న విద్యార్థుల్లో కొందరు దీనిని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఆర్థిక అవసరాలకు దీనిని సరఫరా చేస్తున్నారు. వీరు బాగా నమ్మకస్తులకే అందిస్తారు. ఫోన్ చేస్తే చాలు రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోతున్నారు. నిఘా కట్టుదిట్టం చేస్తున్నారు. బస్సులు, రైళ్లలో విజయవాడకు తెస్తున్నారు.




# ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఆలయాలు

- రూ.603 కోట్లతో 498 ఆలయాల అభివృద్ధి
- అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలి
- దేవాదాయశాఖ సమీక్షలో మంత్రి రామనారాయణరెడ్డి

నెల్లూరు(వైద్యం), నవంబరు 18 ప్రభాతవార్త: భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం, భగవంతునిపై ప్రగాఢ విశ్వాసం కలిగించేలా దేవాదాయ శాఖ అధికాఉలందరూ భగవంతుని సేవలో చిత్తశుద్ధితో పని చేస్తూ, ఆలయాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు జిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీర్లు, స్తపథులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆలయాల పునర్నిర్మాణ పనులు, ధూపదీప నైవేద్యం పథకం అమలు, గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ... కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రైవేటు ఆలయ నిర్మాణాలపై దేవాదాయవాఖ అధికారుల పర్యవేక్షణ ఉండేలా త్వరలోనే చట్టం తీసుకొస్తున్నట్లు మంత్రి చెప్పారు. భగవంతుని ఆరాధ కేంద్రాలైన ఆలయాల్లో ఎవరు ఎటువంటి తప్పులు చేసిన శిక్షలు తప్పవని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి అన్నారు. ఆగమశాస్త్ర విషయాల్లో కేవలం వేదపండితులు, ఆలయ అర్చకులకే పూర్తి నిర్ణయాధికారాలు ఉంటాయని, అధికార యంత్రాంగానికి స్థానం లేదని, కేవలం పరిపాలనా పరమైన అంశాల్లో మాత్రమే అధికారుల ప్రమేయం ఉండేలా చట్టం తీసుకొచ్చినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

### ఆలయాల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పురాతన, చారిత్రాత్మక ఆలయాల పనర్నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం కేవలం ఈ నెల 18 నెలల పాలనలో 288 ఆలయాలకు 221 కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఉన్న పాతవి, తాము మంజూరు చేసినవి అన్నీ కలిపి సుమారు 498 ఆలయాల అభివృద్ధికి 603 కోట్ల రూపాయలను దేవాదాయశాఖ, దాతల సహకారంతో ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ఆలయాలను అభివృద్ధి చేస్తూ, సనాతన హింధూధర్మం, ఆలయాల పవిత్రతను కాపాడుతూ భక్తుల జయజయధ్వానాలతో ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు దేదీప్యమానంగా వెలుగొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అన్ని ఆలయాల ఈవోలు, ఇంజనీర్లు స్తపథులు తదితరులు పాల్గొన్నారు.



# తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి సేవలో మెగా ఎండి కృష్ణారెడ్డి

అనంతపురం, నవంబరు 18 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లా తాడిపత్రిలో వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామిని ప్రముఖ నిర్మాణ సంస్థ అయిన మెగా ఇంజనీరింగ్ సంస్థ (మెయిల్) మేనేజింగ్ డైరెక్టర్ మెగా కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం నాయకుడు జెసి పవన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త విష్ణువర్ధన్ రెడ్డి, తాడిపత్రి శాసనసభ సభ్యులు జేసీ అస్మిత్‌రెడ్డి తదితరులు బుగ్గ రామలింగేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన వారిలో ఉన్నారు. మెగా సంస్థ ఎండి మెగా కృష్ణారెడ్డి తాడపత్రికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి దగ్గరుండి అతిథి మర్యాదలు చేశారు.

# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మా లక్ష్యం

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ


తిరుపతి హెల్త్, నవంబరు 18 ప్రభాతవార్త: మెట్ట ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు సాగునీరు, త్రాగునీరు లేక మిట్ట ప్రాంతాల ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతూనే ఉన్నారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ అన్నారు. ప్రాజెక్టులు ప్రారంభించి 40 సంవత్సరాలు గడుస్తున్న కొందరు చేసిన పరిపాలన వ్యవహార శైలితో ఇంకా వెనకబాటుతనాన్ని చూస్తున్నామన్నారు. పరిశ్రమలు లేక ఉద్యోగ అవకాశాలు లేక యువత బయట దేశాలకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన ప్రాంతాలకి సాగునీరు, పరిశ్రమలు మెట్రో రైల్వే లైన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్స్, వైద్య ఆరోగ్య కేంద్రాలు లక్షల కోట్లు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు అయిన హంద్రీనీవా, తెలుగు గంగ, ఎస్‌ఆర్‌బిసి పూర్తి చేస్తే 20.76 లక్షల ఎకరాలకు సాగునీరు, 2 కోట్ల మంది ప్రజలకు త్రాగునీరు ఇవ్వచ్చుని, రాబోయే బడ్జెట్లో సంవత్సరానికి 10వేల కోట్లు చొప్పున 3 సంవత్సరాలలో మెట్ట ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తున్నదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర



ఉపాధ్యక్షులు కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పార్టీలు పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కేంద్రముతో కుమ్మక్కై ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. మేధావులు, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన నాయకులను కలుపుకొని అందరి సహకారంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎంవి శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు కే కుమార్ రెడ్డి, ఆర్‌ఎస్‌యు అఖిల భారత అధ్యక్షులు వి.రవిశంకర్ రెడ్డి, ఏఐసీసీ కోఆర్డినేటర్ ఎస్ ఏ సత్తార్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు సగిలి గురప్ప, వ్యాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి శివ, సిఆర్‌వి ప్రసాద్ రావు, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు జయవర్ధన్, పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ శివారు అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణీకులున్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి వెళ్ళి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు పంపించారు. బసు , లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.





# వందేమాతరం చిత్రరూప ప్రదర్శన అద్భుతం

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి: వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన చిత్ర రూప ప్రదర్శన అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ ౖశ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో వందేమాతరం చిత్ర రూప ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయాన్ని చిత్రరూపంలో తీసుకురావటం అభినందనీయమన్నారు. భారతజాతికి స్వాతంత్ర నినాదమైన "వందేమాతరం" సారాంశాన్ని చిత్రరూపం ద్వారా యువతకు సులభంగా తెలియజేయవచ్చున్నారు. వందేమాతరంలోని భావం మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్య స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సృజనాత్మకతతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌కు

# సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 సాత్విక్‌చిరాగ్ జోడీ రెండో రౌండ్‌కు చేరుకుంది. ఇదే సమయంలో ట్రీసా, గాయత్రి జోడీ నిష్క్రమించింది. మంగళవారం సిడ్నీలో జరిగిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 500 ఈవెంట్ అయిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి దూసుకెళ్లారు. టాప్ సీడ్ భారత ద్వయం చైనీస్ తైపీకి చెందిన చాంగ్ కోచి-పో లీవీలను 48 నిమిషాల్లో 25-23, 21-16 తేడాతో ఓడించి, చైనీస్ తైపీకి చెందిన మరో జంట సు చింగ్ హెంగ్ మరియు వు గువాన్ జున్‌తో రౌండ్ ఆఫ్ 16 పోరుకు సిద్ధమైంది.అయితే, మహిళల డబుల్స్‌లో, నాల్గవ సీడ్ భారత జంట ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్ ఇండోనేషియాకు చెందిన ఫెబ్రియానా ద్విపుజి కుసుమ-మెలిసా ట్రయాస్ పుష్పితసరి చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయారు. ఇండోనేషియాకు చెందిన ఈ మ్యాచ్ 40 నిమిషాల్లో 21-10, 21-14 తేడాతో గెలిచింది. మూడున్నర నెలల తర్వాత భారతీయులకు ఇది మొదటి ఈవెంట్. హాంకాంగ్ సూపర్ 500 మరియు చైనా మాస్టర్స్ సూపర్ 750 లలో వరుసగా ఫైనల్స్ కు చేరుకున్న ప్రపంచ 3వ ర్యాంకర్ సాత్విక్-చిరాగ్, ప్రారంభ గేమ్ ప్రారంభంలో 2-6 తేడాతో వెనుకబడ్డారు, తైవాన్ జంట 16-14 వరకు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించింది. భారత జోడీ 19-17తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఆట చివరి వరకు కొనసాగింది.

## మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో

# విజయంతో భారత్ ఆరంభం



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025లో థాయిలాండ్‌పై అద్భుతమైన విజయంతో భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించింది. బంగ్లాదేశ్‌లోని మీర్‌పూర్‌లో మంగళవారం థాయిలాండ్‌ను 65-20 తేడాతో భారత్ జట్టు ఓడించింది. 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ముందుగా బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నిర్వహించాలని నిర్ణయించి, తరువాత అక్కడ నుండి హైదరాబాద్‌కు తరలించారు. మళ్లీ భారత్‌లో పలుమార్లు వాయిదా పడిన తర్వాత టోర్నమెంట్‌ను మీర్‌పూర్‌కు తరలించారు. మీర్పూర్‌కు తరలింపుతో 2025 మహిళల కబడ్డీ ప్రపంచ కప్ భారతదేశం వెలుపల జరిగిన మొట్టమొదటి క్రీడగా నిలిచింది. 13 సంవత్సరాల తర్వాత మహిళల కోసం కబడ్డీ ప్రపంచ కప్ నిర్వహించడం ఇదే మొదటిసారి. 2012లో బీహార్‌లోని పాట్నాలో జరిగిన ఫైనల్‌లో ఇరాన్‌ను ఓడించి, భారత్ మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. థాయిలాండ్‌ను ఓడించిన తర్వాత, భారత్ ఇప్పుడు రాబోయే రెండు రోజుల్లో తమ గ్రూప్ ఎ మ్యాచ్‌లలో బంగ్లాదేశ్ (నవంబర్ 19), జర్మనీ (నవంబర్ 20), మరియు ఉగాండా (నవంబర్ 21)తో తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 దేశాలు పోటీపడుతున్నాయి. ఆతిథ్య బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, ఇరాన్, కెన్యా, నేపాల్, పోలాండ్ మరియు జాంజిబార్ ఇతర దేశాలు పోటీపడుతున్నాయి.

# వరల్డ్ కప్‌లో జర్మనీకి అర్హత

## 6-0తో స్లోవేకియా ఓటమి

**న్యూఢిల్లీ:** స్లోవేకియాను 6-0 తేడాతో ఓడించి జర్మనీ ఫిఫా ప్రపంచ కప్ 2026 కి అర్హత సాధించింది. చివరి క్వాలిఫైయర్‌లో స్లోవేకియాను ప్లేఆఫ లోకి పంపడం ద్వారా జర్మనీ వచ్చే ఏడాది ప్రపంచ కప్‌కు చోటు సంపాదించుకుంది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు గత రెండు ప్రపంచ కప్‌లలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించి, 15 పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది, స్లోవాక్‌లు 12 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాయి. అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడానికి జర్మన్లు, ఎటువంటి అవకాశాన్ని వదిలిపెట్టకుండా ప్రారంభంలోనే నియంత్రణ సాధించే ప్రయత్నం చేశారు. 18వ నిమిషంలో అన్‌మార్క్డ్ నిక్ వోల్టెమేడ్ జర్మనీ తరపున గత మూడు మ్యాచ్‌లలో వరుసగా నాలుగో గోల్‌తో ఆధిక్యంలోకి వెళ్లాడు.సెర్జ్ గ్నాబ్రీ బాక్స్‌లోకి దూసుకెళ్లే సమయంలో స్లోవేకియా కీపర్ మార్టిన్



డుబ్రావ్కా 25వ స్థానంలో అడ్డుకున్నాడు. నాలుగు నిమిషాల తర్వాత గ్నాబ్రీ లియోన్ గోరెట్జ్కా పాస్‌ను పరిపూర్ణంగా అందుకొని గోల్ చేసి 2-0తో స్కోరునుసాధించాడు.ఫ్లోరియన్ విర్ట్జ్36వ ఆటగాడితో లెరాయ్‌సేన్‌ను డుబ్రావ్కాను దాటించి ఆటనుముగించాడు. ఐదు నిమిషాల తర్వాత విర్ట్జ్ వింగర్‌కు మరో అసిస్ట్ అందించి తన రెండవ గోల్‌ను సాధించాడు. విరామం తర్వాత రిడిల్ బాకు మరియు టీనేజర్ అస్సాన్ ఔద్రాగో ఒక్కొక్కరు గోల్ చేశారు.



# ఉమెన్ క్రికెట్ ఫైర్

## ఆక్షన్‌కు కసరత్తు పూర్తి

### స్మృతి రికార్డు ధర రూ.3.50 కోట్లు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌కు కొత్త ఊపునిచ్చిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్) నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నమెంట్ నాలుగో ఎడిషన్ జనవరి 7 నుంచే ప్రారంభం కానుంది. ఈసారి ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించగా, టోర్నమెంట్ తేదీలు, వేదికలపై నిర్వాహకులు కసరత్తు పూర్తి చేశారు. దీనికి సంబంధించి వేలంలో ఫ్రాంచైజీలు మొత్తం రూ.15 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్లాబ్స్ ప్రకారంఒక క్రికెటర్‌కు గరిష్టంగా రూ.3.5 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో అద్భుతంగా ఆడిన టీమిండియా సభ్యురాలు స్మృతి మంధానను ఆర్‌సీబీ రికార్డు ధర రూ.3.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దీప్తి శర్మను యూపీ వారియర్స్ విడుదల చేయడం ఆశ్చర్యపరిచింది. ఇక ఒక ఫ్రాంచైజీ ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే,వారి పర్స్‌నుంచి రూ.9.75 కోట్లు తీసివేస్తారు. నలుగురిని చేస్తే రూ.8.75 కోట్లు, ముగ్గురిని చేస్తే రూ.7.75 కోట్లు, ఇద్దరిని రిటైన్ చేస్తే రూ.6 కోట్లు కట్ అవుతుంది. ఈసారి వేలంలో ఎక్కువ డబ్బుతో బరిలోకి దిగుతున్న జట్టు యూపీ వారియర్స్. ఈ జట్టు కేవలం శ్వేత షెరావత్‌ను (రూ.50 లక్షలు) మాత్రమే రిటైన్ చేసుకుంది. అందుకే వారి పర్స్‌లో అత్యధికంగా రూ.14.5 కోట్లు మిగిలి ఉన్నాయి. వేలంలో కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం యూపీ వారియర్స్‌కు ఎక్కువగా ఉంది. రెండో స్థానంలో గుజరాత్ జెయింట్స్ నిలిచింది. బెత్ మూనీ (రూ.3.5 కోట్లు), యాష్ గార్డ్‌నర్ (రూ.2.5 కోట్లు)ను రిటైన్ చేసుకొని, తమ పర్స్‌లో రూ.9 కోట్లు మిగుల్చుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ కీలక ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, మెరైన్ కాప్, అన్నబెల్ సదర్లాండ్‌ను చెరో రూ.2.2 కోట్లకు, అలాగే నిక్కీ ప్రసాద్‌ను రూ.50 లక్షలకు రిటైన్ చేసుకుంది. ఈ రిటెన్షన్ తర్వాత ఢిల్లీ పర్స్‌లో రూ.6.75 కోట్లు మిగిలి ఉన్నాయి. మరోవైపు ఆర్‌సీబీ జట్టు స్మృతితో సహా, రిచా ఘోష్ (రూ.2.75 కోట్లు), ఎలిస్సా పెర్రీ (రూ.2 కోట్లు), శ్రేయాంక పాటిల్‌ను (రూ.60 లక్షలు) రిటైన్ చేసుకుంది. ఆర్‌సీబీ పర్స్‌లో రూ.6.15 కోట్లు మిగిలాయి. ఇక, అన్ని జట్ల కంటే తక్కువ డబ్బుతో వేలంలోకి దిగుతున్న జట్టు ముంబై ఇండియన్స్. ఈ జట్టు నాట్ సీవర్ బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్, హేలీ మ్యాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి. కమలినితో సహా మొత్తం 5 ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. దీంతో వారి పర్స్‌లో కేవలం రూ.5.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.

# వరల్డ్ బాక్సింగ్ కప్‌లో హితేష్, పవన్ సంచలన విక్టరీ



**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో భారత్ బాక్సర్ హితేష్ గులియా సంచలన విజయం సాధించాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించాడు. ఫైనల్స్‌లో తొమ్మిది మంది భారతీయుల్లో తొమ్మిది మంది సెమీఫైనల్‌కు చేరుకున్నారు. పవన్ బార్త్వాల్ (55 కిలోలు) మరియు హితేష్ గులియా (70 కిలోలు) టోర్నమెంట్‌లో రెండు అతిపెద్ద ఫలితాలను అందించారు. ప్రపంచ బాక్సింగ్ కప్ బ్రెజిల్ బంగారు పతక విజేత అల్టిన్‌బెక్ నూర్సుల్తాన్‌ను పవన్ ఓడించాడు. వెయిట్ కేటగిరీలో రెండవ సీడ్ అయిన నూర్సుల్తాన్‌ను నెట్టి క్లీన్ ఓపెనింగ్‌లను ఎంచుకున్నాడు. అలాగే హితేష్ రెండుసార్లు ఒలింపియన్, మాజీ ప్రపంచ ఛాంపియన్ సెవాన్ ఒకజావాను ఓడించి, స్ప్లిట్‌డెసిషన్ బౌట్‌లో విజయం సాధించాడు. వీరిద్దరితో పాటు సుమిత్ (75 కిలోలు), నవీన్ (90 కిలోలు), మరియు జదుమణి సింగ్ (50 కిలోలు) సాధించిన విజయాలు భారతదేశం రెండు సెషన్లలో పతక స్వీప్‌ను పూర్తి చేశాయి. హితేష్, ఒకజావా మధ్య రాత్రి జరిగిన మార్క్యూ బౌట్‌లో అత్యంత నాటకీయ ఫలితాలలో ఒకటిగా 3:2 తేడాతో విజయం సాధించింది. ఇద్దరు బాక్సర్లు ప్రారంభంలోనే జాగ్రత్తగా వ్యవహరించి ఓపెనింగ్‌లను అడ్డుకున్నారు, కానీ 2వ రౌండ్ చివరిలో హితేష్ నుండి వచ్చిన శక్తివంతమైన హుక్ అతనికి ప్రారంభంలోనే ఆధిక్యాన్ని ఇచ్చింది. 3వ రౌండ్‌లో ఒకజావా దూకుడుగా ఎదురుదెబ్బ తగిలింది, కానీ మొదటి రెండు రౌండ్లలో హోమ్ ఫేవరెట్ క్లీన్ వర్క్ అతనికి పతకాన్ని ఖాయం చేసింది. అంతకుముందు 75 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో సుమిత్ దక్షి ణ కొరియాకు చెందిన కిమ్ హ్యెయోన్‌టేపై 5:0 తేడాతో విజయం సాధించి పవన్ ఆధిక్యాన్ని

# ఆరు రోజుల లాభాలకు బ్రేక్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు




**ముంబయి, నవంబరు 18:** వరుసగా ఆరు రోజులు లాభాల్లో ర్యాలీ తీసిన దేశీయ స్టాక్ మార్కెట్లకు మంగళవారం బ్రేకులు పడ్డాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 277.93 పాయింట్లు నష్టపోయి 84,673.02 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 103.40 పాయింట్లు కోల్పోయి 25,910.05 వద్ద ముగిసింది. ఉదయం సెషన్ ఫ్లాట్‌గా ప్రారంభమైనప్పటికీ, కొద్దిసేపటికే అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మార్కెట్లు నెగెటివ్ జోన్‌లోకి జారుకున్నాయి. ఇటీవల మార్కెట్లు పుంజుకోవడంతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారని, దీనికి బలహీన అంతర్జాతీయ సంకేతాలు తోడయ్యాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను డిసెంబర్‌లో తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడం, డాలర్ బలపడటం వంటి కారణాలతో మార్కెట్ సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో ఐటీ, మెటల్, రియల్టీ షేర్లు నష్టపోయాయి. అయితే, ప్రైవేట్ బ్యాంకులు కొంతమేర మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ గణాంకాల కోసం ఇన్వెస్టర్లు ఎదురుచూసారు. ఫెడ్ పాలసీ నిర్ణయాలపై ఈ డేటా ప్రభావం చూపనుంది. భవిష్యత్తులో ఇండోయూఎస్ వాణిజ్య ఒప్పందంలో పురోగతి, దేశీయ కంపెనీల ఆర్థిక ఫలితాలు మార్కెట్లకు మద్దతునిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈరోజు ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.10 శాతం పతనం కాగా, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా నష్టాలను చవిచూశాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోగా, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం మేర నష్టపోయాయి.

# తగ్గిన బంగారం, వెండి ధరలు

## అంతర్జాతీయంగా ఔన్స్ బంగారం 4033 డాలర్లు

**ముంబయి, నవంబరు 18:** అమెరికా ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు సమీప కాలంలో ఉండక పోవచ్చని చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా బులియన్ మార్కెట్‌లో ధరలు తగ్గాయి. ఐదు రోజుల్లోనే తులం బంగారంలో ఐదువేలు తగ్గాయి. అంతర్జాతీయంగా కూడా ఔన్స్ బంగారం విలువలు 4033 డాలర్లు పెరగకుండా కట్టడి అయ్యాయి. డాలర్ రూపాయి మారకం విలువల్లో డాలర్ పటిష్టం కావడం, ఫెడ్ రిజర్వు రేట్‌కట్‌పై ఆశలు సన్నగిల్లడమే ఇందుకు కారణమని బులియన్ వర్తకులు చెపుతున్నారు. 24 కేరట్ల బంగారందరలు గ్రాముకు 12,366గా నడిచింది. 22 క్యారెట్లు 18 క్యారట్ల ధరలు కూడా అలాగే క్షీణించాయి. ఢిల్లీ, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నైలలో ఇదేవిధంగా ప్రతిబింబించాయి. చెన్నైలో 24 కేరట్లు 12,437 రూపాయలు, ఇతర మెట్రో నగరాలలో కూడా ఇదే తరహా అటూ ఇటూగా నమోదయ్యాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల బంగారంధర రూ.1.25 లక్షలు పలుకుతుంటే 22 కేరట్లు 1.14 లక్షలువద్ద ఉంది. ఇటు వెండి కూడా కిలో ఒక్కింటికి 1.56 లక్షలరూపాయలు పలుకు




తోంది. ఈనెల 13న పదిగ్రాముల పసిడిధరలు 1.30 లక్షలవద్ద ఉంది. ఐదురోజుల్లోనే ఐదువేల మేర తగ్గింది. వెండి కిలో కూడా రూ.1.70 లక్షలవరకూ ఉండేది అప్పటితోపోలిస్తే ఇపుడు రూ.15 వేలు తగ్గింది. ఔన్స్ బంగారం 4200 డాలర్లుంటే ఇపుడు 4033గా నడుస్తోంది. వెండి ప్రస్తుతధర ఔన్స్ ఒక్కింటికి 49 డాలర్లుగా ఉంది.



# దేశాభివృద్ధికి 9,9,6 విధానమే శ్రేష్ఠం

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కొత్త లెక్కలు

**బెంగళూరు, నవంబరు 18:** ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్.ఆర్. నారాయణ మూర్తి మరోసారి పని సంస్కృతిపై వ్యాఖ్యలు చేసి దేశవ్యాప్త చర్చకు నాందిపలికారు. గతంలో భారత యువత వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పి సంచలనం సృష్టించిన ఆయన, ఈసారి చైనాలో ఒకప్పుడు అమల్లో ఉన్న 996 పని విధానాన్ని ఉదహరించారు. దేశాభివృద్ధి వేగవంతం కావాలంటే యువత ఎక్కువ గంటలు పనిచేయడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన 79 ఏళ్ల మూర్తి చైనా అనుసరించిన కఠోర పనివిధానం వల్లే ఆ దేశం ఆర్థికంగా వేగంగా పురోగమించిందని గుర్తు చేశారు. చైనా టెక్ కంపెనీలలో ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉన్న 996 విధానం అంటే ఉద్యోగులు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, వారానికి ఆరు రోజుల పాటు పనిచేయడం. అంటే, వారానికి మొత్తం 72 గంటల పని అన్నమాట. తయారీ రంగంలో భారత్ చైనాను అధిగమించగలదా అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ అది సాధ్యమే కానీ, అందుకు అసాధారణమైన నిబద్ధత అవసరమని స్పష్టం చేశారు. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ మనకంటే ఆరు రెట్లు పెద్దది. మనం 6.57 శాతం వృద్ధి రేటుతో పర్వాలేదనిపించినా, వారితో పోటీ పడాలంటే ప్రతి ఒక్కరూ అసాధారణంగా కృషి చేయాలని ఆయన వివరించారు. వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి ఆలోచించే ముందు యువత తమ కెరీర్‌ను నిర్మించుకోవడంపై దృష్టి పెట్టాలని మూర్తి పునరుద్ఘాటించారు. ప్రతి పౌరుడు, అధికారి, రాజకీయ నాయకుడు, పారిశ్రామికవేత్త ఇలా ప్రతి ఒక్కరూ తమకు తాము ఉన్నత ప్రమాణాలు నిర్దేశించుకున్నప్పుడే భారత్ చైనాను అందుకోగలదని ఆయన అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14